మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 208 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 29-10-2026 పేజీలు 15 వేల 5/-

ఆర్నబ్ బీభత్సం..

ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాలు అతలాకుతలం

యానాం- నరసాపురం మధ్య తీరం దాటిన తుఫాన్

ఆ సమయంలో వర్షాల హోరు.. పెనుగాలుల బీభత్సం

గంటకు 150 కిలోమీటర్ల వేగంతో విలయ ఘోష

'విశాఖ'లో 30 సెం.మీ.కు పైగా వర్షం

కోనసీమపై ప్రకృతి కత్తి.. నేలకూలిన 33 వేల కొబ్బరి చెట్లు

నిలువునా కూలిన 16 వేల విద్యుత్ స్తంభాలు

అంధకారంలో గోదావరి జిల్లాల్లోని పలు ప్రాంతాలు

భయపెట్టిన కాకినాడ తీరం.. యాంకరేజ్ పోర్టులో

కర్ర ముక్కల్లా ఎగిరిపడిన 1200 టన్నులుండే బార్జిలు

చేతికి వచ్చే దశలోని వరి లక్షలాది ఎకరాల్లో నీటిమునక

3.08 లక్షల హెక్టార్లు దెబ్బతిన్నట్టు ప్రాథమిక అంచనా

విద్యుదాఘాతం, చెట్లు, స్తంభాలు పడి 9 మంది మృతి



విజయవాడ, అక్టోబర్ 28 : మీడియా టుడే

కుండపోత వానలతో, రాకాసి గాలుల బీభత్సంతో రాష్ట్రాన్ని కకావికలం చేసిన అతి తీవ్ర తుఫాన్ 'ఆర్నబ్' బుధవారం యానాం- నరసాపురం మధ్య పల్లెపాలెం (వశిష్ఠ గోదావరి) వద్ద తీరం దాటింది. ఆ సమయంలో గంటకు 150 కిలోమీటర్ల వేగంతో వీచిన పెనుగాలులతో శివమెత్తినట్టు భారీ వృక్షాలు ఊగి రహదారులపై పడ్డాయి. తుఫాను తీరం దాటే సమయంలో విశాఖలో 31 సెంటీమీటర్ల వర్షం పడింది. ఎడతెరిపి లేని వానలతో వాగులు, గెడ్డలు పొంగి రహదారులను ముంచెత్తడంతో ఉత్తరాంధ్ర అతలాకుతలం అయింది. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం బుడుమూరు సమీపంలోని పెద్దగెడ్డ పొంగి ప్రవహించడంతో, సుమారు 40 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. విలయ ఘోషను వినిపిస్తూ.. ఉభయ గోదావరి జిల్లాలను ఈదురుగాలులు అతలాకుతలం చేశాయి. గాలుల ధాటికి 33 వేల కొబ్బరి చెట్లు మేకమేదల్లా కూలిపోయాయి. 16 వేల విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో 'గోదావరి' జిల్లాల్లోని చాలా ప్రాంతాలు అంధకారంలోకి వెళ్లిపోయాయి. ఇళ్లలో ఉన్న, పనుల మీద బయటకు వచ్చిన తొమ్మిది మంది విద్యుదాఘాతానికి, చెట్లు కూలి మరణించారు. వరి పైరు భారీ వర్షాలు, పెను గాలులతో చాపలా నేలవాలింది. 3 లక్షలకు పైగా హెక్టార్లలో వరి పంట దెబ్బతిన్నట్టు అధికారులు ప్రాథమికంగా అంచనావేశారు. ఎక్కడికక్కడ రహదారులపై చెట్లు పడిపోవడంతో ఉత్తరాంధ్రలో రవాణా స్తంభించింది. రైల్వే ట్రాకులు దెబ్బతినడంతో పలు రైళ్లను రద్దు చేశారు. భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బుధవారం 40కి పైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి.

అన్నదాతకు అపార కష్టం..

ఆర్నబ్ ప్రభావంతో కురిసిన భారీవర్షాలతో అన్నదాతకు అపార నష్టం వాటిల్లింది. తుఫాను కారణంగా.. విజయనగరం జిల్లాలోని వాగులు, గెడ్డలు, నదులు పొంగిపొర్లడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరి పంటలు నీట మునగడంతో పాటు ఈదురు గాలులకు నేలకొరిగాయి. 496 ఫీడర్లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. భోగాపురం మండలం రావాడ వద్ద రోడ్డు కొట్టుకుపోయింది. విజయనగరంలోని అయ్యన్నపేట విద్యుత్ సబ్‌స్టేషన్‌లోకి భారీగా వరద నీరు చేరింది. బొండపల్లి మండలం వెదురువాడ, కొవ్వాడపేట, బొండపల్లి, గొట్లాం గ్రామాల్లో పంటలు నీట మునిగాయి. గరివిడి మండలంలో రేగటి, శివరాం, నడిపేనపేట తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. గజపతినగరం మండలంలో చంపావతి నది ఉధృతికి మర్రివలస వద్ద రాకపోకలు నిలిచిపోయి, 5 గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాజాం ప్రాంతంలో సారధిగెడ్డ, ఇతర వాగులు ఉధృతంగా ప్రవహించడంతో వరి పంటలు నేలకొరిగాయి. శ్రీకాకుళం జిల్లాలో గెడ్డలు, వాగులు పొంగిపొర్లడంతో వేలాది ఎకరాల్లో వరి, కూరగాయలు, ఉద్యాన పంటలు నీటమునిగాయి. ఉద్దానం ప్రాంతంలో కొబ్బరి చెట్లు విరిగిపోయాయి. పార్వతీపురం మన్యం ఏజెన్సీలో వాగులు, వంకలు ఉప్పొంగడంతో పంటలు ముంపునకు గురయ్యాయి. విశాఖ జిల్లాలో పంటలకు నష్టం వాటిల్లింది.

ప్రమాదకరంగా గెడ్డలు, వాగులు

ఆర్నబ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలతో అల్లూరి జిల్లాలో గెడ్డలు, వాగులు ప్రమాదకర రీతిలో ప్రవహిస్తున్నాయి. కొయ్యూరు మండలం చింతలమ్మ ఘాట్‌లో కొండ చరియలు విరిగిపడ్డాయి. అనంతగిరి ఘాట్ రోడ్డులో కొండ వాలు నుంచి వర్షం నీరు ప్రవహించడంతో వాహనాల రాకపోకలు నిలిపివేశారు. అరకులోయ-విశాఖ ప్రధాన రహదారిలో అనంతగిరి మండలం బీసుపురం సమీపంలో రక్షణగోడ కూలిపోయింది.విజయనగరం జిల్లా వేపాడ మండలంలో సోంపురం గెడ్డ పొంగడంతో అండర్ బ్రిడ్జి వద్ద రాకపోకలు నిలిచిపోయాయి. శృంగవరపుకోట మండలం రేవళ్లపాలెం వద్ద బానాది చెరువు పొంగడంతో అవతలి వైపు చిక్కుకున్నవారిని ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించారు. పూసపాటిరేగ మండలంలో కనిమెళ్ల వద్ద కాజ్‌వేపై నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిపివేశారు. రాజాం ప్రాంతంలో సారధిగెడ్డ, ఇతర వాగులు ఉధృతంగా ప్రవహించడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. లక్ష్మవరపుకోట మండలంలో చెరువులు పొంగిపొర్లగా, నెల్లిమర్ల వద్ద చంపావతి నది ఉధృతికి వంతెనపైకి వరదనీరు చేరింది. దత్తిరాజేరు మండలంలో వాగులు పొంగడంతో పలు మార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. ఎన్‌హెచ్-16పై రామవరప్పాడు నుంచి ఎనికేపాడు వరకు మోకాళ్ల లోతున వర్షం నీరు నిలిచింది.

అశాస్త్రీయంగా కరువు మండలాల ఎంపిక

35 శాతం లోటు వర్షపాతం ఉన్న మండలాలకూ చోటివ్వలేదు

వాస్తవ పరిస్థితుల ఆధారంగా ప్రకటించండి: బండి సంజయ్



హైదరాబాద్, అక్టోబరు 28మీడియా టుడే

రాష్ట్రంలో కరువు మండలాల ఎంపిక అశాస్త్రీయంగా జరిగిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. అత్యధిక లోటు వర్షపాతం నమోదైన అనేక మండలాలను జాబితాలో చేర్చకుండా మొక్కుబడిగా కరువు మండలాలను ప్రకటించారని విమర్శించారు. ఈ వ్యవహారంలో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 35 శాతం లోటు వర్షపాతం ఉన్న మండలాలు సైతం కరువు జాబితాలో లేకపోవడం బాధాకరమని బుధవారం ఓ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. హుస్నాబాద్, వేములవాడ, సిరిసిల్ల, మానకొండూరు, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లోని అనేక మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నా ప్రభుత్వానికి కనిపించలేదా అని ప్రశ్నించారు. కరువు మండలాల ఎంపికకు ఉపయోగించిన అధికారిక గణాంకాలు, ప్రమాణాలు ఏమిటో ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి వాస్తవ పరిస్థితుల ఆధారంగా కరువు మండలాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

1న ఢిల్లీకి ప్రత్యేక రైళ్లు నడపాలి

రైల్వే జీఎం ఆఫీస్‌కు కాంగ్రెస్ శ్రేణులు

రైళ్లను నడపలేమన్న రైల్వే అధికారులు

రైల్ నిలయం వద్ద ఆందోళన.. ఉద్రిక్తత


మోదీ, షా కుట్ర వల్లే.. : మహేశ్ గౌడ్



హైదరాబాద్ సిటీ, అక్టోబరు 28 మీడియా టుడే

నవంబరు 1న న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఇండియా కూటమి భారీ బహిరంగ సభ నిర్వహించనున్న దృష్ట్యా దేశ రాజధానికి హైదరాబాద్ నుంచి ప్రత్యేక రైళ్లను నడపాలని కాంగ్రెస్ నేతలు కోరారు. ఈ మేరకు బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు సుమారు 150 మంది కార్యకర్తలు సికింద్రాబాద్ రైల్ నిలయం సమీపంలో ఉన్న పెట్రోల్ బంకు నుంచి నడుచుకుంటూ రైల్వే జీఎం కార్యాలయానికి వెళ్లారు. రైల్ నిలయం గేటు వద్ద ఆర్పీఎఫ్ పోలీసులు అనుమతి లేకుండా లోపలికి వెళ్లొందని వారిని అడ్డుకున్నారు. అయినప్పటికీ మహేశ్‌కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అనిల్‌కుమార్, వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీగణేశ్, నవీన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే దానం తదితర నేతలు రైల్వే జీఎం కార్యాలయంలోకి దూసుకెళ్లిపోయారు. దాంతో అక్కడ కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో ఢిల్లీకి ప్రత్యేక రైళ్లను నడపలేమని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ శ్రీవాత్సవ నుంచి సందేశం రావడంతో కాంగ్రెస్ నేతలు నిరసనకు దిగారు. మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నేతలంతా రైల్వే జీఎం కార్యాలయం ఎదురుగా మెట్లపై ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న ఆర్పీఎఫ్ పోలీసులతోపాటు సివిల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారుల్ని బయటికి పంపించారు.

చర్చల కోసం ఇరాన్ కీలక అధికారికి వాన్స్ లేఖ




న్యూఢిల్లీ, అక్టోబర్ 28 :మీడియా టుడే

ఇరాన్‌తో శాంతి చర్చలు ప్రారంభించేందుకు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చొరవ తీసుకున్నారని వాల్ స్ట్రీట్ జర్నల్ వెల్లడించింది. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి, గతంలో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండర్‌గా పనిచేసిన మొహసెన్ రెజాయీకి వాన్స్ ఈ మేరకు లేఖ రాశారని ఆ పత్రిక తెలిపింది. చర్చలకు సంబంధించిన ఒప్పందానికి అమెరికా, ఇరాన్ అంగీకరించే అవకాశం ఉందా అనే విషయాన్ని తెలుసుకునేందుకు ఆయన ఆ లేఖ రాశారని పేర్కొంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకే వాన్స్ ఆ లేఖ రాశారని, ఈ విషయం ట్రంప్‌కూ తెలుసని ఓ అధికారి చెప్పినట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. అయితే, ఇరాన్‌తో శాంతి చర్చలు ప్రారంభించాలని వాన్స్‌కు తాను ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ట్రంప్ స్పష్టం చేశారు. జాయింట్ బేస్ ఆండ్రూస్‌లో మీడియాతో ట్రంప్ మాట్లాడారు. ఇరాన్‌కు ప్రస్తుతం వైద్య సామగ్రి అవసరమని, అనారోగ్యంతో ఉన్నవారికి సాయం చేసేందుకు అవసరమైన సామగ్రి సరఫరా చేయడంపై వాన్స్ సంప్రదింపులు జరిపారని ఆయన పేర్కొన్నారు. కాగా.. రాబోయే వారాల్లో ఇరాన్‌పై మళ్లీ సైనిక దాడులు జరిపే అవకాశం ఉందని ట్రంప్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో దౌత్య చర్చల ద్వారా మరోసారి యుద్ధం జరగకుండా చూడాలని అమెరికా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, ఇప్పటివరకూ శాంతి ఒప్పందానికి సంబంధించి స్పష్టమైన ప్రతిపాదన ఏదీ రాలేదు. మరోవైపు తమ ప్రధాన డిమాండ్లు నెరవేరే వరకూ అమెరికాతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని రెజాయీ గత వారం స్పష్టం చేశారు.

కేఆర్ఎంబీకి ఒక లెక్క.. ప్రజలకు మరో లెక్క చెబుతారా?

కృష్ణా జలాల వినియోగంపై ఉత్తమ్‌కు హరీశ్ కౌంటర్

హైదరాబాద్, అక్టోబరు 28:మీడియా టుడే




కృష్ణా జలాల వినియోగంపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నీటి వినియోగానికి సంబంధించి వాస్తవాలను వెల్లడించకుండా తప్పుదు లెక్కలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కృష్ణా జలాల వినియోగంపై కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశానికి ప్రభుత్వం సమర్పించిన గణాంకాలు ఒకలా ఉంటే.. మంత్రి ఉత్తమ్ చెబుతున్న లెక్కలు మరోలా ఉన్నాయేంటని ప్రశ్నించారు. ఈ మేరకు బుధవారం ఎక్స్ వేదికగా ఆయన కౌంటర్ ఇచ్చారు. ఆ రెండు లెక్కల్లో ఏది నిజమో, ఏది తప్పో మంత్రి ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కేఆర్ఎంబీకి సమర్పించిన గణాంకాలే నిజమైతే, మంత్రి చేసిన ట్వీట్ ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నట్లేనని వ్యాఖ్యానించారు. కృష్ణా జలాల వినియోగంపై ప్రజలకు వాస్తవాలు వెల్లడించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ చరిత్రలో కృష్ణా నీటిని అత్యంత తక్కువగా వినియోగించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆరోపించారు. అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోకుండా దిగువకు విడిచిపెట్టి, ఇప్పుడు కుంటిసాకులు చెబుతున్నారని విమర్శించారు.

జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలి

అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేయాలి

సీఎం రేవంత్‌కు బీసీలపై చిత్తశుద్ధి లేదు

ఓబీసీ డిక్లరేషన్ సభలో కల్వకుంట్ల కవిత



నాయకులు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

రాంనగర్, అక్టోబరు 28: మీడియా టుడే

జనగణనలో ఓబీసీల వివరాలు నమోదు చేసేందుకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇందుకోసం తమిళ నాడు తరహాలో రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి తేవాలని అన్నారు. కేంద్రం స్పందించకపోతే రాష్ట్రంలో జనగణన ప్రక్రియను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. బుధవారం, హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ కళాభవన్‌లో నిర్వహించిన ఓబీసీ డిక్లరేషన్ సభలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను ఎత్తివేసేందుకు కుట్ర చేస్తోందని.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు ఏకమై పోరాడితేనే హక్కులు కాపాడుకోగలమని అన్నారు. జనగణనలో ఓబీసీల వివరాలు నమోదుకు ప్రత్యేక కాలమ్‌తో పాటు డ్రాప్ డౌన్ బాక్స్ ఏర్పాటు చేయాలని కవిత కోరారు. రాబోయే తరాలకు మనం ఇచ్చే ఆస్తి రిజర్వేషన్లు సాధించి పెట్టడమేనని వ్యాఖ్యానించారు. బీసీ కులాలకు సంబంధించి ఒక్క రాష్ట్రంలో ఒక్కో పేరు ఉండటంతో, అందరినీ వేర్వేరుగా లెక్కిస్తే జనాభా తక్కువగా కనిపించే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి కేటాయింపులు తగిన స్థాయిలో దక్కవని చెప్పారు. రూ. 50 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్‌లో బీసీల కోసం యేటా రూ. 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయడం లేదని మండిపడ్డారు. కేంద్రం రూ. 12 వేల కోట్లు ఖర్చు చేసి చేపడుతున్న లెక్కల్లో.. బీసీల సంఖ్య ఎంత ఉందో తేల్చలేకపోతే ఆ ఖర్చు దండగేనని విమర్శించారు. బీసీల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదని కవిత ఆరోపించారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని చెప్పిన సీఎం, ప్రధాని మోదీని 30 సార్లు కలిసినా ఈ బిల్లు గురించి మాట్లాడలేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల ఓబీసీ, విద్యార్థి సంఘాల

ధర్నాచౌక్ ఎత్తేసినవాళ్లు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటమా?

ఇప్పటికైనా బావ, బావమరుదులు భాష, తీరు మార్చుకోవాలి

ఢిల్లీలో నిరసనను అడ్డుకుంటున్నోళ్లు ఇక్కడ పాదయాత్రలు చేస్తారా?

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, అక్టోబరు 28: మీడియా టుడే

ప్రజాస్వామ్యం, నిరసన తెలిపే హక్కుల గురించి మాట్లాడుతన్న బీఆర్ఎస్ నేతలు గతంలో తమ పాలనలో అనుసరించిన విధానాలను ఒకసారి గుర్తు చేసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ధర్నాలు, నిరసనలకు అవకాశం లేకుండా ఇందిరాపార్క్‌లో ధర్నాచౌక్‌ను ఎత్తేసిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంద ని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొచ్చాక ధర్నా చౌక్‌ను పునరుద్ధరించిందని, ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరిచే అవకాశం కలిగించిందని చెప్పారు. నిరసనలను వ్యక్తపరిచినవారిని అణిచివేయించిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమపై విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసం? అని ప్రశ్నించారు. ప్రధాన ప్రతిపక్షంగా చెప్పుకొనే బీఆర్ఎస్ నాయకులు, బావా-బావమరుదులు తాము మాట్లాడే భాషను, తీరును మార్చుకోవాలని హితవు పలికారు. తన పుట్టినరోజు సందర్భంగా బుధవారం సచివాలయంలో గ్రూప్-1, కానిస్టేబుల్, ఎస్సై, తదితర పోస్టులకు పోటీపడే అభ్యర్థుల కోసం 'పీఎన్ఆర్ యువనేస్తం' పేరుతో ఉచిత ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమాన్ని పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మంత్రి మాట్లాడారు. నవంబరు 2న హైదరాబాద్‌లో బీజేపీ అగ్రనేత, కేంద్ర మంత్రి అమిత్ షా పాదయాత్ర చేయనున్నారనే విషయమ్మీద స్పందిస్తూ ఢిల్లీలో నిరసనలకు ఆటంకాలు కలిగిస్తున్న వారే రాష్ట్రంలో పాదయాత్రలు చేపడుతున్నాయని ఎద్దేవా చేశారు. సర్ ప్రక్రియతో ప్రజల ఓటు హక్కును తొలగిస్తున్నారని, ఓటు హక్కు పరిరక్షణ కోసం చేపట్టిన ఆందోళనల్లో భాగంగా ఢిల్లీలో 1న భారీ ర్యాలీ నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ, ఇండి కూటమి పిలుపునిచ్చాయన్నారు. ఈ కార్యక్రమానికి వెళ్లేందుకు రైలు బోగీలను కేటాయించాలని కోరినా కేంద్రం అనుమతులివ్వలేదని విమర్శించారు. కాగా పీఎ?సఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'పీఎ?సఆర్ యువనేస్తం' పేరుతో ఆన్‌లైన్ విధానంలో ఎంతమందికైనా ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఆర్సీ ఎగ్జామ్స్ సంస్థ సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు బుధవారం నుంచి ఏడాది పాటు శిక్షణ అందుబాటులో ఉంటుందన్నారు. అవసరమైతే శిక్షణ కాలాన్ని పొడిగిస్తామని చెప్పారు.

త్వరలో మరో 15వేల ఉద్యోగాలు

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 72వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, త్వరలో మరో 15వేల ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్టు పొంగులేటి వెల్లడించారు. భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగాల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్లు వెలువడుతాయని చెప్పారు. కాగా దీపావళి పండుగను పురస్కరించుకుని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించేందుకు సీఎం రేవంత్ సమ్మతించారని మంత్రి తెలిపారు. రేవంత్‌ను కలిసిన సమయంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం చర్చకు వచ్చిందని చెప్పారు. కాగా, తన జన్మదినం సందర్భంగా మంత్రి పొంగులేటి బుధవారం సీఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పొంగులేటికి.. రేవంత్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో సత్కరించారు.

ఎల్‌నినో, నీటి సంక్షోభం నేపథ్యంలో
భారీ ఏ.ఐ డేటా సెంటర్ల ఏర్పాటును నిలిపివేయాలి

మానవ హక్కుల వేదిక HRF

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 28:
భారీ స్థాయి ఏఐ కృత్రిమ మేధ డేటా సెంటర్లకు అవసరమైన నీరు, విద్యుత్ వనరుల వినియోగం తాగునీటి అవస రాలకు, వ్యవసాయానికి, పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగించదని ప్రజలకు అందుబాటులో ఉండే అధ్యయనాలు నిర్ధారించే వరకు, తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే డేటా సెంటర్ ల ఏర్పాటు అమలు కు హామీల ను నిలిపివేయాలని, కొత్తగా ఎలాంటి హామీలూ ఇవ్వకూడదని మానవ హక్కుల వేదిక డిమాండ్ చేస్తోంది. ఇప్పటికే ఉన్న, ప్రతిపాదిత డేటా సెంటర్లన్నింటినీ కలిపి సమగ్రంగా అంచనా వేయాలిఈ ప్రక్రియలో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడంతోపాటు, వనరుల వినియోగంపై అమలు చేయదగిన పరిమితులను విధించాలి.ఎల్ నినో ప్రభావం, ముంచుకొస్తున్న నీటి సంక్షోభం గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే హెచ్చరిస్తున్న నేపథ్యంలో, ఆయన ప్రభుత్వం భారీ స్థాయి ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటును ప్రోత్సహించడం తీవ్ర వైరుధ్యంతో కూడుకున్నది. రాష్ట్రం తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటున్న సమయంలో, ఇప్పటికే సమస్య గా ఉన్న నీరు, విద్యుత్ వనరులపై మరింత భారాన్ని పెంచే భారీ కంప్యూటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇది ఏమాత్రం ముందుచూపు లేని నిర్ణయం.రానున్న నెలల్లో వ్యవసాయానికి నీరు అందించే పరిస్థితి లేదని ముఖ్యమంత్రి స్వయంగా హెచ్చరించారు. తాగునీటిని కాపాడుకోవడానికి రైతులు ఒక పంట కాలాన్ని వాయిదా వేసుకోవాలని కూడా కోరారు. అంతేకాకుండా, ప్రజలకు తాగునీరు అందించడాన్ని సైతం హామీ ఇవ్వడం కష్టమయ్యే పరిస్థితులు ఉన్నాయని హెచ్చరించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ఎవీఔబాదీ నీటి అత్యవసర పరిస్థితిని ప్రకటించినట్లు వార్తలు వెలువడ్డాయి.వ్యవసాయానికి నీరు అందించలేని, కనీసం ప్రజలకు తగినంత తాగునీటిని కూడా హామీ ఇవ్వలేని ప్రభుత్వం, అపారంగా నీటిని వినియోగించే భారీ స్థాయి ఏఐ డేటా సెంటర్లను రాష్ట్రానికి ఆహ్వానించడం తగదు. తెలంగాణలో రైతులకు నీరు లేదు, ప్రజల అవసరాలకు సరిపడా నీరు లేదు, కానీ బడా సాంకేతిక సంస్థలకు మాత్రం సమృద్ధిగా నీరు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తుంది ప్రాధాన్యతలను తలకిందులు చేసే ఈ చర్య ,ప్రజా ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నామని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనల్లోని డొల్లతనాన్ని బయటపెడుతోంది.భారీ స్థాయి ఏఐ డేటా సెంటర్లు సాధారణ పారిశ్రామిక సంస్థలు కావులివీటిలో అపారమైన కంప్యూటింగ్ కార్యకలాపాలకు భారీ మొత్తంలో విద్యుత్ అవసరమవుతుంది. వీటిని చల్లబరిచేందుకు అత్యాధునిక శీతలీకరణ వ్యవస్థలు అవసరమవుతాయి. ఈ వ్యవస్థలు గణనీయమైన పరిమాణంలో నీటిని వినియోగించవచ్చు. అంతేకాకుండా, ఈ డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తిలో వినియోగించే నీటిని కూడా వాటి మొత్తం నీటి వినియోగంలో భాగంగా పరిగణించాలి. వాస్తవ ప్రభావం శీతలీకరణ సాంకేతికత, నిర్వహణ పరిస్థితులు, నీరు మరియు విద్యుత్ వనరులపై ఆధారపడి ఉంటుంది. కార్పొరేట్ సంస్థలు ఇచ్చే హామీల మాటున ఈ ప్రభావాలను మరుగునపరచకుండా, స్వతంత్రంగా అంచనా వేయాలని ఎ=ఖీ అభిప్రాయపడుతోంది.ఈ ప్రాజెక్టులను సమర్థించుకోవడానికి ప్రభుత్వం నీటి పునర్వినియోగం, శుద్ధి చేసిన మురుగునీటి వినియోగం, నీటి వినియోగంలో నికర ప్రభావం లేని రూపకల్పన వంటి అంశాలను ప్రస్తావించవచ్చు. అయితే, వాస్తవ నీటి వినియోగం, వివిధ రుతువుల్లో నీటి లభ్యత, నీటి కోసం పోటీ పడుతున్న ఇతర అవసరాలపై పారదర్శకమైన అధ్యయనాలకు ఇవి ప్రత్యామ్నాయం కాలేవు. పెట్టుబడులు, సాంకేతిక రంగంలో ప్రతిష్ఠ వంటి అంశాలకు ప్రజల ప్రాథమిక అవసరాలు, స్థానిక పర్యావరణ వ్యవస్థల పరిరక్షణ కంటే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వకూడదు.ఈ భారీ ఏఐ డేటా సెంటర్ల విద్యుత్ అవసరాలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. విద్యుత్ మిగులు రాష్ట్రం కాని తెలంగాణలో విద్యుత్ సరఫరాపై ఇప్పటికే ఒత్తిడి పెరుగుతున్నది. ఇటువంటి పరిస్థితుల్లో ఈ కేంద్రాలకు భారీ మొత్తంలో విద్యుత్‌ను కేటాయించడం వల్ల ప్రస్తుత సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. గృహాలు, వ్యవసాయం, ఇతర ఉత్పాదక రంగాల అవసరాలతో విద్యుత్ కోసం పోటీ పెరుగుతుంది. ఇప్పటికే పంట కోత సమయంలో రైతులు విద్యుత్ సరఫరాలో అంతరాయాలను ఎదుర్కొంట ఎన్నారు. అయినప్పటికీ, 2029 నాటికి 5 గిగావాట్ల +ఔ సామర్థ్యంతో ఏఐ డేటా సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ కేంద్రాలు నిరంతరం, 24 గంటలూ పనిచేస్తాయి. వీటికి రెండు విద్యుత్ గ్రిడ్ల నుంచి సరఫరా ఉంటుందని హామీ ఇస్తున్నారు. రాష్ట్రంలోని ఇతర రంగాల ఇంధన అవసరాలకు విఘాతం కలగకుండా ఈ అదనపు విద్యుత్ డిమాండ్‌ను ఎలా తీర్చగలదో ప్రభుత్వం వివరించాలి.దేశీయ, అంతర్జాతీయ భారీ సాంకేతిక సంస్థల కంప్యూటింగ్ అవసరాలను ప్రధానంగా తీర్చే మౌలిక సదుపాయాల కోసం విలువైన భూమి, నీరు, విద్యుత్ వనరులను కేటాయించడం వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనం ఏమిటో మాకు అర్థం కావడం లేదు. ఈ భారీ పెట్టుబడుల వల్ల ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని ప్రభుత్వం చేస్తున్న గొప్ప ప్రకటనలను, ఇటువంటి అధిక మూలధనంతో ఏర్పాటయ్యే కేంద్రాలు శాశ్వతంగా కల్పించే ఉద్యోగాల సంఖ్య చాలా పరిమితంగా ఉంటుశీది. అంతేకాకుండా, ఈ విధ్వంసకర భారీ ప్రాజెక్టుల పర్యావరణ వ్యయాన్ని చివరకు భరించాల్సి వచ్చేది స్థానిక ప్రజలే.అరుదుగా లభించే నీటి వనరులను సమానత్వ ప్రాతిపదికన పంపిణీ చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. రైతులు రానున్న కష్టాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తూ, తాగునీటి సరఫరాపై కూడా అనిశ్చితిని అంగీకరిస్తున్న ప్రభుత్వం, అత్యధిక వనరులను వినియోగించే పరిశ్రమలకు మాత్రం సాదర స్వాగతం పలకడం సమర్థనీయం కాదు. ప్రభుత్వం ఎవరి ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తోంది? ఎవరి మూల్యంగా ఆ ప్రయోజనాలను నెరవేర్చాలనుకుంటోంది? అనే తీవ్రమైన ప్రశ్నలను ఈ విధానం లేవనెత్తుతోంది.బడా సాంకేతిక సంస్థల విస్తరణ ఆకాంక్షల కంటే ప్రజల ప్రాథమిక అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలి. నీటి కొరతతో సతమతమవుతున్న రాష్ట్రంలో, భారీ స్థాయి ఏఐ డేటా సెంటర్లను పర్యావరణానికి అనుకూలంగా ఎలా ఏర్పాటు చేయాలన్నది మాత్రమే ప్రశ్న కాదు.అసలు వాటిని ఏర్పాటు చేయడం సమంజసం కాదు.లివి.ఎస్. కృష్ణఎస్. జీవన్ కుమార్‌మానవ హక్కుల వేదిక (ఎ=ఖీ)ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సమన్వయ కమిటీ సభ్యులు

అర్నబ్ తుఫాన్ నేపథ్యంలో ములుగు జిల్లా అధికారులకు మంత్రి సీతక్క కీలక ఆదేశాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి: మంత్రి సీతక్క

ములుగు జిల్లా అక్టోబర్28(మీడియా టుడే)



అర్నబ్ తుఫాన్ ప్రభావంతో భారీ ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్న నేపథ్యంలో ములుగు జిల్లా అధికారులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారు అప్రమత్తం చేశారు. ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సూచనలు అందిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈదురుగాలుల సమయంలో ప్రజలు చెట్లు, విద్యుత్ స్తంభాలు, శిథిలావస్థలో ఉన్న భవనాల సమీపంలో ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు తక్షణమే స్పందించి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు.

గాయపడిన ఆర్టీసీ కండక్టర్ ప్రవళికకు మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శ

కాంగ్రెస్ నేతలు ఖూ=, దేప భాస్కర్ రెడ్డి, జక్కిడి శివ చరణ్ రెడ్డి పరామర్శ

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో ।



రంగారెడ్డి జిల్లా । మీడియాటుడేఅక్టోబర్ 28 న్యూస్: ఇటీవల ఓ ప్రయాణికురాలు బస్సు నుంచి తోసివేయడంతో తీవ్రంగా గాయపడి, కొత్తపేటలోని సాయి సంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మణుగూరు ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్ ప్రవళికను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అందుతున్న వైద్య చికిత్స వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి ఖూ=, దేప భాస్కర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి తదితరులు మంత్రితో కలిసి ప్రవళికను పరామర్శించారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

న్యాయ చైతన్య సదస్సు”

నిజామాబాదు అక్టోబర్ 28
(మీడియా టుడే ప్రతినిధి):



లైంగిక నేరాల బినుండి పిల్లల రక్షణ చట్టం, 2012 పోక్సో పై పాఠశాలల్లో దేశవ్యాప్త అవగాహన ప్రచారం – “సురక్షిత బచ్‌పన్ అభియాన్” సుప్రీంకోర్టు న్యూఢిల్లీ , హైకోర్టు హైదరాబాద్ తెలంగాణ స్టేట్ ఆదేశాల మేరకు , నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు పై విషయానికి సంబంధించి, నాల్సా (NALSA) నుండి అందిన “సురక్షిత బచ్‌పన్ అభియాన్” -- లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం, 2012 పై పాఠశాలల్లో దేశవ్యాప్త అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవ అధికార సంస్థ నిజామాబాద్ ఆధ్వర్యంలోసుభాష్ నగర్ లోని ఎస్.ఎఫ్.ఎస్ హై స్కూల్ విద్యార్థులకు, గౌరవ శ్రీ నారాయణ, జిల్లా ఎస్సీ ఎస్టీల, రెండవ అదనపు జడ్జి , నీలిమ ముద్దసాని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి నిజామాబాద్ నగరం లోని ఎస్.ఎఫ్.ఎస్ హై స్కూల్ సుభాష్ నగర్ పాఠశాలలోని విద్యార్థులకు “ సురక్షిత్ బాచుపన్ అభియాన్” ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ ఎఫెక్ట్స్ యాక్ట్ 2012 ద్వారా చట్టాల పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో విద్యార్థులతో రెండవ అదనపు జిల్లా జడ్జి న్యాయపరమైన చట్టాల గురించి అలాగే విద్యార్థులలో ఇంట్లో మరియు సమాజంలో జరుగుతున్న నేరాల గురించి వివరిస్తూ సమస్యలు ఎదురైనప్పుడు వాటిని ధైర్యంగా పోరాడాలని, ఎవరు కూడా భయపడి సమస్యని దాచుకొని ఇబ్బందులు పడకుండా, ఆత్మహత్యలు లాంటివి చేసుకోకుండా ధైర్యంగా తల్లిదండ్రులకు గాని నమ్మకంగా ఉన్నవారికి గాని వారితో బాధని పంచుకొని ఆ సమస్య పట్ల పరిష్కారాన్ని ఎదుర్కోవాలని అన్నారు. మీకు సమస్య పై సమాజంలో పరువు పోతుందనే నమ్మకాన్ని దూరం చేసి మీ యొక్క వివరాలను రహస్యంగా ఉంచుతామని కూడా అన్నారు. అలాగే ఈ యొక్క కార్యక్రమంలో ఫోక్సో యాక్ట్ గురించి అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ , దానినీ వివరిస్తూ విద్యార్థుల్లో కూడా అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్క విద్యార్థిని అడిగి తెలుసుకోవడం జరిగింది. అంతేకాకుండా సమస్య ఉన్నప్పుడు మా యొక్క జిల్లా న్యాయశాఖ మీకు తోడుగా ఉంటుందని అన్నారు . మీకు సమస్య ఉన్నప్పుడు మమ్మల్ని ఆశ్రయించవచ్చును అన్నారు . ఇది మన జిల్లా కోర్టు ఆవరణంలో ఉంది అని తెలియజేశారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ ఉంచాలని ఉద్యోగరీత్యా పిల్లలపై శ్రద్ధను దూరం చేస్తూ సైబర్ క్రైమ్ ఆన్లైన్ గేమ్స్ , చూశాడు మీడియాలో చెడు చిత్రాలను చూస్తూ పిల్లల యొక్క ఆలోచన విధానం మార్పుల్లో చెడు ఆలోచన రావడం వలన వారి భవిష్యత్తును బంధం కలిగిస్తూ చెడు మార్గంలో వెళ్తున్నారు. అందువలన స్కూల్లో ఉపాధ్యాయులే కాకుండా ఇంట్లో కూడా తల్లిదండ్రులు పిల్లలపై దృష్టిసారించి ఎప్పుడు వాళ్లను పరీక్షిస్తూ ఉండాలని అన్నారు . అలాగే న్యాయ సలహాల పై వాల్ పోస్టర్లను కూడా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నారాయణ ,డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ,నీలిమా.సీనియర్ సివిల్ జడ్జి -కం సెక్రటరీ ,మహ్మద్ సాదుల్లా చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్,శ్రీకాంత్ పనెల్ అడ్వకేట్ నజబ్,రాజా శ్రీలాస్ట్ డిఫెన్సె కౌన్సెల్,కుమారి ప్రతిభ.లాస్ట్ డిఫెన్సె కౌన్సిల్,జాయిస్ థామస్ (ఫాస్టర్) హెల్మాస్టర్ స్.ప్.స్ హై స్కూల్ అండ్ స్కూల్ మనగెమెంత్.డల్స స్టాఫ్ పాల్గొన్నరు .

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ - కర్టెన్ రైజర్

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించి ఈ నెల 29న ఢిల్లీలో నిర్వహించే

కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 28: హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీ లో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు.గ్లోబల్ సమ్మిట్ ద్వారా ఔత్సాహిక పారిశ్రామిక పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలతో సమావేశాలు, రక్షా ఎక్స్‌పో, ఇండియా జాయ్ ఈవెంట్లపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అధికారులకు దిశానిర్దేశం చేశారు.గ్లోబల్ సమ్మిట్ నిర్వహణతో తెలంగాణ ప్రతిష్ఠ ప్రపంచస్థాయిలో మరింతగా పెరిగే అవకాశం ఉంటుందని, నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. నవంబర్ మొదటి వారంలోగా ప్రణాళికలను ఖరారు చేసుకుని పలు దేశాలు, రాష్ట్రాల నుంచి వచ్చే సీఈఓలు, ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారుటెక్నాలజీ, ఫార్మా, ఏరోస్పేస్ తదితర రంగాల్లో గొప్ప విజయాలు సాధించిన వివిధ రంగాల ప్రముఖులు, అతిథులకు చాటిచెప్పే విధంగా హైదరాబాద్ నగరవ్యాప్తంగా ప్రచార ఏర్పాట్లు చేయాలన్నారు. నగరంలో పలు చోట్ల డ్రోన్ ఆధారిత ప్రచారం చేపట్టాలన్నారు .క్లైమేట్ చేంజ్, ఏఐ రంగాలకు చెందిన ప్రపంచస్థాయి ప్రముఖులను గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానించాలని చెప్పారు. ఌాఎ+జ (యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్) రంగానికి సంబంధించి ప్రత్యేకంగా చేస్తున్న ఏర్పాట్ల గురించి అధికారులు వివరించారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా గ్లోబల్ సమ్మిట్ ఆవరణలో డిజైన్ల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కాకతీయ కళాతోరణం, రామప్ప ఆలయం డిజైన్లకు ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు. బతుకమ్మ పండుగ గురించి అతిథులు తెలుసుకునేలా ప్రత్యేకంగా డిజైన్లు, ఏర్పాట్లపై అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సామాజిక ఒత్తిళ్లను ధైర్యంగా ఎదుర్కొని వ్యసనాలకు ‘నో’ చెప్పాలి

చదువుతో పాటు క్రీడలు, పౌష్టికాహారంతో ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలి

పాఠశాల దశ నుంచే మంచి అలవాట్లతో ఆరోగ్యకరమైన జీవితానికి పునాది వేసుకోవాలి

జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.



ములుగు జిల్లా అక్టోబర్28(మీడియా టుడే)
విద్యార్థులు సామాజిక ఒత్తిళ్లను ధైర్యంగా ఎదుర్కొని, చెడు వ్యసనాలకు ‘నో’ అని స్పష్టంగా చెప్పే గుణాన్ని అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సూచించారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ, క్రీడలు, పౌష్టికాహారంతో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు.ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్రవ్యాప్త ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ నుండి రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వర్చువల్ విధానంలో ప్రంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ, మత్తుపదార్థాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మత్తురహిత సమాజ నిర్మాణాన్ని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులతో కలసి సందేశాన్ని వీక్షించారు. అనంతరం కలెక్టర్ నషా ముక్త్ భారత్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాల దశ నుంచే మంచి అలవాట్లను పెంపొందించుకుని ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల, కళాశాల దశల్లో స్నేహితుల ప్రభావంతో సరదాగా ఒక్కసారి ప్రయత్నిద్దామనే ఆలోచనతో మత్తుపదార్థాలు, ఇతర హానికరమైన వ్యసనాల వైపు వెళ్లవద్దని హితవు పలికారు. ప్రారంభ దశలోనే వాటికి దూరంగా ఉండటం భవిష్యత్తులోనూ వ్యసనరహిత జీవితాన్ని కొనసాగించేందుకు దోహదపడుతుందని తెలిపారు.‘ఒక్కసారి ప్రయత్నిస్తే ఏమీ కాదు.. మేమూ చేస్తున్నాం.. మాకు ఎలాంటి ఇబ్బంది లేదు’ అంటూ స్నేహితులు ఒప్పించే ప్రయత్నం చేసినా ప్రభావితం కావద్దని సూచించారు. తోటి వారిలో కొందరు అలాంటి అలవాట్లకు లోనైనా, వారితో కలవాలనే ఒత్తిడితో వాటిని అనుసరించవద్దని పేర్కొన్నారు. స్నేహం పేరుతో బలవంతం చేసినా తమ నిర్ణయంపై దృఢంగా నిలబడాలని, స్పష్టంగా తిరస్కరిస్తే క్రమంగా ఇతరులు కూడా ఒత్తిడి చేయడం మానుకుంటారని వివరించారు.చెడు వ్యసనాలకు ‘నో’ చెబుతూ, క్రీడలతో సన్మార్గంలో పయనిం చాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు ప్రతిరోజూ క్రీడలు, శారీరక శ్రమకు సమయం కేటాయించాలని సూచించారు. క్రికెట్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ వంటి తమకు ఇష్టమైన క్రీడల్లో పాల్గొనాలని, నడక, పరుగు వంటి వ్యాయామాలను అలవాటు చేసుకోవాలని తెలిపారు.క్రమం తప్పని శారీరక శ్రమ వల్ల శరీరం చురుగ్గా ఉండటంతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని, చదువుపై ఏకాగ్రతకు దోహదపడుతుందని పేర్కొన్నారు. మార్కులు, భవిష్యత్తు గురించి అనవసర ఆందోళనకు గురికాకుండా ప్రతిరోజూ చేయాల్సిన పనులు, చదువుపై దృష్టి సారించాలని సూచించారు.పౌష్టికాహారం, నిత్య వ్యాయామం, తగిన నిద్రను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ అలవాట్లను పాఠశాల, కళాశాల దశలకే పరిమితం చేయకుండా ఉన్నత విద్య, ఉద్యోగ జీవితంలోనూ నిరంతరం కొనసాగించాలని సూచించారు. శారీరక చురుకుదనం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.విద్యార్థులు చెప్పిన విషయాలను శ్రద్ధగా విని, ఆలోచించి, ఆచరణలో పెట్టేందుకు ప్రయత్నిస్తారని, అందుకే వారితో సంభాషించడం తనకు ఇష్టమని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో తెలియజేసిన అంశాలపై ఆలోచించి, వాటి ప్రయోజనాలను గుర్తించి, మంచి అలవాట్లను జీవితంలో భాగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ అల్లం అప్పయ్య, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, సెక్రటరీ రాజి రెడ్డి, కోశాధికారి శిరుప సతీష్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉష్ణమండల వ్యాధుల నివారణకు ఉమ్మడి కృషి అవశ్యం: డాక్టర్ అహ్మద్




పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 28 :
నిర్లక్ష్యం చేయబడిన ఉష్ణమండల వ్యాధులను ఎదుర్కోవాలంటే శాస్త్రవేత్తలు, విధాన రూపకర్తలు, సామాజిక పరిశోధకులు కలిసి పనిచేయాలని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, జీవశాస్త్రాల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఫర్హాన్ అహ్మద్ స్పష్టీకరించారు. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) యొక్క సంస్థాగత పరిశోధన కమిటీ, తన పరిశోధన సదస్సుల శ్రేణిలో భాగంగా ఎనిమిదవ సెమినార్ ను బుధవారం నిర్వహించింది. ‘వేడెక్కుతున్న ప్రపంచం కోసం వ్యాక్సిన్ ల రూపకల్పన: డెంగ్యూపై పోరాటంలో విజ్ఞానం, సమానత్వం, విధానం’ అనే శీర్షికన దీనిని ఏర్పాటు చేశారు. డాక్టర్ అహ్మద్, డెంగ్యూ వ్యాప్తిపై వాతావరణ మార్పులు, పర్యావరణ కారకాల ప్రభావాన్ని వివరిస్తూ, ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న డెంగ్యూ ముప్పు గురించి చర్చించారు. వ్యాక్సిన్ ఆవిష్కర్తలుగా తమ ప్రయోగశాల ఈ సమస్యను ఎలా పరిష్కరించిందో ఆయన వివరించారు. ఈ పరిశోధన ఫలితాలు ప్రాథమిక, ప్రీ-క్లినికల్ దశలో ఉన్నప్పటికీ, ఈ రంగాన్ని వెనక్కి నెట్టిన భద్రత, సమర్థతకు సంబంధించిన రాజీలను, మరింత తెలివైన వ్యాక్సిన్ రూపకల్పన ద్వారా పరిష్కరించవచ్చని ఇవి చూపిస్తున్నాయన్నారు. పలువురు అధ్యాపకులు ఈ చర్చలో చురుకుగా పాల్గొని, పలు సందేహాలపై వివరణలు కోరడంతో పాటు డాక్టర్ అహ్మద్ పరిశోధనా నైపుణ్యాన్ని, స్పష్టమైన వివరణను ప్రశంసించారు.

రైల్వే జీఎం కార్యాలయం ఎదుట కాంగ్రెస్ మెరుపు ధర్నా

కాంగ్రెస్ నేతల అరెస్ట్ -ఢిల్లీ నిరసనకు ప్రత్యేక రైళ్లు కేటాయించకపోవడంపై ఆగ్రహం..

నిజామాబాదు అక్టోబర్ 28
(మీడియా టుడే ప్రతినిధి):



ఢిల్లీలో నవంబర్ 1న నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక రైళ్లు కేటాయించాలని కోరినా దక్షిణ మధ్య రైల్వే నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో కాంగ్రెస్ నాయకులు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట మెరుపు ధర్నా నిర్వహించారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్ద ధర్నా కొనసాగించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆందోళన చేస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ సహా పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు.నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లేందుకు వీలుగా హైదరాబాద్ నుంచి ఢిల్లీకి ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు రైల్వే శాఖను కోరారు. అయితే ప్రత్యేక రైళ్ల కేటాయింపు విషయంలో అనుకూల స్పందన రాకపోవడంతో రైల్వే జీఎం కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.ఈ ధర్నాలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, శ్రీ గణేశ్, ఎంపీ రఘురామ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు మోత రోహిత్, దీపక్ జాన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఢిల్లీలో జరిగే పార్టీ నిరసన కార్యక్రమానికి రైళ్లు కేటాయించకుండా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.రైల్వే స్టేషన్ వద్ద కూడా కాంగ్రెస్ నాయకులు మెరుపు ధర్నా కొనసాగించడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, శ్రీ గణేశ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.రైల్ నిలయం వద్ద మెరుపు ధర్నా చేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు మంత్రులను కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి మోండా మార్కెట్ పోలీసు స్టేషన్ కు తరలించారు.

ఏడవ నిజాం నిర్మించిన గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు 37 కోట్ల నిధులు తీసుకువచ్చిన జగ్గారెడ్డి, నిర్మల

నవంబర్ నెలలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహా,

వివేక్ ల చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన -2028 జూన్ నెలలో సీఎం రేవంత్ రెడ్డి తో ప్రారంభం

నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు -ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహా, వివేక్ లకు కృతజ్ఞతలు

పనులు పూర్తయితే 11 గ్రామాల్లోని 3,300 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం

రైతుల అవసరాలే లక్ష్యంగా త్వరితగతిన పనులు చేపట్టాలి -గంగ కత్వ కాలువను పరిశీలించి డైవ్ చేసి ఈత కొట్టిన జగ్గారెడ్డి



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, అక్టోబర్ 28.

గంగకత్వ ప్రాజెక్టు, కాలువ ఆధునీకరణకు రూ. 37 కోట్లు మంజూర యన నేపథ్యం లో జగ్గారెడ్డి గంగ కత్వ ప్రాజెక్ట్ ను పరిశీలించారు. సదాశివపేట మం డలం సూరారం గ్రామంలోని గంగకత్వ ప్రాజెక్టును పరిశీలించిన ఆయన, సాగునీటి శాఖ అధికారులు, ఆయకట్టు గ్రామాల రైతులు, స్థానిక నాయకులతో సమీక్ష నిర్వహించారు.ఈ సంద ర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. గంగకత్వ కాలువ పరిధిలోని 11 గ్రామాల్లో 3,300 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. సదాశివపేట మండలంలో సుమారు 16 కిలోమీటర్ల మేర విస్తరించిన కాలువకు 28 చెరువులు అనుసంధానమై ఉన్నాయని చెప్పారు. కాలువను ఆధునీకరించి, చివరి ఆయకట్టు వరకు నీరందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఆధునీకరణ నిధుల కోసం రెండేళ్ల క్రితం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరానని, అధికారులతో పలుమార్లు సమీక్షలు నిర్వహించానని తెలిపారు. రూ. 37 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా లేకపోయినా రైతుల ప్రయోజనాల కోసం నిధులు తీసుకువచ్చానన్నారు. ఏడో నిజాం కాలంలో నిర్మించిన కాలువను తిరిగి ఆధునీకరించే అవకాశం రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులు చేపట్టాలని, కాంట్రాక్టర్ల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వొద్దని అధికారులకు సూచించారు

లీకేజీల నివారణకు చర్యలు

కాలువ లైనింగ్, దెబ్బతిన్న భాగాల మరమ్మతులు, పక్కలకు సీసీ లైనింగ్, తూముల పునరుద్ధరణ, వంతెనల వెడల్పు పెంపు తదితర పనులపై సమీక్షించారు. కాలువ పొడవునా తనిఖీలకు ఉపయోగపడే దారిని పునరుద్ధరించాలని సూచించారు. కాలువ నీరు చెరువులకు సక్రమంగా చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వర్షాకాలంలో కాలువలు తెగిపోతున్నాయని చందాపూర్ గ్రామస్థులు తెలిపారు. మిలిగిరిపేట పరిధిలో వాగుల్లో పూడిక తొలగించాలని కోరారు. కాలువలు సరిగా లేక నీరు గ్రామంలోకి వస్తోందని పొట్పల్లి వాసులు వివరించారు. ప్రాజెక్టు చివరన ఉన్న తమ గ్రామానికి నీరందడం లేదని యెన్కేపల్లి రైతులు తెలిపారు. ప్రధాన కాలువ తూము వద్ద లీకేజీలతో నీరు వృథా అవుతోందని చెప్పారు. ఆత్మకూరు పరిధిలో లీకేజీలను అరికట్టి చెరువులకు నీరు మళ్లించాలని, అంకెన్‌పల్లిలో కాలువ ఆకృతి సవరణ, గట్ల బలోపేతం పనులు చేపట్టాలని స్థానికులు కోరారు. సమస్యలను పరిశీలించి అవసరమైన పనులకు అంచనాలు రూపొందించాలని జగ్గారెడ్డి అధికారులకు సూచించారు.

వాగుపై ఏడు చెక్‌డ్యామ్‌లకు ప్రతిపాదనలు


గంగకత్వ ఆధునీకరణకు అదనంగా వాగుపై ఏడు చోట్ల చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని జగ్గారెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా మర్పల్లి ప్రాంతం నుంచి గంగకత్వకు వచ్చే వాగును అభివృద్ధి చేస్తే నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాగు, ప్రాజెక్టులో పూడిక తొలగింపునకు ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. ప్రాజెక్టులో ఆరు నుంచి ఏడు అడుగుల మేర పూడిక తొలగించే అవకాశం ఉందని అధికారులు తెలపగా, సాంకేతికంగా ఎంతవరకు సాధ్యమో పరిశీలించాలని కోరారు.కొల్మూరు--నిజాంపూర్ మధ్య మంజీరా బ్యాక్‌వాటర్‌తో పంటలు మునుగుతున్నాయని రైతులు తెలిపారు. అక్కడ చెక్‌డ్యామ్ నిర్మించాలని కోరగా, సాధ్యాసాధ్యాలను పరిశీలించి అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

2028 నాటికి పనుల పూర్తికి ప్రణాళిక

దీపావళి తర్వాత శంకుస్థాపన జరిగేలా చూస్తామని జగ్గారెడ్డి తెలిపారు. డిసెంబర్‌లోపు టెండర్ల ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. 2028 నాటికి పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, పనులు పూర్తయ్యాక ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. డిసెంబర్‌లో మరోసారి ప్రాజెక్టును సందర్శించి పనుల పురోగతిని సమీక్షిస్తానని తెలిపారు.నిధులు, పనుల మంజూరు కోసం కృషి చేయడమే తన బాధ్యతని, శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలను అధికారులు ప్రోటోకాల్ ప్రకారం నిర్వహిస్తారని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచి ఈ వాగుతో తనకు అనుబంధం ఉందని, తన భార్య స్వగ్రామం తాటిపల్లి కావడంతో తరచూ ఇక్కడికి వచ్చేవాడినని గుర్తుచేసుకున్నారు. పర్యటన సందర్భంగా గంగకత్వ కాలువలో జగ్గారెడ్డి ఈత కొట్టారు.

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎన్‌డిపిఎస్ కేసులపై విస్తృత సమీక్షా సమావేశం

-హాజరైన నార్కోటిక్స్ బ్యూరో ఈగిల్ టీమ్ ఎస్పీ గిరిధర్, సీపీ గౌష్ ఆలం




కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 28 :

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ ఎన్ డి పిఎస్ కేసులపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నుండి విచ్చేసిన తెలంగాణ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఈగిల్ టీమ్ ఎస్పీ గిరిధర్, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో కమిషనరేట్ పోలీస్ అధికారులతో కలిసి పెండింగ్‌లో ఉన్న ఎన్‌డిపిఎస్ కేసుల పురోగతిపై సమగ్ర సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్పీ గిరిధర్ మాట్లాడుతూ.కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను పరిశీలించి, దర్యాప్తులో కేసులు పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డ్రగ్ పెడ్లర్లపై దృష్టి: గంజాయి సరఫరా చేసే ప్రధాన పెడ్లర్లపై నిరంతర నిఘా ఉంచాలని, వారి సరఫరా వ్యవస్థను పూర్తిగా ఛేదించాలని ఆదేశించారు.చట్టాలపై పూర్తి అవగాహన: దర్యాప్తు అధికారులు ఎన్‌డిపిఎస్ చట్టాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, సరైన ఆధారాలతో పకడ్బందీగా ఛార్జిషీట్లు దాఖలు చేయాలన్నారు.కఠిన చట్టాల ప్రయోగం: నిందితులకు సులభంగా బెయిల్ రాకుండా, భవిష్యత్తులో రెమిషన్ పొందే అవకాశం లేని కఠినమైన చట్టాలను ప్రయోగించాలని సూచించారు.న్యాయస్థానాల్లో నేరం రుజువు చేసి శిక్షల శాతం పెంచినప్పుడే గంజాయి నిర్మూలన సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. విద్యార్థులకు అవగాహన: యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా కళాశాలలు, విద్యాసంస్థల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు.డీ-అడిక్షన్ కేంద్రాలపై నిఘా: కమిషనరేట్ పరిధిలోని డీ-అడిక్షన్ కేంద్రాలు, అందులోని వ్యక్తుల కదలికలపై పూర్తి స్థాయి నిఘా కొనసాగించాలని ఆదేశించారు.సమావేశంలో గంజాయి వినియోగదారులకు కన్సూమర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి, మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు, ఎదురయ్యే అనర్థాలను సీపీ, ఎస్పీలు వివరించారు.కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ. కరీంనగర్ కమిషనరేట్‌ను మాదకద్రవ్య రహిత డ్రగ్ ఫ్రీ కమిషనరేట్‌గా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తాం అని స్పష్టం చేశారు. మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాపై రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో కమిషనరేట్ ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, మాధవి, ఈగల్ ఏసీపీలు ఉపేందర్, సోమనాథ్, పుష్పన్ కుమార్, సీఐలు, ఎస్సైలు మరియు దర్యాప్తు అధికారులు పాల్గొన్నారు.

బసవయ్య గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి పాలాభిషేకం పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు

చిలుకూరు అక్టోబర్ 28 (మీడియా టుడే-:)



చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో బుధవారం అయ్యప్ప స్వామి మందిరంలో బసవయ్య గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా స్వామివారి పాలాభిషేకం నిర్వహించారు అనంతరం పల్లవి సేవ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామికి అభిషేకాల దాతగా పోలంపల్లి సైదులు గౌడ్ సహకరించారు అనంతరం స్వామివారి అభిషేకంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ ధరించిన భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

బాలల భద్రతే సమాజ బాధ్యత

"సురక్షిత్ బచ్పన్ అభియాన్ " లో భాగంగా న్యాయ అవగాహన సదస్సు

-పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 28 :

బాలల హక్కుల పరిరక్షణకు, వారిపై జరిగే నేరాల నివారణకు చట్టాలు పటిష్టమైన రక్షణ కల్పిస్తున్నాయని, ప్రతి చిన్నారికి సురక్షితమైన బాల్యాన్ని అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ అన్నారు. ప్రతి చిన్నారికి సురక్షితమైన బాల్యాన్ని అందించడమే లక్ష్యంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మార్గదర్శకత్వంలో చేపట్టిన 'సురక్షిత్ బచ్పన్ అభియాన్'లో భాగంగా బుధవారం కరీంనగర్‌లోని మంకమ్మతోట ధన్గర్‌వాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడవ రోజు న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యశ్వంత్ సింగ్ విద్యార్థులకు బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత, నేరాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ చట్టం-2012 పోక్సో చట్టం 18 ఏళ్లలోపు బాలబాలికలను లైంగిక వేధింపులు, లైంగిక దాడులు, ఇతర లైంగిక నేరాల నుంచి రక్షించేందుకు రూపొందించబడిందని వివరించారు. ఈ చట్టం కింద నేరాలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, కేసుల విచారణకు ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందని తెలిపారు. బాధిత చిన్నారుల గుర్తింపు, వ్యక్తిగత వివరాలు బహిర్గతం కాకుండా వారి గౌరవం, గోప్యతను కాపాడటం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. బాలలపై నేరం జరిగినట్లు తెలిసినా, అనుమానం కలిగినా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, ఇటువంటి ఘటనలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. పిల్లలు తమకు ఎదురయ్యే ఇబ్బందులు, వేధింపుల గురించి భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా విశ్వసనీయమైన పెద్దలకు చెప్పగలిగే వాతావరణాన్ని కల్పించాలని అన్నారు. ఎవరైనా తమను అసౌకర్యానికి గురిచేసినా, అనుచితంగా ప్రవర్తించినా మౌనంగా ఉండకుండా సహాయం కోరాలని విద్యార్థులకు సూచించారు. పిల్లలు తమ సమస్యలను వెల్లడించినప్పుడు వారిని నిందించకుండా, వారి మాటలను శ్రద్ధగా విని, అవసరమైన సహాయం అందించాలని పెద్దలకు సూచించారు. బాలల భద్రత పోలీసు, న్యాయవ్యవస్థ, విద్యాసంస్థలకే పరిమితం కాదని, కుటుంబాలు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని యశ్వంత్ సింగ్ పిలుపునిచ్చారు. చట్టాలపై అవగాహనతో పాటు సామాజిక చైతన్యం పెంపొందించినప్పుడే బాలలకు సురక్షితమైన వాతావరణం కల్పించగలమని, ప్రతి చిన్నారి హక్కులను గౌరవిస్తూ వారి రక్షణకు సమష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సభ్యులు, న్యాయవాది ఏ. కిరణ్ కుమార్, టూ టౌన్ యస్.ఐ నరేష్ రెడ్డి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లు ఎలుగు తస్మయి, మర్రి భావన, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గొట్టే ప్రమోద, పాఠశాల చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నందుపల్లిలో ఘనంగా హజ్రత్ సయ్యదిన జిందాషా మదర్ రహమతుల్లా అలై ఉర్సు ఉత్సవాలు

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూం

। రంగారెడ్డి జిల్లా మీడియాటుడేఅక్టోబర్ 28 న్యూస్:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నందుపల్లి గ్రామంలో హజ్రత్ సయ్యదిన జిందాషా మదర్ షా రహమతుల్లా అలై ఉర్స్-ఎ-షరీఫ్ ఉత్సవాలను మంగళవారం (అక్టోబర్ 27) సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఐకమత్యంతో జీవించాలని ఆకాంక్షించారు.రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని, ప్రతి కుటుంబం పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు నిర్వాహకులు తెలిపారు. మత సామరస్యం, సోదరభావం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నందుపల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్, ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షుడు షేక్ ఎజాస్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్‌మెంట్ మహేశ్వరం మండల చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్, ఉపాధ్యక్షులు మహమ్మద్ సాదిక్, షేక్ హబీబ్, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజా పాషా, కోశాధికారి మహమ్మద్ ఖయ్యూం ఖాన్ పాల్గొన్నారు.అలాగే గ్రామ పెద్దలు మహమ్మద్ అజీజ్, మహమ్మద్ ఉస్మాన్, మహమ్మద్ చోటే ఖాన్, మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ అన్ను బాబా, షేక్ షరీఫ్, షేక్ జావిద్, షేక్ సలీం, షేక్ గౌస్, మహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్, మహమ్మద్ సైఫ్, మహమ్మద్ అస్వర్, మహమ్మద్ ఫయాజ్, అంజత్, మోసిన్, షేక్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ, పోలీసు సిబ్బందికి నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



జ్వరం, చలితో పాటు కడుపునొప్పా? నిర్లక్ష్యం చేయకండి!

85 ఏళ్ల వృద్ధుడికి లాప్రోస్కోపిక్ పద్ధతిలో పిత్తాశయ శస్త్రచికిత్స

మధుమేహం, అధిక రక్తపోటు ఉన్న రోగికి మలక్‌పేట్ యశోదాలో చికిత్స



కోదాడ, అక్టోబర్ 28 (మీడియా టుడే)-:

తీవ్రమైన జ్వరం, చలి, కడుపునొప్పి, వికారంతో బాధపడుతున్న 85 ఏళ్ల వృద్ధుడికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు లాపరోస్కోపిక్ పద్ధతిలో పిత్తాశయ శస్త్రచికిత్స నిర్వహించారు. చిలుకూరుకు చెందిన పి. పుల్లయ్యకు మధుమేహం, అధిక రక్తపోటు కూడా ఉండటంతో వైద్య, శస్త్రచికిత్స బృందాల సమన్వయంతో చికిత్స అందించారు. సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ డా. గుత్తా శశిధర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన పరీక్షల్లో పిత్తాశయం బాగా ఉబ్బి, అందులో పెద్ద రాళ్లు ఉన్నట్లు గుర్తించారు. అల్ట్రాసౌండ్‌లో సుమారు 22 మిల్లీమీటర్ల రాయి కనిపించింది. తదుపరి స్కానింగ్‌లో పిత్తాశయ గోడ మందపడటం, చుట్టుపక్కల కణజాలంలో వాపు నమోదైంది. స్కానింగ్‌తోనే క్యాన్సర్ సంబంధిత సమస్యను పూర్తిగా తోసిపుచ్చలేకపోవడంతో కణజాల పరీక్ష అవసరమైంది. కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. వెంకటేష్ శ్రీపతి జనరల్ అనస్థీషియా కింద లాపరోస్కోపిక్ కొలిసిస్టెక్టమీ నిర్వహించారు. శస్త్రచికిత్స సమయంలో పిత్తాశయానికి ఒమెంటమ్ అనే కొవ్వు కణజాలపు పొర, పెద్దపేగు భాగాలు దట్టంగా అతుక్కొని ఉండటాన్ని గుర్తించి, జాగ్రత్తగా విడదీశారు. డా. గుత్తా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, రోగి అధిక వయస్సు, మధుమేహం, రక్తపోటు నేపథ్యంలో సమగ్ర వైద్య అంచనాతో చికిత్స అందించినట్లు తెలిపారు. రక్తంలో చక్కెర స్థాయిలు, మూత్రపిండాల పనితీరు, లవణాల స్థాయిలను పరిశీలించినట్లు వివరించారు. తదుపరి సంరక్షణలో మందులు క్రమం తప్పకుండా వాడటం, చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం, పునఃపరీక్షలకు రావడం ముఖ్యమని పేర్కొన్నారు.డా. వెంకటేష్ శ్రీపతి మాట్లాడుతూ, పిత్తాశయానికి దట్టంగా ఉన్న ఒమెంటమ్, పెద్దపేగు అతుకులు శస్త్రచికిత్సను సంక్లిష్టం చేశాయని తెలిపారు. లాపరోస్కోపిక్ పద్ధతిలో శస్త్రచికిత్స నిర్వహించామని, తొలగించిన కణజాల పరీక్షలో అక్యూట్ ఆన్ క్రానిక్ కొలిసిస్టైటిస్ నిర్ధారణైందని వివరించారు. దీర్ఘకాలిక పిత్తాశయ వాపుపై తాజాగా తీవ్రమైన వాపు ఏర్పడిందని, పరీక్షించిన కణజాలంలో క్యాన్సర్ ఆనవాళ్లు కనిపించలేదని పేర్కొన్నారు. డిశ్చార్జ్ సమయంలో మందులతో పాటు రక్తపరీక్షలు, కాలేయం, మూత్రపిండాల పనితీరు నివేదికలతో పునఃపరీక్షకు రావాలని సూచించారు. కడుపునొప్పితో పాటు జ్వరం, చలి, వికారం ఉంటే నిర్లక్ష్యం చేయవద్దని ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర సూచించారు. ముఖ్యంగా ఇతర ఆరోగ్య సమస్యలున్న వృద్ధులు సకాలంలో వైద్యులను సంప్రదించాలని పేర్కొన్నారు.

బీజేపీ గెలిచిందని ఆర్ వోబీపై నిర్లక్ష్యమా

మాధవ్ నగర్ ధర్నాలో -ఇందూర్ బీజేపీ ఆధ్వర్యంలో భిక్షాటన

ఇందూర్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి

ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ధ్వజం

నిజామాబాదు అక్టోబర్ 28 (మీడియా టుడే ప్రతినిధి):

ఉదయం నుండి మాధవ్ నగర్ బైపాస్ వద్ద భారతీయ జనతా పార్టీ ఇందూర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మాధవ్ నగర్ ఆర్ఓబి నిర్మాణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా" నిరసన దీక్ష "నిర్వహించారు.మాధవ్ నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ ఓబీ) నిర్మాణాన్ని పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, నిధుల విడుదలలో జాప్యాన్ని నిరసిస్తూ ఇందూర్ బీజేపీ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు.ఇందూర్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి ఈ సందర్భంగా మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం నిధులు లేవని చెబుతూ, ఆర్ ఓబీ నిర్మాణానికి అవసరమైన నిధులు విడుదల చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ, ప్రజలే భిక్షం వేసిఆర్ ఓబీ నిర్మాణం పూర్తి చేయడానికి సహకరించాలని ఇందూర్ ప్రజలను కోరాము అన్నారు. అవసరమైతే అసెంబ్లీలో ధర్నా చేస్తా.. .ఇందూరులో బీజేపీ గెలిచిందని మాధవ్ నగర్ ఆర్ఓబిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ధ్వజమెత్తారు. నగర శివారులోని మాధవనగర్ ఆర్ వోబీ పనుల జాప్యంపై మంగళవారం మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తాను ఇక్కడికి ఎమ్మెల్యేగా కాదని, మీలో ఒకడిగా మీ బాధను పంచుకోవడానికి వచ్చానన్నారు. ఈ మాధవ్ నగర్ గేటుతో నరకయాతన పడాల్సిన పరిస్థితి నెలకొంది. నిత్యం ఈ రోడ్డు మీదుగా అన్ని రకాల వాహనాలు సుమారు 4 నుంచి 5 వేల వరకు రాకపోకలు కొనసాగిస్తాయన్నారు. అలాగే ప్రతిరోజు 24 గంటల్లో 58 రైళ్ల రాకపోకలు కొనసాగుతాయని పేర్కొన్నారు. దీంతో ప్రతిసారి 15 నుంచి 20 నిమిషాల వరకు గేటు పడటం, భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు.ప్రధానంగా ఈ సమస్యతో స్కూల్ పిల్లలు స్కూల్ కి లేట్... కూలీలు పనికి లేట్..రోగులు హాస్పిటల్ కి లేట్... ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగానికి లేట్... చివరికి శవాలు కూడా స్మశానానికి లేట్ గా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.ఎంపీ ధర్మపురి అరవింద్ ఆర్ వోబీ కొరకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి కేంద్ర నిధులు మంజూరు చేయించారన్నారు. రైల్వే శాఖ తనవంతు పని పూర్తి చేసిందని, మరి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మాధవ్ నగర్ ఆర్ఓబిపై ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిని గత ఏడాది కలిస్తే వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం ఇచ్చినట్లు గుర్తు చేశారు.కానీ ఇప్పటి వరకు ఎందుకు పూర్తి కావడం లేదన్నారు. ఇది నిజామాబాద్ అర్బన్ ప్రజలను అవమానించడమేనని విమర్శించారుఇట్టి దీక్షకు ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ శాసనసభా పక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి , అతిథులుగా ఇందూర్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి , ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ , ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి , పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి , బిజెపి రాష్ట్ర కార్యదర్శి గోపిడి ప్రవంతి రెడ్డి తదితరులు హాజరైనారు



నర్సాపురం గ్రామంలో ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభ

గ్రామసభలో ఏఈఓ పి. సాయి


మీడియా టుడే వలిగొండ అక్టోబర్ :28

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలు ఏఈఓ సాయి మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకురాష్ట్ర ప్రభుత్వం అత్యవసర ప్రత్యామ్నాయ సాగు ప్రణాళికను రూపొందించడం జరిగిందని, ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయని వాతావరణం వేడెక్కడం ద్వారా భూగర్భ జలాలు అడుగంటుపోయే ప్రమాదం ఉందని తద్వారా రైతులందరూ సామూహికంగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టి తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను పండించాలని సూచించడం జరిగింది.వచ్చే సంవత్సరం వానకాలం వరకి ఇదే పరిస్థితి ఉండడం వలన రైతులందరూ ముందు జాగ్రత్తగా నీటిని పొదుపు చేసి వాడుకోవాలని సూచించడం జరిగిందిఒక ఎకరా వరి పండించే నీటితో 3-4 ఎకరాల వరకు ఆరుతడి పంటలను పండించవచ్చని అని వివరించారు.ముఖ్యంగా అధిక నీటితో పండే వరి సాగునీరు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలయిన పెసర, మినుము, నువ్వులు, కుసుమ, రాగి, సజ్జ, కూరగాయలు వంటి తక్కువ కాలంలో చేతికొచ్చే ఆరుతడి పంటలను పండించుకోవచ్చనీ వివరించడం



జరిగింది.అదేవిధంగా ప్రస్తుత పరిస్థితులలో ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టడం ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే ప్రోత్సాహకాల గురించి వివరించడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్ మంజుల ఉప్పలయ్య, ఉప సర్పంచ్ శ్రవణ్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పై బీజేపీ ఎంపీ అర్వింద్ చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం



నిజామాబాదు అక్టోబర్ 28 (మీడియా టుడే ప్రతినిధి): ఈరోజు బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీరసన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ని,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని , ప్రభుత్వ సలహాదారులు ఀ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పై ఎంపీ అరవింద్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున దీన్ని తీవ్రంగా ఖండిస్తునమ్మన్నారు. అదే విధంగా మాధవ్ నగర్ పై ఓవర్ బ్రిడ్జి గురించి పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ , ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి , భూపతి రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి నిధులు విడుదల చేసేవిధంగా కృషి చేసిన వారిపై విమర్శలు చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిధులు విడుదలకు హామీ ఇచ్చారని ఆ విషయం తెల్సుకొని ఈరోజు దాన్ని బీజేపీ ఎంపీ,ఎమ్మెల్యే నిరసన దీక్ష చేయడం ప్రజలను తప్పుబాటపట్టిస్తునారని,గతంలో కూడా ఎంపీ అర్వింద్ ఇలాగే రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నామ్ చేసే ప్రయత్నం చేసి విఫలమయరన్నారు.ఎంపీగా 7సంవత్సరాలనుండి ఈ జిల్లాకు ఎం అభివృద్ధి చేసారాని ఈ ధర్నాలు చేస్తున్నారని, యువకులకు, నిరుద్యోగులకు ఎన్ని ఉద్యోగాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందో తెలపాలని, ఎంపీగా జిల్లాకు ఎం న్యాయం చేయలేదని విమర్శలు చేసారు.గత ప్రభుత్వం చేసిన అప్పులను కడుతు మేము చెప్పిన వాగ్దానాలను నెరవేరస్తుంటే ఇలా విమర్శలు చేయడం సరికాదన్నారు.బీజేపీ మరియు బీ ఆర్ స్ పార్టీలు గతంలో చెట్టపట్టలు వేసుకుని లక్షల కోట్లు అప్పులు చేసిన మీరు ఈరోజు మా పార్టీని, ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదని, ఎంపీగా జిల్లాను స్మార్ట్ సిటిగా తేలేని మీరు ఎంపీగా విఫలం చెందారని, రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్న విషయం తెలుసుకొని ఈరోజు దొంగ నీరసన కార్యక్రమం చేసి మేమే ఈ నిధులను తీసుకొచ్చం అని విదంగా ప్రయత్నం చేస్తున్నారని దీన్ని జిల్లా ప్రజలు గమనిస్తునరన్నారు.బీజేపీ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మీరు ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో తెలపాలని, నల్ల ధనాన్ని తెచ్చి ప్రతి పేద కుటుంబానికి 15లక్షల రూపాయలను ఇస్తాన్న కేంద్ర ప్రభుత్వం ఏ ఒక్క కుటుంబానికి ఐనా ఇచ్చారా అని ప్రశ్నించారు.నీకు దమ్ముంటే ఎంపీగా మీ కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి జిల్లాకు పరిశ్రమలు తెప్పించి నిరుద్యోగులకు ఉద్యోగాలు కలిపించాలనీ సూచించారు. ఈరోజు నిర్వహించిన ధర్నాలో ఎక్కడ కూడా సామాన్య ప్రజలు పాల్గొనలేదని కేవలం వాళ్ళ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాత్రమే పాల్గొన్నారని విమర్శలు చేసారు.ఇన్ని రోజులు చేయని నిరసన దీక్ష ఇప్పుడే సడెన్‌గా ఎందుకు ధర్మపురి అరవింద్?– బొబ్బిలిరామకృష్ణ సంక్రాంతికి గంగిరెద్దుల వారు ఇంటికి వచ్చి చప్పుడు చేసిన విధంగా ఏదో ఒక చప్పుడు చేయడం అరవిందుకు అలవాటయింది అని, స్కూల్ పిల్లలను బలవంతంగా ధర్నాలో కూర్చోబెట్టి వారి సమయాన్ని చదువును మీ స్వార్థాల కోసం వృధా చేశారు అని అన్నారు. స్కూల్ యాజమాన్యాన్ని బెదిరించి విద్యార్థులను ధర్నాలో కూర్చోబెట్టారు, కోట్ల రూపాయల ధాన్యం కుంభకోణం చేసిన వ్యాపారులు తప్ప మీకు మద్దతు తెలుపుతూ ఎటువంటి వాణిజ్య స్వచంద సంస్థలు గాని రాలేదు అన్నారు. మొన్ననే పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులను ముఖ్యమంత్రి దగ్గరికి తీసుకువెళ్లి నిజామాబాద్ జిల్లాకు అభివృద్ధి కొరకు నిధులు మంజూరు విషయంలో చర్చించడం జరిగిందని, తొందరలోనే నిజామాబాదులో అభివృద్ధి పనులు జరుగుతాయని గ్రహించిన అరవింద్ ధర్నా చేయడం ద్వారా అవి తానే చేయించానని గొప్పలు చెప్పుకోవడానికి చేస్తున్న నాటకమే ఈ ధర్నా అని, దీని అందరూ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దాన్పాల్ సూర్యనారాయణ ఇటీవల మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ తో అభివృద్ధి విషయంలో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎన్నికల వరకే రాజకీయాలు అని ఎన్నికల తర్వాత అభివృద్ధిలో కలిసే పని చేస్తామని తెలియజేశారని కానీ అరవింద్ కు భయపడి అరవింద్ తో కలిసి ధర్నాలో కూర్చోవడం సూర్యనారాయణ సిగ్గుపడాలని అన్నారు. నిజామాబాద్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే హర్షం వ్యక్తం చేయాలి కానీ వాటికి అడ్డుపడే విధంగా ధర్నాలు చేయడం సిగ్గుచేటని, అరవింద్ కేంద్రం నుండి నిధులు తీసుకువస్తే స్వాగతిస్తామని అంతేకానీ ఇలా రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుగా వస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్రానికి ప్రజలకు ఏ విధంగా అభివృద్ధి చేయాలో తెలుసు అని అరవింద్ గతంలో కాంగ్రెస్ లోనే ఉన్నాడని కాంగ్రెస్ చేసే అభివృద్ధి గురించి అరవింద్ కు తెలుసు అని గుర్తు చేశారు. ఇటీవల మున్సిపల్ కార్యాలయంలో నిధులు విడుదల చేయడం లేదని ధర్నా చేశారని అంతకుముందే కౌన్సిల్లో ప్రతి డివిజన్ కు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం అని తేడా లేకుండా డివిజన్ అభివృద్ధి పనుల కొరకు నిధులు విడుదల చేయడం జరిగిందని, ఆ నిధులతో జరిగే అభివృద్ధి పనులకే శంకుస్థాపన చేయడానికి ఎంపీ అరవింద్, కొబ్బరి కాయలు కొట్టడానికి ధన్పాల్ సూర్యనారాయణ వెళ్తున్న విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. దన్పాల్ సూర్యనారాయణకు ఎమ్మెల్యేగా రాష్ట్ర ప్రభుత్వం ఎంత వాటా ఇవ్వాలి అభివృద్ధి కొరకు ఇస్తుంది అని సిగ్గు లేకుండా ధన్పాల్ సూర్యనారాయణ ధర్నాలో పాల్గొంటున్నాడని అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని అంతేకానీ స్కూల్ పిల్లలతో ధర్నాలు చేయడం సరైనది కాదు అని, కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి అని ఈ విషయం అరవిందుకు కూడా తెలుసు అని, ధర్నాల ద్వారా సానుభూతి వస్తుందను కుంటున్నాడు కానీ రాబోయే రోజుల్లో అరవింద్ ను నిజామాబాద్ నుండి తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.

రైతుల భూ సమస్యల పరిష్కారానికి రీ సర్వేపై అవగాహన అవసరం

భూ హక్కుల పరిరక్షణకు రీ సర్వే ప్రక్రియలో రైతుల భాగస్వామ్యం కీలకం

వెన్నేపల్లి గ్రామ సర్పంచ్ మునిపాల రవి సునీత

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 28

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని వెన్నేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ మునిపాల రవి సునీత అధ్యక్షతన భూభారతి రీ సర్వేపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, భూమి ప్రతి రైతుకు ఎంతో విలువైన ఆస్తి అని, భూమికి సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉండటం భవిష్యత్తులో వివాదాలు తలెత్తకుండా ఉండేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. భూభారతి రీ సర్వే ప్రక్రియపై రైతులు పూర్తి అవగాహన పెంచుకోవాలని, తమ భూములకు సంబంధించిన వివరాలు, రికార్డులను పరిశీలించుకోవాలని సూచించారు. సర్వే ప్రక్రియలో రైతులకు ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని తెలిపారు. అధికారులు అందిస్తున్న సూచనలు, సలహాలను పాటిస్తూ రీ సర్వే ప్రక్రియలో రైతులందరూ చురుకుగా భాగస్వాములు కావాలని కోరారు. భూములకు సంబంధించిన విషయాల్లో నిర్లక్ష్యం చేయకుండా, తమ హక్కులకు సంబంధించిన రికార్డులపై స్పష్టత పొందేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కరీంనగర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ. కిషన్ రావు, డి ఐ ఓ ఎస్, గణపతి, డీఐ గాజుల రత్నం, పి. లక్ష్మణ్ నాయబ్ తహశీల్దార్, మండల ఆర్. ఐ.



వినోద్ కుమార్, సర్వేయర్ మనోజ్, గ్రామ ఉపసర్పంచ్ వినయ్ కుమార్ జీపీఓ స్వప్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు రైతులకు భూభారతి రీ సర్వే ప్రక్రియపై అవగాహన కల్పించి, భూ రికార్డులకు సంబంధించిన అంశాలను వివరించారు.

తెలంగాణ మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ ఆధ్వర్యంలో డీఈఓకు వినతి




మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 28): తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర పిలుపులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీకృత భవనంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ కి నాగర్ కర్నూల్ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారుడిమాండ్స్ 1, జిల్లావ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న జూన్ జూలై ఆగస్టు పెండింగ్ వంట బిల్లులను విడుదల చేయాలని , 2, ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు అందించే అల్పాహార మధ్యాహ్న భోజన కార్మికులకే అప్పగించాలని , 3, సెంట్రలైజ్ కిచెన్ విధానం పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని , 4, కాంగ్రెస్కు అధికారం వచ్చిన తర్వాత వంట కార్మికులకు 10000 ఇస్తానన్న హామీని అమలు చేయాలని , 5, కోడిగుడ్లను, గ్యాస్, నిత్యవసర వస్తువులను ప్రభుత్వమే సరఫరా చేయాలని, 6, వంట కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు తక్షణమే ఇవ్వాలని , 7, గతంలో అల్పాహారం చేసిన బిల్లులు, పారి తోషిక బకాయిలను వెంటనే చెల్లించాలని , 8, వంట కార్మికులకు ప్రమాద బీమా పథకం అమలు చేయాలని ,9, వంట కార్మికులకు రాజకీయ మరి ఇతర కారణాల చేత తొలగించరాదని , 10, ప్రతి విద్యార్థికి మిస్ చార్జీలు, రూ,25/లు చెల్లించి మధ్యాహ్నం భోజన కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాగర్కర్నూల్ అధ్యక్ష కార్యదర్శులు బిజ్జ,శ్రీనివాసులు, మారేడు శివశంకర్, మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు గడ్డి, కొప్పుల లక్ష్మి, పుట్ట పార్వతమ్మ, ఆకుమని భీమమ్మ, ఆకున మౌని తిరుపతయ్య, పి జగన్, వి మధు తదితర మధ్యాహ్నం భోజన కార్మికులు పాల్గొన్నారు.

సోలార్ ప్యానెల్ల ఏర్పాటులో కొండారెడ్డిపల్లి ఆదర్శం

ప్రతి ఇంటికీ సౌర విద్యుత్ సదుపాయం కల్పించి 100 శాతం సోలార్ గ్రామంగా తీర్చిదిద్దాలి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 28): నాగర్‌కర్నూల్ జిల్లాలోని బల్మూర్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్‌గా అభివృద్ధి చేస్తూ, ప్రతి ఇంటికీ సోలార్ ప్యానెళ్ల ద్వారా సౌర విద్యుత్ సదుపాయం కల్పించేందుకు చేపడుతున్న చర్యలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పేర్కొన్నారు. కొండారెడ్డిపల్లిని 100 శాతం సోలార్ గ్రామంగా తీర్చిదిద్దడం ద్వారా సంప్రదాయ విద్యుత్‌పై ఆధారపడటాన్ని తగ్గించడంతోపాటు, పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుం దని అన్నారు.బుధవారం నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు, అంగన్‌వాడీ కేంద్రం, గృహాలపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెళ్లు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆయా పనుల పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలేపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను పరిశీలించారు.కొండారెడ్డిపల్లి గ్రామంలో గృహాలపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెళ్లను పరిశీలించిన కలెక్టర్, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇప్పటివరకు సుమారు 101 ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. తెలంగాణ రెడ్కో భాగస్వామ్యంతో గ్రామంలోని ప్రతి ఇంటికీ సౌర విద్యుత్ సదుపాయం కల్పించేందుకు చర్యలు చేపట్టడం పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన ఇళ్లపై కూడా సోలార్ ప్యానెళ్ల ఏర్పాటును వేగవంతం చేసి, గ్రామాన్ని పూర్తిస్థాయి సోలార్ గ్రామంగా అభివృద్ధి చేయాలని సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న ఇళ్లకు సైతం త్వరితగతిన సోలార్ కనెక్షన్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎల్లమ్మ, పార్వతమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పరిశీలించారు. నిర్మాణ పనుల ప్రస్తుత స్థితి, ఇప్పటివరకు లబ్ధిదారులకు అందిన బిల్లులు, పెండింగ్‌లో ఉన్న బిల్లుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు రూ. 3.40 లక్షల మేర బిల్లులు అందాయని, మరో బిల్లు పెండింగ్‌లో ఉందని అధికారులు వివరించారు. పెండింగ్ బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, కేంద్రం నిర్వహణ, పిల్లల సంరక్షణకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడంతోపాటు, వారి ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పిల్లల పోషకాహార స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, వారికి అవసరమైన సేవలు సక్రమంగా అందేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులతో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆప్యాయంగా ముచ్చటించారు. వారి పేర్లను అడిగి తెలుసుకుంటూ, వారితో కొద్దిసేపు సరదాగా గడిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు మెరుగైన వాతావరణం కల్పిస్తూ, వారి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.గ్రామంలో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పరిశీలించారు. ఇప్పటివరకు సుమారు 70 శాతం పనులు పూర్తయ్యాయని, మరో రెండు నెలల్లో భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, పనుల్లో జాప్యం జరగకుండా నిర్దేశిత గడువులోగా భవనాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకితీ సుకురావాలని



ఆదేశించారు.గ్రామ పంచాయతీ భవనం పూర్తయితే స్థానిక ప్రజలకు అవసరమైన పరిపాలనా సేవలు మరింత సులభంగా అందించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్ణీత సమయంలో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

భూ రీ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి:-

అనంతరం బల్మూర్ మండలం పోలేపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూముల వివరాల సేకరణ, సర్వే ప్రక్రియ, భూ రికార్డుల నమోదు తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూ రీ సర్వేను డిజిటల్ విధానంలో వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు .క్షేత్రస్థాయిలో భూముల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డుల్లో ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని, భూ వివరాల నమోదు విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తూ, సర్వే ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట బల్మూర్ మండల తహశీల్దార్ , ఎంపీడీవో, వ్యవసాయ శాఖ, పశువైద్య శాఖ, విద్యాశాఖలకు చెందిన సంబంధిత అధికారులు, టీజీ రెడ్కో అధికారులు, గ్రామ సర్పంచ్ రాధాకృష్ణ, గ్రామ ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు భిక్ష వడ్డించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

మంత్రి పొంగులేటి జన్మదినం సందర్భంగా సత్తుపల్లిలో అన్నదాన కార్యక్రమం

మీడియా టుడే/ సత్తుపల్లి – అక్టోబర్ 28



రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ భక్తి, సేవాభావంతో అయ్యప్ప స్వాములకు భిక్ష అందించారు. సత్తుపల్లి పట్టణంలోని హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రెహానా కమల్ పాషా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ స్వయంగా పాల్గొని అయ్యప్ప స్వాములకు భిక్ష వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయురారోగ్యాలతో, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిస్తూ ప్రజలకు నిరంతరం సేవలందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

సింగోటం--గోపాలదిన్నె లింక్ కెనాల్ పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యం

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 28):



సింగోటం, గోపాలదిన్నె, లింక్ కెనాల్ పనులను వల్లభాపురం గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా కెనాల్ పనుల పురోగతిని పరిశీలించి సాగునీటి ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించిన్నారు. లింక్ కెనాల్ పనులు పూర్తయితే మూడు మండలాల పరిసర ప్రాంతాల రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని వ్యవసాయ రంగానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా కెనాల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు రైతుల సంక్షేమం సాగునీటి సౌకర్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రాజెక్టు పనులు సకాలంలో పూర్తయ్యేలా సంబంధిత ప్రాజెక్టు మేనేజర్ ప్రసాద్ గారికి సూచించారు.ప్రకృతిలో ఏర్పడిన ఎలినినో ప్రభావం వల్ల వర్షాలు లేక కరువు ఏర్పడుతే ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరవుగా మాట్లాడుతున్నారో వారికి ఏపాటి జ్ఞానం అర్థమవుతున్నదని,ప్రకృతి వైపరీత్యాల వల్ల కరువు సంభవించినప్పుడు ప్రజలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఒక్క మాజీ ప్రజాప్రతినిదిగా చెప్పాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు అనడం ఆయన గారి అవివేకం అని గతంలో కరోన కాలంలో అప్పుడు తమరే అధికారంలో ఉన్నారంటే తమరు తెచ్చినట్టా కరోనాను గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెబ్బేటి రామచంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ ఇటిక్యాల కృష్ణప్రసాద్ యాదవ్, మండల సీనియర్ నాయకులు జంగయ్య, బిచుపల్లి యాదవ్, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు పెబ్బేటి తేజా రెడ్డి, కొప్పునూర్ సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న, పాసుల భరతు,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు యూనిఫారాలు, విధి నిర్వహణ సామగ్రి పంపిణీ

- భద్రతా విధుల్లో అప్రమత్తత, క్రమశిక్షణ పాటించాలి: ఎస్ఓ టు జీఎం వెంకట రామారావు.


మణుగూరు ,అక్టోబర్ 28(మీడియా టుడే):



సింగరేణి సంస్థకు చెందిన గనులు, కార్యాలయాలు, పారిశ్రామిక ప్రాంగణాల భద్రతలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పాత్ర కీలకమని ఏరియా ఎస్ఓ టు జీఎం డి. వెంకట రామారావు అన్నారు. బుధవారం మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ ప్రాంగణంలో 170 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు యూనిఫారాలు, విధి నిర్వహణకు అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ఆస్తుల పరిరక్షణ, అనధికార వ్యక్తుల ప్రవేశ నియంత్రణ, విధి నిర్వహణలో అప్రమత్తతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి గార్డు సమయపాలన పాటిస్తూ, క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. యూనిఫారం కేవలం దుస్తులు మాత్రమే కాదని, క్రమశిక్షణకు, విధి పట్ల నిబద్ధతకు ప్రతీక అని పేర్కొన్నారు. శ్రీ సాయిరాం సెక్యూరిటీ సర్వీసెస్ ద్వారా ఒక్కొక్కరికి ఒక జత ఖాకీ యూనిఫారం, డీఎంఎస్ షూస్, సాక్సులు, క్యాప్, లాఠీ, లాన్యార్డ్, విజిల్, గుర్తింపు కార్డులు, స్టేషనరీ పుస్తకాలు అందించారు. అదనంగా ఆసుపత్రిలో వైద్య చికిత్స సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. గనులు, కార్యాలయాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు సంస్థ ఆస్తుల భద్రతకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేష్, ఏరియా ఇంజినీర్ వి. మదన్ నాయక్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ నాగేశ్వరరావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ విజయేందర్, సెక్యూరిటీ కాంట్రాక్టర్ మురారి గౌడ్, సూపర్వైజర్లు రామ అవతార్, డి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కరువు సహాయం రాష్ట్ర ప్రభుత్వం చేయాలని బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి తాసిల్దార్ కి వినతి పత్రం

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 28



సైదాపూర్ మండల కేంద్రంలోని కరువు మండలముగా ఎందుకు ప్రకటించలేదని బిఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు. దారుణమైన విషయం ఏమిటంటే, ఇంతటి పెను విపత్తులతో రైతులను ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం చేతులు వెత్తేసింది. పంట నష్టపోయిన బాధిత రైతులకు తమ సొంత ఖజానానే నుంచి పైసా సహాయం చేసే ఆలోచన లేదని తేల్చి చెప్పేసింది. ఆ భారాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టేసింది. జాతీయ విపత్తుల నిధి నుంచి పైసలు పంపిస్తే.. ఆ నిధుల అందించిన నెల రోజులలోపు రైతులకు పంట నష్టపరిహారం పంపించుతామని లిఖితపూర్వకంగా ఉత్తర్వులు పేర్కొన్నది. కేంద్రం పైసలు విడుదల చేస్తేనే తమ రైతులకు ఇస్తామని, లేదంటే రాష్ట్ర ప్రభుత్వం రూపాయిలు కూడా తమ ఖజానా నుంచి ఇవ్వబోదని తేల్చి చెప్పేసింది. అసెంబ్లీలో ఒక తీర్మానం ఆమోదించి కేంద్రం వెంటనే రూ. 20వేల కోట్లు రూపాయల ప్రత్యక కరువు సహాయ ప్యాకేజీని ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నట్టు పేర్కొంది. దానితో పాటు గ్రామీణ ఉపాధి హామీ పథకం 50 రోజుల అదనపు పది దినాల ఖర్చును పూర్తిగా కేంద్రమే భరించాలని ఆనందంగా 1500 మెగావాట్ల విద్యుత్ ఇవ్వాలని, రాష్ట్ర రుణ పరిస్థితిని 3 శాతం నుంచి 3.5 పెంచాలని కోరుతూ కరువుతో అల్లాడుతున్న రైతులపై తక్షణమే ఉప శమానం కలిగించాలని ప్రభుత్వం, ఇలా నిబంధనలు, తీర్మానాలు అంటూ నేర్పాలని ఇతరులపై నెట్టేసి కాలం గడపాలని చూడడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రుణాల రికవరీ పై తక్షణమే నిలిపి వేసి, రుణాలను షెడ్యూలు చేయించాలని బాధ్యత ప్రభుత్వం పై ఉంటుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం జిల్లా కలెక్టర్లు బ్యాంకులతో మాట్లాడాలం టు మోకుబడి ఆదేశాలు ఇచ్చి వదిలేసింది. తప్ప బలవంతపు వసూలు అడ్డుకోవాలని ఎలాంటి కఠినమైన చర్యలు ఉత్తర్వులు జారీ చేయలేదు. మండలంలోని తీవ్రమైన కరువు తండ విరుస్తున్నదని ప్రకటించింది. స్వయంగా ప్రాతినిధ్యం సైదాపూర్ మండల కేంద్రంలోని అన్నదాతకు నిరాశ మిగిలింది. పాలకుల నిర్లక్ష్యంతో ప్రాజెక్టుల నుంచి చుక్క నీరు లేక వాడలు ముఖం చాటేసింది. వరి పంటలు పత్తి వేసిన ముందు మండిపోయే నేల పాలయింది. భూగర్భ జల లు పాతాళానికి పడిపోయాయి. బోర్లు సైతం ఎండిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. తాగునీరు, మూగజీవులకు గాసం కూడా దొరకని దుస్థితి నెలకొంది. ఇలాగా పోతేనే సగానికి పైగా మండలాల్లో తీవ్ర కరువు బారినపడి, విలవిలలాడు తున్నాయి. ఎల్ నీనో, కరువు పరిస్థితి పై నేడు అఖిలపక్షం రాష్ట్రంలో ఎల్ నీనో, ప్రభావం లోటు వాతావరణం కరువు పరిస్థితి పై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వాతావరణ పరిస్థితులు లోటు వర్షపాతం నేపథ్యంలో ప్రజలు, రైతులపై పడే ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం చర్చిస్తున్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిహెచ్ రాజేశ్వర్ రెడ్డి. పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్ మాజీ అధ్యక్షులు ఎస్ రాజయ్య మాజీ వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి సర్పంచులు అఖిల ప్రకాష్ రెడ్డి మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ సభ్యులు టిఆర్ఎస్ యువ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

భైంసా సమగ్రాభివృద్ధికి మాస్టర్ ప్లాన్

2040 అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన -జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా: మీడియా టుడే
అక్టోబర్ 28, 2026

భైంసా పట్టణ సమగ్రాభివృద్ధికి మాస్టర్ ప్లాన్ కీలకంగా దోహద పడుతుం దని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. పట్టణంలో పెరుగుతున్న జనాభా, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక వసతులు కల్పించే ందుకు మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు.బుధవారం భైంసా పురపాలక కార్యాలయంలో మాస్టర్ ప్లాన్ అమలుపై రెండో కన్సల్టేటివ్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మాస్టర్ ప్లాన్‌పై సంబంధిత స్టేక్‌హోల్డర్లతో ఇప్పటికే కలెక్టరేట్‌లో తొలి కన్సల్టేటివ్ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుత ముసాయిదా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు, ప్రజాప్రతినిధులకు, సంబంధిత వర్గాలకు ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.తాజా గణాంకాల ప్రకారం భైంసా పట్టణ జనాభా సుమారు 60 వేల వరకు ఉందని, భవిష్యత్‌లో జనాభా మరింత పెరిగే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా పట్టణ ప్రణాళిక ఉండాల్సిన అవసరం ఉందన్నారు. 2040 నాటికి పట్టణ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రహదారులు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, మైదానాలు, పార్కులు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌లో ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.అందరి సహకారం, సూచనలతో భైంసా మాస్టర్ ప్లాన్‌ను అమలు చేసి పట్టణ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేద్దామని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మాస్టర్ ప్లాన్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా రూపొందించాలని సూచించారు. ముసాయిదా మాస్టర్ ప్లాన్‌పై ఎవరికైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పారిశ్రామిక, వాణిజ్య, నివాస ప్రాంతాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణ మౌలిక వసతుల మెరుగుదలకు మాస్టర్ ప్లాన్ ఎంతో కీలకమని పేర్కొన్నారు.కన్సల్టేటివ్ వర్క్‌షాప్‌లో డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఏడీ అశ్విని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముసాయిదా మాస్టర్ ప్లాన్‌ను వివరించారు. పారిశ్రామిక, వాణిజ్య, నివాస జోన్లకు సంబంధించిన పటాలను, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలను సమగ్రంగా వివరించారు. ముసాయిదా మాస్టర్ ప్లాన్‌పై పలువురు వ్యక్తం చేసిన సందేహాలను ఆమె నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, వైస్ చైర్మన్ కుతిజా సిద్దికీ, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ సాయి కిరణ్, మున్సిపల్ కమిషనర్ సంతోష్ కుమార్, కౌన్సిల్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకల్లో సత్తుపల్లిలో 73వ రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

మీడియా టుడే / సత్తుపల్లి -అక్టోబర్ 28,

గౌరవ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సత్తుపల్లి పట్టణంలోని రాణీ సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న 73వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ పోటీలను సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ బుధవారం కేక్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.అక్టోబర్ 28, 29, 30 తేదీల్లో మూడు రోజులపాటు జరగనున్న ఈ రాష్ట్రస్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి ఆయన ఆయురారోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీలను సత్తుపల్లిలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పోటీల నిర్వహణకు చేసిన ఏర్పాట్లు, క్రీడాకారిణులకు కల్పించిన వసతి సౌకర్యాలు బాగున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక పోటీల ద్వారా సత్తుపల్లి ఖ్యాతి రాష్ట్రవ్యాప్తంగా మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.మహిళా క్రీడాకారిణులకు ప్రోత్సాహం అందించడం, వారి ప్రతిభను వెలికితీయడం, క్రీడారంగంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశాలు కల్పించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారిణులందరూ తమ ప్రతిభను చాటుకుని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ క్రీడా పోటీల నిర్వహణకు కృషి చేసిన మువ్వా విజయబాబు ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కటికాల క్రిస్టఫర్ బాబు (స్టేట్ వైస్ ప్రెసిడెంట్, ఖమ్మం జిల్లా సెక్రటరీ), కె. స్వాతిముత్యం (స్టేట్ జాయింట్ సెక్రటరీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రటరీ), చి. సుధాకర్ (ఖమ్మం జిల్లా జాయింట్ సెక్రటరీ), సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ ఎం.డి. రహీన కమల్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత,



సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం పార్టీ పోరాట ఫలితంగా అచ్చంపేట మండలాని కరువు మండలంగా గుర్తింపు పై హర్షం

అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధం సైదులు.

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 28):

అచ్చంపేట మండలాన్ని కరువు మండలంగా గుర్తించాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాలు, రైతుల పక్షాన చేసిన ఆందోళనల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం అచ్చంపేట మండలాన్ని కరువు మండలంగా గుర్తించడం పట్ల సీపీఎం పార్టీ అచ్చంపేట మండల కమిటీ హర్షం వ్యక్తం చేస్తోంది.అచ్చంపేట మండలంలోని రైతులు వర్షాభావ పరిస్థితుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలు సాగు చేసిన రైతులు పెట్టుబడులు కూడా తిరిగి రాని పరిస్థితుల్లో ఆర్థికంగా నష్టపోతున్నారని సీపీఎం పార్టీ పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. రైతుల సమస్యలను పరిష్కరించాలని, అచ్చంపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు న్యాయం చేయాలని పార్టీ నిరంతరం పోరాటం చేసిందని.సీపీఎం పార్టీ పోరాటాల ఫలితంగా అచ్చంపేట మండలాన్ని కరువు మండలంగా గుర్తించడం రైతులకు ఊరటనిచ్చే పరిణామం. ప్రభుత్వం కరువు నిబంధనల ప్రకారం అర్హులైన రైతులందరికీ నష్టపరిహారం అందించాలని, పంట రుణాల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన సహాయ సహకారాలు



అందించాలని ఈ సందర్భంగా సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తోందని .అచ్చంపేట మండల రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, మండలాన్ని కరువు మండలంగా గుర్తించే ప్రక్రియలో సహకరించిన స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ కి సీపీఎం పార్టీ అచ్చంపేట మండల కమిటీ తరఫున వర్ధం సైదులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రైతులకు న్యాయం జరిగే వరకు, వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయం అందే వరకు సీపీఎం పార్టీ రైతుల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

ఎల్ నినో వల్ల సంభవించే కరువు పరిస్థితులు, వర్షపాత లోటు తీవ్రమైన వేడిని దీటుగా ఎదుర్కోవడానికి ప్రభుత్వం, రైతాంగం సిద్ధంగా ఉండాలి

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 28):

ఎల్ ని ఓ వల్ల సంభవించే కరువు పరిస్థితులు మరియు వర్షపాతం లోటు తీవ్రమైన వేడిని దీటుగా ఎదుర్కోవడానికి ప్రభుత్వం రైతాంగం సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధికారులను ఆదేశించారు బుధవారం పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ లో టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూఅచ్చంపేట మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం లో పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు.ఎల్ నివో ప్రభావంతో ఎండల తీవ్రత నీటి ఎద్దడి పెరిగే అవకాశం ఉన్నది కాబట్టి ప్రజలందరూ కూడా ప్రకృతి వైపరీత్యాన్ని గమనించి విద్యుత్తును తాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు.అదికారులు కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొని సమస్యలను అధిగమించాలని ఈ సందర్భంగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామ సర్పంచులుపాల్గొన్నారు.

మృతి చెందిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 28):

ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం మధ్యాహ్నం అచ్చంపేట మండల పరిధి లోని ఆదిపూర్ చౌరస్తాలో రోడ్డు ప్రమాదంలో నడిం పల్లి గ్రామానికి చెందిన మల్లేష్ దశరథం హఠాత్తుగా మృతి చెందాడు. బుధవారం ఉదయం మాజీ ఎంపీపీ రామనాథం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ప్రభుత్వ దశరథం మృతదేహాన్ని సందర్శించి మరణించిన మల్లేష్ దశరథం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి ఏ సాయం కావాలన్నా ప్రభుత్వ తరపున ఆర్థిక సహాయం అందిస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం

జాయింట్ సెక్రటరీగా సాగర్ల శివరావు

చిలుకూరు,అక్టోబర్ 28 (మీడియా టుడే):

రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీగా చిలుకూరు మండలం అర్లేగూడెం గ్రామ రేషన్ డిలర్ సాగర్ల శివరావు నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు నాయకోటి రాజు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ప్రకటించిన నూతన కార్యవర్గంలో శివరావుకు ఈ బాధ్యతలు అప్పగించారు.శివరావు నియామకం పట్ల చిలుకూరు మండల రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షుడు కనుమర్లపూడి శ్రీనివాసరావు, కార్యదర్శి ఖాజా మొయినుద్దీన్, కోదాడ ఐఎంజీ ప్రెసిడెంట్ ఆంజనేయులు, మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, మండల ట్రెజరర్ నాగేశ్వరరావు,రెమిడాల ఆనందరావు, తిపిరిశెట్టి దశరథ, గూగులోతు నాగేశ్వరరావు, గజ్జి వెంకటేశ్వర్లు, నక్క నాగరాజు, శ్రీను, వెంకయ్య.వై.సత్యం, వేమూరి పద్మావతి కృష్ణయ్య తదితరులు శివరావుకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రస్థాయి కార్యవర్గంలో బాధ్యతలు చేపట్టిన శివరావు రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీకి సాగర్ల శివరావు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యం

మహిళా భవనం, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన.



జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే అక్టోబర్ 28:

కొడకండ్ల మండలం రేగుల గ్రామంలో మహిళా భవనం, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొని పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, మహిళా భవనం ద్వారా మహిళా సంఘాల సమావేశాలు, ఇతర కార్యక్రమాల నిర్వహణకు సౌకర్యం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

కేక్ కటింగ్, ప్రత్యేక పూజలు.. బాలవెలుగు పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం



మణుగూరు ,అక్టోబర్ 28(మీడియా టుడే):

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్లూరి బ్రహ్మన్న ఆదేశాల మేరకు బ్రహ్మయ్య క్యాంపు కార్యాలయంలో ఆయన అనుచరులు ఘనంగా నిర్వహించారు.తొలుత కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.అనంతరం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయన ఆయురారోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాలవెలుగు పాఠశాలలో విద్యార్థులకు అన్నదాన చేశారు.జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం సంతోషకరమని, ప్రజా సేవలో మంత్రి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో పుచ్చకాయల శంకర్, కేవీ రావు, సాయి, వెంకటేష్, సూరరాజు, సుధాకర్, వెంకట్, శ్రీనివాస్, ఆర్.కె. రాము, ప్రసాద్, రాజశేఖర్, సాయి రామారావు, హైమద్, ఉడతాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 22న ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహ ఆవిష్కరణ.



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 28):

ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న విగ్రహ ఆవిష్కరణ నవంబర్ 22 తారీకు న ఆవిష్కరించడం జరుగుతుందని బుధవారం రామ్ రహీం ఆటో యూనియన్ అధ్యక్షుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు కరపత్రం విడుదల చేశారు. అనంతరం రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ మాట్లాడుతూ కళాకారుడు సామాజికవేత్త, దేశానికి వెలుగు నింపిన మహనీయులు పెద్దలు గౌరవనీయులు కీర్తిశేషులు గద్దర్ అన్న గారిని స్మరించుకోవడం జరుగుతుందని అచ్చంపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ దగ్గర గద్దర్ అన్న విగ్రహ ఆవిష్కరణ చేస్తున్నందుకు ఎంతో సంతోషకరంగా ఉందని, గద్దర్ అన్న విగ్ర ఆవిష్కరణ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ జరగడం చాలా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ డ్రైవర్ల అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అషూ, యూనియన్ ఉపాధ్యక్షులు వెంకటేష్, యూనియన్ పెద్దలు శ్రీనివాసచారి, మల్లేష్,అఖిల్, నరేందర్, షబ్బీర్,అశోక్, మరియు విగ్రహ కమిటీ పెద్దలు జక్కగోపాల్, పాండు, మురళి మోహన్, నాగేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురం, పాలేనారం గ్రామాల్లో ఎమ్మెల్సీ ఓటరు నమోదు



చిలుకూరు అక్టోబర్28 (మీడియా టుడే): ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా నారాయణపురం, పాలేనారం గ్రామాల్లో బుధవారం ఓటరు నమోదు ప్రక్రియ నిర్వహించారు. కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు అక్కినపల్లి జానకి రామాచారి కార్యక్రమానికి హాజరై అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదు చేయించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే జాన్మియా, గ్రామ పార్టీ అధ్యక్షుడు సోమగాని రాజశేఖర్, పోలేబోయిన లక్ష్మీనారాయణ, గంద్ర సు??ధాకర్, దేశబోయిన సైదులు, కొండ నందు తదితరులు పాల్గొన్నారు. అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

ఉమ్మడి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడం హర్షణీయం

అమ్రాబాద్ మండల మార్కెట్ చైర్మన్ సత్యనారాయణ



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 28):

ఉమ్మడి అమ్రాబాద్ మండలాన్ని కరువు మండలం గా ప్రకటించడం హర్షనీయమని అమ్రాబాద్ మార్కెట్ చైర్మన్ జూలూరు సత్యనారాయణ తమ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ డాక్టర్ మల్లు రవి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడం హర్షణీయమన్నారు.కరువు పరిస్థితుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ప్రభుత్వ నిర్ణయం ఊరటనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులకు అవసరమైన ప్రభుత్వ సహాయాన్ని అందించి, వారి ఆర్థిక ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఉమ్మడి మండల రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కరువు మండలంగా ప్రకటించేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయానికి హార్మోనియం,తబలా విరాళం



కుల్కచర్ల,(మీడియా టుడే) అక్టోబర్ 28: మండల పరిధిలోని

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు సంగీత వాయిద్యాలను విరాళంగా అందజేశారు. కుల్కచర్ల వాస్తవ్యులు పోతగల్ల నాగలక్ష్మి--సత్తయ్య మరియు అంజిలమ్మ దంపతులు స్వామివారి సన్నిధిలో జరిగే భజనలు, పూజా కార్యక్రమాల నిమిత్తం ఒక హార్మోనియం, తబలా జత, తాళాలను కానుకగా సమర్పించారు.?ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, ధర్మకర్తలు ఘనంగా శాలువాలతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. దైవ కార్యాలకు ముందుకు వచ్చి విరాళాలు అందించడం అభినందనీయమని ఆలయ నిర్వాహకులు కొనియాడారు.?ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కె. నర్సింలు, సిహెచ్. ఆంజనేయులు, కొత్త లక్ష్మి, కె. నర్సింలు, ఎం.ప్రభాకర్, ఆలయ ప్రధాన అర్చకులు దశరథం, పాండుశర్మలతో పాటు గ్రామ ప్రముఖులు పొట్టి రాములు, మంగలి సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పంచాయతీ అవార్డుకు సీతంపేట బంజారా పంచాయతీ నామినేషన్

- క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో కేంద్ర బృందం పరిశీలన..

భద్రాద్రి కొత్తగూడెం ,అక్టోబర్ 28 (మీడియా టుడే):



జాతీయ పంచాయతీ అవార్డుకు సుజాతనగర్ మండలంలోని సీతంపేట బంజారా గ్రామ పంచాయతీ నామినేట్ కావడంతో కేంద్ర బృందం బుధవారం గ్రామాన్ని సందర్శించింది. క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీ విభాగంలో భాగంగా పారిశుద్ధ్యం, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి పంచాయతీ చేపట్టిన కార్యక్రమాలను పరిశీలించింది.కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి పినాకి తహబిల్దార్, సాశీజ్రూ= కన్సల్టెంట్ సత్యజిత్ పాత్రో గ్రామంలో పర్యటించి, మొక్కల పెంపకం, పారిశుద్ధ్య నిర్వహణ తదితర కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. గ్రామస్థులతో మాట్లాడి ఆయా కార్యక్రమాల అమలు, వాటి ప్రభావం గురించి వివరాలు తెలుసుకున్నారు. 2023--24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా పంచాయతీ అధికారి బి. అనూష, కొత్తగూడెం డివిజనల్ పంచాయతీ అధికారి కె. ప్రభాకర్, ఎంపీడీవో బి. భారతి, ఎంపీవో జె.ఎల్.జి. గాంధీ, సర్పంచ్ గూగులోత్ జానకిరామ్, పంచాయతీ కార్యదర్శి అజ్మీర నరసింహారావు, ఇతర పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం



ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే అక్టోబర్ 28:

కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రజలకు స్థానికంగానే వైద్య సేవలు అందడంతో పాటు, అత్యవసర సమయాల్లో సకాలంలో చికిత్స పొందేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే అక్టోబర్ 28:

కొడకండ్ల మండల పరిధి లోని లక్ష్మక్కపల్లి గ్రామంలో మహిళా భవన నిర్మాణానికి నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొని భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మహిళలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం, మహిళా సంఘాల కార్యకలాపాలకు అనువైన వసతులు అందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న భూ రీ-సర్వే జోరు

-ఎర్రవల్లి,శివారు వెంకటాపూర్ గ్రామాలలో హద్దుల గుర్తింపు

మర్కుక్అక్టోబర్ 28 మీడియా టూ డే



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి,శివారు వెంకటాపూర్ గ్రామాలలో బుధవారం భూ రీ సర్వే ప్రక్రియ కొనసాగింది.రెండు గ్రామాల్లో భూముల సరిహద్దులను గుర్తించేందుకు సర్వే బృందాలు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేపట్టాయి.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ-భారతి కార్యక్రమంలో భాగంగా భూసర్వే నిర్వహిస్తున్నారు.బుధవారం ఎర్రవల్లి గ్రామ రెవెన్యూ హద్దులు 3.5 కిలోమీటర్ల మేర సర్వే పూర్తి చేసి,అలాగే శివారు వెంకటాపూర్ గ్రామ హద్దులు 3 కిలోమీటర్ల మేర సర్వే పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,సర్వే సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా పసుపు రంగు దినోత్సవ వేడుకలు

మంథని, అక్టోబర్ 28 (మీడియా టుడే):



విద్యార్థుల్లో రంగుల పట్ల అవగాహన కల్పించేందుకు వారిలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు బుధవారం మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి ప్రభుత్వ పాఠశాలలో పసుపు రంగు దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పసుపు రంగు దుస్తులు ధరించి, పసుపు రంగుకు సంబంధించిన పండ్లు, కూరగాయలు, ఇతర వస్తువులను ప్రదర్శించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప రెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు పుస్తకాల ద్వారా నేర్పించడంతో పాటు, ఇలాంటి ఆచరణాత్మక కార్యక్రమాల ద్వారా బోధిస్తే విషయాలను సులభంగా అర్థం చేసుకుంటారని తెలిపారు. రంగుల గుర్తింపు, వాటి ప్రాధాన్యతను తెలుసుకోవడంతో పాటు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెరుగుతాయని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్ట్రక్టర్ ఏ. సౌజ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శ

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే అక్టోబర్ 28:



కొడకండ్ల మండలపరిధి లోని మొండ్రాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మచ్చ మల్లేష్ ఇటీవల మృతి చెందడంతో, బుధవారం రోజు పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మచ్చ మల్లేష్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అదే గ్రామానికి చెందిన వీఆర్ఏ ఐలబోయిన రాజు ఇటీవల మృతి చెందడంతో, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెండు కుటుంబాల సభ్యులకు ధైర్యం చెబుతూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, స్థానిక గ్రామ సర్పంచ్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్ వైద్యురాలిగా చరిత్ర సృష్టించిన - డాక్టర్ కొయ్యల రూత్ జాన్‌పాల్

డాక్టర్ జాన్‌పాల్ ను సత్కరించిన హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ వి. సజ్జనార్ ఐపీఎస్

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్, 28



ఎమర్జెన్సీ మెడిసిన్‌లో ఎండీ పూర్తిచేసి, దేశంలోనే ఈ ఘనత సాధించిన మొట్టమొదటి ట్రాన్స్ మహిళగా నిలిచిన డాక్టర్ కొయ్యల రూత్ జాన్ పాల్ గారి సంకల్పాన్ని అభినందిస్తూ, వారిని సత్కరించిన హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ వి. సజ్జనార్ ఐపీఎస్.ఒకప్పుడు వ్యవసాయ కూలీగా పనిచేస్తూ ఎన్నో కష్టాలు, వివక్షను ఎదుర్కొన్నప్పటికీ... పట్టుదలతో చదువుకుని, న్యాయపోరాటం చేసి పీజీ పూర్తిచేసిన ఆమె జీవన ప్రయాణం ప్రశంసనీయం.ప్రస్తుతం సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రి అత్యవసర విభాగంలో సేవలందిస్తూ ఎందరో రోగుల ప్రాణాలు కాపాడుతున్నారు. అన్ని అవరోధాలనూ అధిగమించి నిలిచిన ఈ తొలి ట్రాన్స్ వైద్యురాలి అకుంఠిత దీక్ష సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకం. డాక్టర్ రూత్ గారి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని, తన లక్ష్యాలను చేరుకోవాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను అని సజ్జనార్ అన్నారు.ఈ ప్రయాణంలో డాక్టర్ రూత్ గారికి వెన్నుదన్నుగా నిలిచి సహకరించిన ముకుంద మాల గారికి, వైజయంతి వసంత గారికి, రచన ముద్రబోయిన గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

హుజూర్ నగర్ క్యాంప్ పాఠశాలను సందర్శించిన ప్యానెల్ తనిఖీ బృందం



సూర్యాపేట / హుజూర్ నగర్, అక్టోబర్ 28. మీడియా టుడే:

హుజూర్ నగర్ పట్టణ క్యాంప్ పాఠశాలను ఈరోజు ప్యానెల్ తనిఖీ బృందం సందర్శించింది. ఈ తనిఖీల్లో భాగంగా బృందం సభ్యులు పాఠశాలలోని విద్యా ప్రమాణాలు, బోధనా పద్ధతులు మరియు మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదులు, ల్యాబ్స్, గ్రంథాలయం మరియు విద్యార్థులకు అందుతున్న వసతులను అధికారులు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా ముచ్చటించి, వారి విద్యా నైపుణ్యాలను మరియు పాఠ్యాంశాలపై వారికున్న అవగాహనను పరీక్షించారు. పాఠశాల రికార్డులను, రిజిస్టర్లను కూడా బృందం సభ్యులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తనిఖీ బృందం అధికారులు మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యాబోధన సాగుతున్న తీరు, విద్యార్థుల క్రమశిక్షణ మరియు ఉపాధ్యాయుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించడానికి మరియు వసతుల మెరుగుదలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, సిబ్బందికి పలు సూచనలు చేసినారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ కె మహబూబ్ జానీ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పందిరి నర్సిరెడ్డి, వేముల సైధులు, బురా వెంకటేశ్వర్లు ,షేక్ జాఫర్, మండవ ఉపేందర్, షేక్ అజాం బాబా, ఎం జానకి రామ్, ఎం సైదులు, జి ఆనంద్ భాస్కర్ ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులతో తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క టెలికాన్ఫరెన్స్ సమావేశం

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 28

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అధ్యక్షతన, స్పెషల్ చీఫ్ సెక్రటరీ, పంచాయతీరాజ్ కమిషనర్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, కూలీల సమీకరణ, నీటి సంరక్షణ కార్యక్రమాలు మరియు ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుంచి మండల స్థాయి అధికారులు, ఉపాధి హామీ పథకం (జు+ూ) బృంద సభ్యులు, గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా కింది అంశాలపై సమీక్ష నిర్వహించారు. లేబర్ మొబిలైజేషన్ (కూలీల సమీకరణ): ఉపాధి హామీ పనులకు కూలీలను సమీకరించి, పనులను వేగవంతం చేయడం. జలసిరి పనులు. జలసిరి పథకం కింద చేపట్టిన పనుల పురోగతిని సమీక్షించి, పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయడం.సోక్ పిట్స్ నిర్మాణం: మురుగునీటి నిర్వహణతో పాటు భూగర్భ జలాల సంరక్షణకు సోక్ పిట్స్ నిర్మాణాన్ని ప్రోత్సహించడం.బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు: భూగర్భ జలమట్టం పెంపు కోసం బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడం.ఫామ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు): వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం, వ్యవసాయ అవసరాలకు నీటి లభ్యతను మెరుగుపరచడం కోసం వ్యవసాయ కుంటల నిర్మాణంపై సమీక్షించడం.అలాగే, ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు, కూలీలు మరియు గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను ఉన్నతాధికారులు వివరించారు. ముఖ్యంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం, తగినంత నీరు తాగడం, వడదెబ్బ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండడం వంటి సూచనలు చేశారు. ఉపాధి హామీ పనులు నిర్వహించే ప్రదేశాల్లో కూలీలకు తాగునీరు, నీడ వంటి కనీస సదుపాయాలు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలతో పనులు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా నీటి వనరులను సంరక్షిస్తూ, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వలిగొండ మండల పంచాయతీ అధికారి వై. ప్రేమలత, అసిస్టెంట్ ఇంజనీర్ (పంచాయతీరాజ్) జి. సందీప్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి, పశువైద్యాధికారి అనిల్ రెడ్డి, ూజుజు (xదీ) నాగరాజు, ూూూ పరశురాములు, జుజ విక్రమ్, ఉపాధి హామీ పథకం (జు+ూ) బృంద సభ్యులు, గ్రామ పంచాయతీ సర్పంచులు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు, నీటి సంరక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మరియు ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం, భద్రతకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులు సూచించారు.



శనగపాటిఅమ్మానాన్నఫౌండేషన్

ఆధ్వర్యంలోజర్నలిస్టులకు ప్రతిభా పురస్కారం - నెల నెలాకవిసమ్మేళనం,నెలకో పాఠశాల సందర్శన

-- విద్యార్థుల ప్రతిభాపాటవాలకు బహుమతులు -సమకాలీన అంశాలపై చర్చా వేదికల నిర్వహణ

-- సీనియర్ జర్నలిస్ట్, శనగపాటి అమ్మా నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులుశనగపాటి మురళీకృష్ణ



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి

శనగపాటి అమ్మా నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టుల ప్రతిభను ప్రోత్సాహమంది ంచేందుకుపే టేటానగదుపు రస్కారాలు అందించనున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సీనియర్ జర్నలిస్టు శనగపాటి మురళీకృష్ణ పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఫౌండేషన్ కార్యక్రమాలను వివరించారు. 'ఎల్‌నినో – పేదల జీవనంపై ప్రభావం' అనే అంశంపై ఈ ఏడాది అక్టోబర్ 30 నుండి నవంబర్ 30 వరకు రాసిన కథనాలను డిశెంబర్ 10వ తేదీలోగా తమ ఫౌండేషన్ చిరునామాకు పంపించాలని సూచించారు. ప్రింట్ మీడియా జర్నలిస్టులు పేపర్ క్లిప్పింగ్‌తో పాటు ఆ రోజు పత్రికను కథనంతో జత చేసి పంపించాలని సూచించారు. అలాగే డిజిటల్ మీడియా విలేకర్లు కథనంతో పాటు వెబ్ సైట్ లింక్‌ను పంపించాలన్నారు. అవార్డుకు పంపేవారు హామీ పత్రం, పాస్‌పోటో, చిరుమాను జత చేసి పంపించాలన్నారు. పోటీకి వచ్చిన కథనాలను సీనియర్ జర్నలిస్టులు నామా పురుషోత్తం, కనకం సైదులు ఆధ్వర్యంలో కమిటీ పరిశీలించి ఎంపిక చేస్తుందని తెలిపారు. అవార్డుల ఎంపికలో కమిటీదే తుది నిర్ణయమని, దీనిపై ఎలాంటి ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావు లేదని పేర్కొన్నారు. ఎంపిక చేసిన జర్నలిస్టులకు 2028 జనవరిలో అవార్డులను అందచేస్తామన్నారు. ప్రింట్ మీడియా జర్నలిస్టుకు 5000 నగదు బహుమతి, డిజిటల్ మీడియాకు 3000 నగదు బహుమ తితో పాటు మెమెంటో, ప్రశంసాపత్రం అందచేసి సన్మానించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టు మిత్రులు ఈ పురస్కారానికి తమ కథనాలను టి మీడియా కార్యాలయం, ఆర్టీసీ డిపో వెనుక, మామిళ్ళగూడెం అనే చిరునామాకు పంపించాలని కోరారు. పూర్తి వివరాలకు 98666 45218, 8919710365 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

నెలకో కవి సమ్మేళనం నిర్వహణ

ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక, సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. నెలకో కవి సమ్మేళనం నిర్వహించి వర్ధమాన కవులను ప్రోత్సహిస్తామన్నారు. ప్రతి నెలా ఏదైనా ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందచేస్తామన్నారు. అలాగే సమకాలీన అంశాలపై చర్చా వేదికలు, సెమినార్లు, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఫౌండేషన్ కార్యక్రమాలను అందరూ ప్రోత్సహించి సహకరించాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో జర్నలిస్టుల అవార్డు కమిటీ కన్వీనర్, సీనియర్ జర్నలిస్టు నామా పురుషోత్తం, ఫౌండేషన్ సభ్యులు జి.రామారావు పాల్గొన్నారు.

మైనారిటీ మహిళల స్వయం ఉపాధికి ప్రోత్సాహం

కుట్టు మిషన్లు పంపిణీ చేసిన --ఎమ్మెల్యే యశస్విని రెడ్డి-మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వశక్తితో నిలబడాలి


జనగామ జిల్లా పాలకుర్తినియోజకవర్గం
మీడియాటుడే అక్టోబర్ 28:

మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెంది, తమ కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మైనారిటీ మహిళలకు అండగా నిలిచారు. బుధవారం రోజు పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మైనారిటీ లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించడం ద్వారా కుటుంబ అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషించగలరని పేర్కొన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, వారి నైపుణ్యాలను ప్రోత్సహించడం ద్వారా వారు తమ కాళ్లపై తాము నిలబడేలా చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు.కుట్టు మిషన్లు మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంలో ఎంతగానో ఉపయోగపడతాయని, కుట్టుపని నేర్చుకున్న మహిళలు ఇంటి వద్దనే పని చేసుకుంటూ ఆదాయం సంపాదించవచ్చని అన్నారు. కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే ఆర్థికంగా ఎదిగేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. కష్టపడే తత్వం, పట్టుదల, నైపుణ్యంతో మహిళలు తమ జీవితాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు.మహిళలు ఇతరులపై ఆధారపడకుండా స్వయంగా ఆదాయం సంపాదించుకునే స్థాయికి ఎదగాలని, తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. చిన్న తరహా స్వయం ఉపాధి కార్యక్రమాలు మహిళల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడంతో పాటు కుటుంబాలకు ఆర్థిక భరోసాను అందిస్తాయని తెలిపారు.మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇవ్వడం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉపాధి అవకాశాలను అందించడం ద్వారా సమాజంలో సమాన అభివృద్ధికి బాటలు వేయవచ్చని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా మైనారిటీ మహిళలు అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.మహిళలు ఆర్థికంగా బలోపేతం అయినప్పుడే కుటుంబాలు మరింత అభివృద్ధి చెందుతాయని, మహిళల ఆత్మవిశ్వాసం పెరిగినప్పుడు సమాజం కూడా ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళల సంక్షేమం, అభ్యున్నతి, స్వయం ఉపాధి కల్పనకు సంబంధించిన కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యమైనవని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కుట్టు మిషన్లు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. తమకు అందించిన ఈ సహకారం ఉపాధి పొందేందుకు, కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడేందుకు ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



రైల్వే జీఎం కార్యాలయం ఎదుట కాంగ్రెస్ మెరుపు ధర్నా

ఢిల్లీ నిరసనకు ప్రత్యేక రైళ్లుకేటాయించకపోవడంపై ఆగ్రహం కాంగ్రెస్ నేతల అరెస్ట్



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 28

హైదరాబాద్,ఢిల్లీలోనవంబర్ 1న నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక రైళ్లు కేటాయించాలని కోరినా దక్షిణ మధ్య రైల్వే నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో కాంగ్రెస్ నాయకులు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట మెరుపు ధర్నా నిర్వహించారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్ద ధర్నా కొనసాగించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.ఆందోళన చేస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ సహా పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు.నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లేందుకు వీలుగా హైదరాబాద్ నుంచి ఢిల్లీకి ప్రత్యేక రైళు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు రైల్వే శాఖను కోరారు. అయితే ప్రత్యేక రైళ్ల కేటాయింపు విషయంలో అనుకూల స్పందన రాకపోవడంతో రైల్వే జీఎం కార్యాలయం ఎదుటనిరసనతెలిపారు.ఈ ధర్నాలో టీపీసీసీఅధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, శ్రీ గణేశ్, ఎంపీ రఘురామ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు మోత రోహిత్, దీపక్ జాన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్పొరేషన్ చైర్మన్లుపాల్గొన్నారు.ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఢిల్లీలో జరిగే పార్టీ నిరసన కార్యక్రమానికి రైళ్లు కేటాయించకుండా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.రైల్వే స్టేషన్ వద్ద కూడా కాంగ్రెస్ నాయకులు మెరుపు ధర్నా కొనసాగించడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, శ్రీ గణేశ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

వల్యా నాయక్ కుటుంబ సభ్యులకు పరామర్శ

ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..



జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే అక్టోబర్ 28: కొడకండ్ల మండలం కడగుట్ల తండాకు చెందిన వల్యా నాయక్ ఇటీవల మృతి చెందడంతో, పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, వారి కష్టసమయంలో అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలి

మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, అక్టోబర్ 28, మీడియా టుడే ప్రతినిధి కూకట్ పల్లి నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ మేరకు బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనూచౌదరిని కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ పరిధిలో సొంత ఇళ్లు లేక ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూకట్‌పల్లి నియోజకవర్గంలో సుమారు 25 వేల మంది నిరుపేదలు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుని ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి ఇళ్లు కేటాయించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంకా అందుబాటులో ఉన్న 39 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో అర్హులైన నిరుపేదలకు ప్రాధాన్యత కల్పించి, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు న్యాయం జరిగేలా అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు.

త్రిపురారం ప్రభుత్వ భవనాల దుస్థితిపై విచారణ జరిపించాలి

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చీఫ్‌కు బీజేపీ వినతి



త్రిపురారం అక్టోబర్ 28 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో) నల్గొండ జిల్లా తనిఖీ పర్యటనకు వచ్చిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చీఫ్ షమీమ్ అక్తర్‌ను బీజేపీ త్రిపురారం మండల అధ్యక్షుడు రేమడాల రమేష్ కలిసి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ), బాలికల వసతి గృహ భవనాల దుస్థితిని వివరించారు.నిర్మించిన 20 ఏళ్లు కూడా పూర్తికాకముందే భవనాల పైకప్పు పెచ్చులూడి, స్లాబ్ దెబ్బతింటుండటంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. నాణ్యతా లోపాలకు బాధ్యులైన కాంట్రాక్టర్లు, పర్యవేక్షణ అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు భవనాలను పునర్నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై విచారణ చేపడతానని కమిషన్ చీఫ్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రి ఎంతో కీలకమని, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో పేద, ధనిక అనే తేడా లేకుండా అందరూ ప్రభుత్వ ఆసుపత్రులపైనే ఆధారపడతారని రమేష్ పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఆసుపత్రి భవనాన్ని పటిష్ఠంగా నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేకల మధు, ఉద్దండు రామకృష్ణ పాల్గొన్నారు.

ఉప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలి

- జిల్లా కలెక్టర్ మను చౌదరిని కోరిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- స్థానిక విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యం



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 28: ఉప్పల్ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఐఏఎస్‌ను కోరారు. ఈ మేరకు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించి, కళాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఉప్పల్ నియోజకవర్గంలోని విద్యార్థులకు ఉన్నత విద్యను మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానికంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అందుబాటులో ఉంటే విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లే ఇబ్బందులు తగ్గడంతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని వివరించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించి కేటాయించడంతో పాటు, కళాశాల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కళాశాల అందుబాటులోకి వస్తే ఉప్పల్‌తో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు మెరుగుపడనున్నాయి.

బాలల సైబర్ భద్రతపై న్యాయ అవగాహన సదస్సు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 28:రామన్నపేట ,ప్రతినిధి గౌరవ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డి ఎల్ ఎస్ ఏ), మండల న్యాయ సేవాధికార సంస్థ (ఎం ఎన్ ఎస్ ఏ) ఆదేశాల మేరకు, సురక్షిత్ బచ్‌పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా "సురక్షిత్ క్లిక్ -- సురక్షిత్ బచ్‌పన్"అనే అంశంపై రామన్నపేటలోని డాన్ బాస్కో హై హైస్కూల్‌లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కమ్-జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ శ్రీమతి.వి.రత్న కుమారి పాల్గొని సుమారు 400 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇంటర్నెట్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ భద్రత,సోషల్ మీడియా ద్వారా ఎదురయ్యే ప్రమాదాలు, సైబర్ వేధింపులు, ఆన్‌లైన్ మోసాలు, వ్యక్తిగత సమాచార పరిరక్షణ,బాలల హక్కులు తదితర అంశాలను వివరించారు. అపరిచిత వ్యక్తులతో ఆన్‌లైన్‌లో సంభాషించకూడదని, వ్యక్తిగత వివరాలు, ఫొటోలు,పాస్‌వర్డ్‌లు ఇతరులతో పంచుకోకూడదని సూచించారు.అలాగే ఆన్‌లైన్‌లో అనుచిత సందేశాలు,బెదిరింపులు లేదా వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని, అవసరమైనప్పుడు పోలీసులను లేదా సంబంధిత అధికారులను సంప్రదించి న్యాయ సహాయం పొందాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ అడ్వకేట్ కునూరు శ్రీనివాస్,పారా లీగల్ వాలంటీర్ కె.యాదయ్య,అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుడు కె. శ్రీశైలం,పాఠశాల ప్రిన్సిపాల్ చిట్టిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్‌నినో సవాళ్లను అధిగమించేలా గ్రామాలను సన్నద్ధం చేయాలి

ఉపాధి పనులతో జల సంరక్షణ.. గ్రామీణ కూలీలకు స్థానికంగానే ఉపాధి

పశువుల దాహార్తి తీర్చేందుకు ప్రతి పంచాయతీలో నీటి తొట్టెల నిర్మాణం

గ్రామాభివృద్ధి పనుల్లో అలసత్వాన్ని సహించేది లేదు -రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా అక్టోబర్28(మీడియా టుడే) ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే నీటి ఎద్దడి, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు గ్రామాలను ముందస్తుగా సన్నద్ధం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులను నీటి సంరక్షణతో అనుసంధానించి, గ్రామీణ కూలీలకు స్థానికంగానే ఉపాధి కల్పించాలని సూచించారు.బుధవారం హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్ సెర్ప్ కార్యాలయం నుంచి స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, సెర్ప్ కమిషనర్ దివ్య దేవరాజన్‌లతో కలిసి మంత్రి సీతక్క రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, జిల్లా, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధి హామీ పనులు, నీటి సంరక్షణ, గ్రామాభివృద్ధి పనులు, మహిళా సంఘ భవనాల నిర్మాణ పురోగతిపై సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు సంబంధిత శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులు చేపట్టి, పనులు కోరిన కూలీలకు ఉపాధి కల్పించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 12,516 గ్రామ పంచాయతీల్లో పనులు ప్రారంభమయ్యాయని, మిగిలిన 244 గ్రామ పంచాయతీల్లోనూ వెంటనే ప్రారంభించాలని సూచించారు. అక్టోబర్ 27న రాష్ట్రవ్యాప్తంగా 3,97,788 మంది కూలీలు ఉపాధి పనులకు హాజరయ్యారని, కూలీల భాగస్వామ్యాన్ని మరింత పెంచాలన్నారు. ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్‌ను నియమించి పనులను సమర్థవంతంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీచార్జ్ పనులు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే పనులను విస్తృతంగా చేపట్టాలన్నారు. నీటి వృథాను అరికట్టేందుకు సర్పంచులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామీణ ప్రజలకు భరోసా కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రూపొందించిన 'జలసిరి' వీడియోను మంత్రి ఆవిష్కరించారు. పశువులకు మేత, తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. వీబీగ్రామ్ జి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో పశువుల నీటి తొట్టెల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఒక్కో తొట్టె అంచనా వ్యయం రూ. 24 వేలు కాగా, పశువులు తిరిగే ప్రాంతాల్లో, గ్రామంలోని అందరికీ అందుబాటులో ఉండే సామూహిక స్థలాలను గుర్తించాలన్నారు. ట్యాప్ కనెక్షన్‌కు సమీపంలో నిర్మాణానికి అనువైన స్థలాల వివరాలను పంచాయతీ కార్యదర్శులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు తెలియజేయాలని సూచించారు.గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అవసరమైన నిధులను అందుబాటులో ఉంచుతోందని మంత్రి తెలిపారు. ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేసుకొని వర్క్‌షెడ్లు, పశువుల షెడ్లు, కమ్యూనిటీ హాళ్లు తదితర నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఒక్కో గ్రామానికి సుమారు రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు నిధులు సమకూరే అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఉపాధి పనుల బిల్లులు 15 రోజుల్లో వస్తాయని పేర్కొన్నారు.ప్రతి గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండలస్థాయి అధికారులు పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించే సర్పంచులు, అధికారులకు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కూలీలకు ఉపాధి కల్పించాలని మంత్రి ఆదేశించారు. ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు, ప్రజల జీవన విధానానికి అనుగుణంగా పనులను ఎంపిక చేయాలన్నారు. నీటి సంరక్షణ పనులు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణంతోపాటు స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచి వలసలను నివారించాలని సూచించారు.నవంబర్ 19న గ్రామ మహిళా సంఘ భవనాలను ప్రారంభించుకునేలా నిర్మాణ పనులను పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.గ్రామాల అభివృద్ధి పనుల వివరాలను జీపీఎస్ఏపీ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేస్తున్నామని, ఇప్పటికే కోటి 12 లక్షల రికార్డులను పొందుపరిచామని మంత్రి తెలిపారు. గ్రామ పంచాయతీల సమగ్ర సమాచారాన్ని ఉపయోగించుకొని పనుల ప్రణాళిక, అమలు, పర్యవేక్షణను మెరుగుపర్చాలని సూచించారు. మౌలిక వసతులు, నీటి సంరక్షణ, ఉపాధి కల్పన, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యతనిస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తే జాతీయస్థాయి అవార్డులు సాధించవచ్చని పేర్కొన్నారు. అవార్డుల ద్వారా లభించే అదనపు నిధులను గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో పలు జిల్లాల సర్పంచులతో మంత్రి నేరుగా మాట్లాడి, వారి గ్రామాల్లో ఉపాధి పనులు, అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి సాధించిన సర్పంచులను అభినందించారు. వారి పనితీరును ఆదర్శంగా తీసుకొని ఇతర సర్పంచులు కూడా పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గవర్నర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా తిరిగి నియమితులైన దాన కిషోర్‌ను మంత్రి అభినందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ రవీందర్, డీపీఓ వెంకయ్య, డీఈఓ అప్పలనాయుడు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవ రావు, మిషన్ భగీరథ డీఈ సునీత, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కొమురయ్య, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖల ఈఈలు, తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురంలో కోతుల బీభత్సం!

నిద్రిస్తున్న కుటుంబంపై 10 కోతుల దాడి.. 30 ఏళ్ల గుత్తుల విజయకు తీవ్ర గాయాలు

ప్రజల ప్రాణాలు, రైతుల పంటలను కాపాడండి.. ప్రభుత్వానికి గ్రామస్థుల విజ్ఞప్తి



గోపాలపురం, గార్ల మండలం, మహబూబాబాద్ జిల్లా: మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం గోపాలపురం గ్రామంలో కోతుల బెడద తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గ్రామంలో కోతుల గుంపులు విచ్చలవిడిగా సంచరిస్తూ ప్రజలపై దాడులు చేయడమే కాకుండా, పంటలను సైతం నాశనం చేస్తున్నాయి. తాజాగా రాత్రి సుమారు 9 గంటల సమయంలో ఇంటి తలుపు కొద్దిగా తెరిచి ఉండటంతో నిద్రిస్తున్న కుటుంబంపై సుమారు 10 కోతులు ఒక్కసారిగా దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనలో గుత్తుల విజయ (30 సంవత్సరాలు) గాయపడగా, ఆమెను ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.కోతులదాడులతో గ్రామస్థులు భయాందోళనలకు గురవు తున్నారు. ఇంట్లో కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలోనే దాడులు జరుగుతుండటంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మరోవైపు, కోతులు పంట పొలాల్లోకి చొరబడి పంటలను ధ్వంసంచేస్తుండటంతోరైతులుతీవ్రంగా నష్టపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించరా?ప్రజలపై కోతుల దాడులు జరుగుతున్నా, రైతుల పంటలు నాశనమవుతున్నా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సంబంధిత అటవీ శాఖ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి గ్రామంలో పర్యటించి పరిస్థితిని పరిశీలించాలి.కోతులను సురక్షితంగా పట్టుకుని తగిన ఆవాసాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాలి. ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడంతో పాటు రైతుల పంట నష్టాన్ని అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి .మరో ప్రాణానికి ముప్పు వాటిల్లకముందే ప్రభుత్వం మేల్కొనాలి. ప్రజల భద్రతను, రైతుల జీవనాధారాన్ని కాపాడటం అధికారుల బాధ్యత. గోపాలపురం గ్రామంలో కోతుల సమస్యకు తక్షణమే పరిష్కారం చూపాలని, సంబంధిత జిల్లా అధికారులు మరియు అటవీ శాఖ ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.?? ప్రధాన డిమాండ్: గోపాలపురం గ్రామాన్ని కోతుల బెడద నుంచి కాపాడి, ప్రజలకు భద్రత కల్పించాలి.టీవీ రమణ...

రాజ్యాంగ పరిరక్షణ - న్యాయవాదుల పాత్ర అంశంపై సెమినార్

ముఖ్య అతిథులుగా రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్,

రామన్నపేటలో పోస్టర్ ఆవిష్కరణ - మామిడి వెంకట్ రెడ్డి, ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, అక్టోబర్ 28: రామన్నపేట,ప్రతినిధి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) యాదాద్రి భువనగిరి జిల్లా రెండవ మహాసభలను అక్టోబర్ 31వ తేదీ శనివారం ఉదయం 10:30 గంటలకు భువనగిరిలోని న్యూ వివేరా హోటల్‌లో నిర్వహిస్తున్నట్లు ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి తెలిపారు.రామన్నపేటలో మహాసభల పోస్టరు ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ ఈ మహాసభలను జిల్లాలోని న్యాయవాదులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.మహాసభల సందర్భంగా "రాజ్యాంగ పరిరక్షణ -- న్యాయవాదుల పాత్ర" అనే అంశంపై ప్రత్యేక సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్,ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ హాజరై ప్రసంగిస్తారని పేర్కొన్నారు.భారత రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కులు, న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షించడంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించాలని అన్నారు.న్యాయవాదుల వృత్తిపరమైన సమస్యలు, జూనియర్ న్యాయవాదులకు ఉపకార వేతనం,మెడికల్ ఇన్సూరెన్స్,వెల్ఫేర్ ఫండ్ బకాయిల విడుదల, కోర్టులలో మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై మహాసభల్లో సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు.అలాగే గత కాలంలో ఐలు జిల్లా కమిటీ నిర్వహించిన కార్యక్రమాలను సమీక్షించి, న్యాయవాదుల హక్కులు, సంక్షేమం కోసం చేపట్టాల్సిన ఉద్యమాలపై తీర్మానాలు చేయడంతో పాటు నూతన జిల్లా కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లాలోని సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులందరూ ఈ రెండవ జిల్లా మహాసభలకు,రాజ్యాంగ పరిరక్షణ సెమినార్‌కు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.అనంతరం కోర్టు నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య,యాదాసు యాదయ్య,శ్రీకాంత్,గద్దం నరసింహ,పరమేష్ సురేష్ అంతటి స్వామి,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలి

పది వేలు రూపాయలు కట్టినఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

పట్టా పాస్ బుక్ నుంచి వెంచర్ల రిజిస్ట్రేషన్ కొరకు ఎదురు చూస్తున్న ప్రజలు



సూర్యాపేట, అక్టోబర్ 28. మీడియా టుడే: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని పది వేలు రూపాయలు కట్టిన ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వం ఇప్పటికైనా స్పష్టత ఇవ్వాలని తెలంగాణ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, పంతంగి వీరస్వామి గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలొ విలేకరులతో మాట్లాడుతూ. . పాత వెంచర్ల ప్లాట్ల రిజిస్ట్రేషన్ కొరకు ఎదురుచూస్తున్న ప్రజలు ప్రభుత్వం పది వేల రూపాయలు మీ సేవ ద్వారా ఎల్ఆర్ఎస్ కొరకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి కట్టించుకొన్న ప్రభుత్వం నేటికీ దానిపై స్పష్టత ఇవ్వలేదన్నారు. పట్టా పాస్ బుక్ పై ఒక ఎకరం రెండు ఎకరాలు లోపు ఉన్న భూములను నాలా కన్వెన్షన్ మీద ప్లాట్ నెంబర్లు వేసి రిజిస్ట్రేషన్ చేసే విధంగా ప్రభుత్వం నూతన జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. పేదలు వారి కుటుంబ అవసరాల నిమిత్తం, కూతుళ్ళ పెళ్లిళ్ల కోసం ఒక్కొక్క రూపాయి వెనకేసుకొని చిన్నపాటి భూములను కొనుగోలు చేశారన్నారు. అట్టి భూములపై కూడా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసేందుకు వెనకాడితే పేదలు మరింత ఆర్థిక ఇబందిలోకి వెళ్లే ఆస్కారం ఉందన్నారు. ఒక ఎకరం పైబడిన భూములపై నాలా కన్వర్షన్ మీద రిజిస్ట్రేషన్ చేయాలని చెప్పారు. భూముల కొనుగోలుపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి నేడు దీన స్థితికి దిగజారారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయేతర భూమిని తమ అవసరాల కోసం గ్రామపంచాయతీ పట్టా పాస్ బుక్ నుండి లేఔట్లలో ప్లాట్లకు నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దానిని కూడా పునరాలోచించి యజమానులు తమకి అవసరం ఉన్నంత వరకే అమ్ముకునే వెసలుబాటు గతంలో ఉన్నట్లే కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. హైదరాబాదు జిహెచ్ఎంసి పరిధిలో వంద గజాల ప్లాట్ లకు 18 వెడల్పు 20 వెడల్పు ఉన్నటువంటి ప్లాట్లకు పరిమిషన్ ఇవ్వడం లేదు అని ప్రభుత్వం పై మండిపడ్డారు. ప్రభుత్వం వీటిపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే కొందరు ఆత్మహత్య చేసుకునే పరిస్థితుల్లో కూడా ఉన్నారని అన్నారు. సూర్యాపేట జిల్లాలో 14వ వార్డు లొ కృష్ణ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితమే 8 గుంటల స్థలం రిజిస్ట్రేషన్ ఆఫీస్ కోసం ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 142 సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు కేవలం కొన్ని మాత్రమే సొంత భవనాలు ఉన్నాయన్నారు. మిగతావి అద్దె భవనాలకు ఉంటున్నాయి అన్నారు. కావున అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు పక్కా సొంత భవనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నూతన భవనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ధరణి వెబ్సైట్లో పాత డిజిటల్ ను యాప్ తీసేసారు, అలా తీయడం వల్ల రైతులకు పేర్లు ఆన్లైన్లో రావట్లేదు వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి అన్నారు. వెంచర్ల ప్లాట్లను నాలా కన్వెన్షన్ కింద రిజిస్ట్రేషన్ అయ్యేటట్టు దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించి మరో నూతన జీఓని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సూర్యాపేట రియల్ ఎస్టేట్ జిల్లా అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి అమరవాది శ్రావణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అయితగాని మల్లయ్య గౌడ్, వెంకన్న, ఆకుల మారయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి ఖమ్మంపాటి అంజయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి పట్టేటి కిరణ్, రాపర్తి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్ష పోస్ట్‌కార్డుల ఉద్యమం అభినందనీయం

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్



జగిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 28

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ) జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రపతికి లక్ష పోస్ట్‌కార్డులు పంపే ఉద్యమాన్ని కాంగ్రెస్ సేవాదళ్ చేపట్టడం అభినందనీయమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ అన్నారు.హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజి ముకేశ్ కన్నా ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష పోస్ట్‌కార్డుల ఉద్యమాన్ని మిద్దెల జితేందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగానికి విరుద్ధంగా, కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఎస్ఐఆర్ (ꟻ×=) కార్యక్రమం ద్వారా పౌరుల ఓటు హక్కును దూరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ సహకరిస్తున్నారని విమర్శించారు. ఆయనను తక్షణమే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కుల సంరక్షణ కోసం పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ తరపున లక్ష పోస్ట్‌కార్డుల ఉద్యమాన్ని చేపట్టిన రాష్ట్ర కార్యదర్శి బోగోజి ముకేశ్ కన్నాను పార్టీ తరపున అభినందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సేవాదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శకుంతల రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాజిద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సురేందర్, ఫాసియుద్దీన్, పిట్టల బాలరాజు, ఇఫ్తికార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమ సహాయ కేంద్రం



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 28:రామన్నపేట,ప్రతినిధి

నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై కాంగ్రెస్ నాయకులు దృష్టి సారించారు.అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి తరఫున ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని,ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.పట్టభద్రులను కలిసి నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జమీరోద్దీన్, మండల కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్,మహమ్మద్ అక్రమ్,మోటి మహేష్, మహమ్మద్ రిజ్వాన్, డ్రగ్స్‌కు నో చెప్పండి.. సురక్షిత భవిష్యత్తు కోసం పరుగెత్తండి.

ఈ రోజు 29న రామన్నపేటలో 2కే రన్

యువత,విద్యార్థులు, ప్రజలు పాల్గొనాలి: ఎస్ ఐ గోపాతి సతీష్



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 28:
రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ శ్రీ అక్షాంశ్ యాదవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, సీఐ మెలుగు రవి సహకారంతో ఈ నెల 29న రామన్నపేటలో 2కే రన్ నిర్వహించనున్నట్లు ఎస్ ఐ గోపాతి సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 6 గంటలకు రామన్నపేటలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నుంచి రన్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలనే లక్ష్యంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేలా ప్రోత్సహించనున్నట్లు చెప్పారు.మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువత,విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని 2కే రన్‌ను విజయవంతం చేయాలని ఎస్ ఐ గోపాతి సతీష్ పిలుపునిచ్చారు.

జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు మల్లుగారి నిఖిల్ రెడ్డి ఎంపిక



ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 28 :

మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ, తరగతి చదువుతున్న మల్లుగారి నిఖిల్ రెడ్డి సబ్ జూనియర్ విభాగంలో జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల హైదరాబాదులో రాష్ట్ర త్రో బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి 10 రోజులపాటు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లో జరిగిన రాష్ట్రస్థాయి కోచింగ్ క్యాంపులో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనారని అక్టోబర్ 30 నుండి నవంబర్ 1 వరకు పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కోల్కత్తాలో జరిగే జాతీయస్థాయి త్రో పోటీలలో పాల్గొంటున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సాన బాబు తెలిపారు. జాతీయస్థాయికి ఎంపికైన నిఖిల్ రెడ్డి ని స్థానిక సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి, జిల్లా త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి శివరాం– ఎండి. అజీమ్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బట్టు పద్మ శ్రీనివాస్, గ్రామపంచాయతీ పాలకవర్గం, బృందం స్పోర్ట్స్ ఇన్చార్జి కేశవేణి శ్రీనివాస్ సీనియర్ క్రీడాకారులు గ్రామస్తులు అభినందించారు.

పట్టభద్రులు ప్రశ్నించే హక్కును కోల్పోవద్దు

రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు, ఎమ్మెల్సీ ఎన్నికల అచ్చంపేట నియోజకవర్గ ఇంచార్జి సుభద్ర పటేల్




మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధిఅక్టోబర్ 28):

అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని,పట్టభద్రులు ప్రశ్నించే హక్కును కోల్పోవద్దు అని, అర్హులైన ప్రతి ఒక్కరు కూడా ఓటరుగా నమోదు చేసుకోవాలని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు, ఎమ్మెల్సీ ఎన్నికల అచ్చంపేట నియోజకవర్గ ఇంచార్జి శుభప్రద్ పటేల్‌లి అన్నారు. బుధవారం వంగూరు, చారకొండ మండలాలలో గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియపై అవగాహన కార్యక్రమంలో కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఓటరు నమోదు కార్యక్రమం పైన పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా గ్రామ గ్రామాన డిగ్రీ పూర్తి చేసి మూడు సంవత్సరాలు అయినా ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించే బాధ్యత తీసుకొని చేయించాలని తెలిపారు.రేవంత్ రెడ్డి సొంత మండలం కాబట్టి మీరు ఎవరికీ భయపడకుండ పట్టభద్రుల ఓటు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ గెలుపుతో రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ప్రభుత్వం కెసిఆర్ ది అని ఒక సంకేతం పోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్లు జూపల్లి భాస్కర్ రావు, జెల్లా గురవయ్య గౌడ్, నాయకులు గణేష్ రావు, విజేందర్ గౌడ్, సర్సింహ గౌడ్, కోట్ల నరేందర్ రావు, రమేష్ రావు, మందా రాజేందర్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జి పిల్లి బాలరాజు, ప్రస్తుత ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ జిల్లాలో 13 మండలాలు కరువు ప్రభావితం

2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కరువు ప్రభావిత ప్రాంతాలుగా 13 మండలాల గుర్తింపు.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 28):

రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో 365 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించిన ప్రభుత్వం. ఈ మేరకు ఈ నెల 24న జీఓ ఎంఎస్ నం. 03 జారీ చేసిన రెవెన్యూ (విపత్తుల నిర్వహణ) విడుదల చేసింది.నాగర్ కర్నూల్ జిల్లాలో వర్షపాతం లోటు, పంటల సాగు, నేలలో తేమ శాతం, ఉపగ్రహ చిత్రాల ఆధారంగా కరువు తీవ్రత అంచనా వేశారు.కరువు ప్రభావిత మండలాల్లో రైతులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది.రైతులకు రుణ సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కరువు ప్రభావిత మండలాలు: చారకొండ, వెల్దండ, ఊరుకొండ, పెద్దకొత్తపల్లి, వంగూరు, అమరాబాద్, పదర, బల్మూర్, లింగాల, కోడేరు, బిజినపల్లి, కల్వకుర్తి తదితర మండలాలు. ప్రభుత్వం ప్రకటించింది.

డ్రగ్స్ నివారణపై అవగాహన కలిగి ఉండాలి

సంగమిత్ర ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం పాల్గొన్న 200 మంది మహిళలు, యువతులు

పర్వతగిరి అక్టోబర్ 28,
మీడియా టుడే



మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పర్వత గిరిలో సంగమిత్ర ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మామునూరు ఏసీపీ వెంకటేష్, పరతగిరి సీఐ సంతోష్ ఎస్సై రాజకుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ సంఘ్వార్, ఐపీఎస్ హాజరై ప్రసంగించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, యువతపై వాటి ప్రభావం, డ్రగ్స్‌కు దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ముఖ్యంగా మహిళలు, యువతులు డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది మహిళలు, యువతులు పాల్గొన్నారు. సమాజంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

భరత్‌నగర్ కాలనీలో వాటర్ లైన్, రోడ్డు సమస్యలపై ఎమ్మెల్యే ఆగ్రహం

7 నుంచి 10 రోజుల్లో రోడ్డు పనులు పూర్తి చేయాలి -- అధికారులకు మాధవరం కృష్ణారావు ఆదేశం



కూకట్‌పల్లి, అక్టోబర్ 28,(మీడియా టుడే ప్రతినిధి)

కూకట్‌పల్లి నియోజకవర్గం లోని ఫతేనగర్ డివిజన్ (ఓల్డ్) పరిధిలోని భరత్‌నగర్ కాలనీలో గత నెల రోజులుగా కొనసాగుతున్న వాటర్ లైన్ సమస్యతో పాటు అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, రోడ్డు పనులను మరో 7 నుంచి 10 రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.స్థానికుల నుంచి సమస్యలను తెలుసుకునేందుకు భరత్‌నగర్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్‌లతో కలిసి కాలనీలోని పరిస్థితులను పరిశీలించారు. ఈ పర్యటనలో జలమండలి, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు. వాటర్ లైన్ పనుల కోసం రోడ్లను తవ్వి, పనులు పూర్తిస్థాయిలో చేపట్టకపోవడంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా నెల రోజులుగా పనులు పెండింగ్‌లో ఉండటంపై అధికారులను ప్రశ్నిస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలిగేలా పనులను అసంపూర్తిగా వదిలేయడం సరికాదని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడటంతో పాటు, రహదారులపై రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేయాలని సూచించారు. నిర్ణీత గడువులోగా రోడ్డు పనులను పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యత పాటించాలని స్పష్టం చేశారు. మరో 7 నుంచి 10 రోజుల్లో పనులు పూర్తి చేయకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులను హెచ్చరించారు.కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అవసరమైన తాగునీరు, రహదారి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భరత్‌నగర్ కాలనీ వాసులు కృష్ణారెడ్డి, విజయ్ కుమార్, పవన్ రెడ్డి, శాంభశివ రెడ్డి, వీణు, ఉమావతి గౌడ్, శారద, జ్యోతి గౌడ్, హరిత తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తుళ్ళ రవి

నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వర్ధన్నపేట,అక్టోబర్ 28, మీడియా టుడే

వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు తుళ్ల రవికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కీలక బాధ్యతలు అప్పగించారు నూతనంగా నియమితులైన తుళ్ల రవికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హన్మకొండలోని సుబేదారి క్యాంపు కార్యాలయంలో నియామక ఉత్తర్వుల ప్రతిని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని అన్నారు ఎస్సీ విభాగం విస్తరణే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు ఎస్సీ డిపార్ట్‌మెంట్‌ను క్షేత్రస్థాయిలో విస్తరించేందుకు తుళ్ల రవి కృషి చేయాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆకాంక్షించారు. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ఎస్సీ వర్గాల అభ్యున్నతికి పార్టీ చేస్తున్న కృషిని ప్రజలకు వివరించాలని సూచించారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చాలని పిలుపునిచ్చారు.తుళ్ల రవికి రాష్ట్రస్థాయి బాధ్యతలు దక్కడంపై స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, ఐనవోలు మాజీ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, కొత్తపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పోశాల మధుకర్ గౌడ్, ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దీకొండ ఉపేందర్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి యాదగిరి, సర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షుడు దుబ్బ అంజన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దామర ప్రశాంత్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

అమెరికాలో మృతి చెందిన అక్షిత భౌతికకాయానికి సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ నివాళులు


మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి

ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లి గుండెపోటుతో మృతి చెందిన నల్లమల్ల ఆనంద్ కుమార్తె నల్లమల్ల అక్షిత భౌతికకాయం ఈరోజు స్వదేశానికి చేరుకున్న నేపథ్యంలో, ఖమ్మంలోని ఆమె నివాసానికి వెళ్లిన ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ అక్షిత భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.చిన్న వయసులోనే అక్షిత మృతి చెందడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అక్షిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో ఆ కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు ఉచిత సదుపాయం

అర్హులైన పట్టభద్రులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈగ దామోదర్.



వర్ధన్నపేట, అక్టోబర్ 28, మీడియా టుడే

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని అర్హులైన పట్టభద్రుల కోసం స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహిస్తున్నట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈగ దామోదర్ తెలిపారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ నమోదు సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు.ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అర్హత కలిగిన పట్టభద్రులు తమ డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోతో పార్టీ కార్యాలయానికి వచ్చి ఉచితంగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు.వివరాలకు సంప్రదించండి 8179493651 నంబర్‌కు ఫోన్ చేసి నమోదు ప్రక్రియకు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చని ఈగ దామోదర్ వెల్లడించారు.

అటెండర్ కుటుంబానికి ఉపాధ్యాయుల ఆర్థిక సాయం

రూ.17 వేల అందజేత-సారయ్య మృతికి ఉపాధ్యాయుల సంతాపం



పర్వతగిరి అక్టోబర్ 28 మీడియా టుడే

పర్వతగిరి మండల, విద్యా వనరుల కేంద్రంలో మెసెంజర్ (అటెండర్)గా విధులు నిర్వహించిన చందా సారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి ఏనుగల్లు కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అండగా నిలిచారు. వారంతా కలిసి రూ.17 వేల నగదును సేకరించి సారయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా అందజేశారు. సోమవారం సోమారం గ్రామంలో ఏనుగల్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గాయపు లింగారెడ్డి సమక్షంలో సారయ్య కుటుంబ సభ్యులకు నగదును అందజేశారు. అనంతరం సారయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ సారయ్య అకాల మరణం బాధాకరమని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయులంతా కలిసి ఆర్థిక సాయం అందించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చింతనెక్కొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజయ్య, ఏనుగల్లు పాఠశాల ఉపాధ్యాయుడు నరసింహారావు, పీఆర్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాములు, నాగేశ్వర్‌రావు, చింతనెక్కొండ, ఏనుగల్లు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, మల్సూరియా, ఉపాధ్యాయుడు బిక్షపతి, సీఆర్పీ లోకేష్, సీఓ జయరాజ్, ఐఈఆర్పీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సై రాజ్‌కుమార్‌కు శాలువాతో సత్కారం

శుభాకాంక్షలు తెలిపిన నాయకులు.

పర్వతగిరి అక్టోబర్ 28 , మీడియా టుడే



ఇటీవల బదిలీపై వచ్చి పర్వతగిరి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పెగడ రాజ్‌కుమార్‌ను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి, పర్వతగిరి సర్పంచ్ చిదురు శంకర్ పాల్గొన్నారు. అలాగే ఉపసర్పంచ్ అనిత రమేష్, పర్వతగిరి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరెడ్ల సంతోష్, మాజీ ఏసీసీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, పీఏసీఎస్ డైరెక్టర్లు నరెడ్ల సూరయ్య, బొట్ల మహేంద్ర, వార్డు సభ్యులు జనగాం వెంకటేశ్వర్లు, జంగా రజిత గంగాధర్, చిరుకొండ సులోచన వెంకన్న, తుంగ ఈశ్వరమ్మ కొమురయ్య, యూత్ కాంగ్రెస్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్, మాజీ టౌన్ ఉపాధ్యక్షుడు చెనమాల నరసయ్య, నాయకులు అజయ్ రావు, పోకల శంకర్, కొల్లూరు వెంకన్న, జంగ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలియజేశారు.

దివిస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య శిబిరం



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 28:రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట మండలం ఎల్లంకి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలకు దివిస్ లేబరేటరీ అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేట మండలం వెల్లంకి గ్రామ సర్పంచి ఈదం రాధ సూచించారు. వెల్లంకి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో దివిస్ లేబరేటరీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. విద్యార్థులకు దివిస్ సమకూర్చిన రూ 2, 27, 766 విలువగల నోటు పుస్తకాలు,టానీకులు, ఔషధాలను సర్పంచి చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి,మోహన్ రెడ్డి వార్డు సభ్యులు లింగయ్య,గ్రామ పెద్ద ఇదం శ్రీనివాసులు, వైద్యాధికారి నరేష్,దివిస్ ప్రతినిధులు బి.గోపి,జి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో నేల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ -- రైతులకు అవగాహన



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం

బంజేరుపల్లి గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించి, సాగు ఖర్చులను తగ్గించుకుంటూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి వేల్పుల పూజ సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగంపై ఆధారపడటాన్ని తగ్గించి, స్థానికంగా లభించే సహజ వనరులను ఉపయోగించుకోవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, ప్రయోజనాలు మరియు అమలు చేయాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు.ప్రకృతి వ్యవసాయంలో భాగంగా జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం, వేప ఆధారిత కషాయాలు వంటి సహజ ఉత్పాదకాలను పంటల సాగులో అవసరాన్ని బట్టి ఉపయోగించుకోవాలని సూచించారు. పశువుల ఎరువు, పంట అవశేషాలు, పచ్చిరొట్ట ఎరువులు, అంతర పంటలు మరియు పంట మార్పిడి వంటి పద్ధతుల ద్వారా నేలలో సేంద్రియ పదార్థాన్ని పెంపొందించుకోవచ్చని వివరించారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా నేలలో సూక్ష్మజీవుల చైతన్యం పెంపొందించడంతో పాటు, నేలలో తేమను నిలుపుకునే సామర్థ్యాన్ని మెరుగుపరచవచ్చని తెలిపారు. అలాగే, అందుబాటులో ఉన్న స్థానిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.రైతులు తమ పొలాల్లో చిన్న విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రయోగాత్మకంగా ప్రారంభించి, అనుభవం ఆధారంగా విస్తరించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు, రైతులు దీర్ఘకాలికంగా స్థిరమైన వ్యవసాయ పద్ధతుల వైపు అడుగులు వేయాలని వ్యవసాయ శాఖ అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్,చీవీచీఖీ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రశాంత్, గ్రామ సర్పంచ్, రైతులు రిక్కల రాజిరెడ్డి, బాణాల శంకర్ రెడ్డి, నంద రెడ్డి, ఇప్ప నారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శన

జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగసాగర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
మీడియా టుడే అక్టోబర్ 28



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగసాగర్ అన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పౌష్టికాహారం అందించాలిజయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల (ఏఔ"ాూూ (+అతీశ్రీం), దీప్తబజుఖుశ్రీజుఖుశ్రీశ్రీఎ) ను బుధవారం జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగసాగర్ సందర్శించి పాఠశాలలోని విద్యా, వసతి సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు శాతం, తరగతి గదుల నిర్వహణ, బోధనాభ్యసన కార్యక్రమాలపై వివరాలుఅడిగితెలుసుకున్నారు. విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారి చదువుల పురోగతి, సబ్జెక్టులపై అవగాహన, ఎదురవుతున్న సమస్యల గురించి తెలుసుకున్నారు.అనంతరం బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రత, భోజనశాల, వంటగది తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారాన్ని నిర్ణీత మెనూ ప్రకారం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగసాగర్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థినుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,విద్యార్థులు విద్యలో రాణించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా బోధన నిర్వహించాలని తెలిపారు.విద్యార్థినులకు చదువుతో పాటు క్రమశిక్షణ, పరిశుభ్రత, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాల మరియు వసతి గృహంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని, విద్యార్థుల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యం వహించరాదని సంబంధిత సిబ్బందికి సూచించారు.
విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు, వసతి గృహ సిబ్బంది సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగసాగర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కుల్కచర్ల మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా మోత్కూర్ వెంకటేష్ నియామకం



కులకచర్ల(మీడియా టుడే) అక్టోబర్ 28:

మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి (స్పోక్స్ పర్సన్)గా మండల పరిధికి చెందిన మోత్కూర్ వెంకటేష్ నియమితులయ్యారు. పరిగి శాసనసభ్యులు డా క్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారంనాడు ఆయనను ఈ పదవికి ఎంపిక చేశారు.?ఈ సందర్భంగా మోత్కూర్ వెంకటేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి, నియోజకవర్గ, మండల కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యలపై పార్టీ గళాన్ని బలంగా వినిపిస్తానని, పార్టీ బలోపేతానికి కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని స్పష్టం చేశారు. ?వెంకటేష్ నియామకం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ శ్రేణులు మరియు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

అహ్మద్‌గూడలో డ్రైనేజీ సమస్యకు మోక్షం


మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా:
దమ్మాయిగూడ అక్టోబర్ 28



కీసర సర్కిల్ పరిధిలోని అహ్మద్ గూడ గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులకు శ్రీకారం చుట్టారు.బుధవారం ఆనందతీర్థనగర్ కాలనీ,భవానీ శంకర్ నగర్ కాలనీలలో సుమారు రూ.10.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు.ఈ పనుల ద్వారా కాలనీల్లో డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం లభించనుంది.ఈ సందర్భంగా యూజీడీ పనుల ఏర్పాటుకు సహకరించి మల్కాజిగిరి జోనల్ కమిషనర్ కి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పా రామారావుకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పా రామారావు,మాజీ సర్పంచ్ గండి యాదగిరి గౌడ్,సంజీవరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,శ్రవణ్ రెడ్డి,గౌస్,దుర్గాప్రసాద్ గౌడ్,సుమేష్,సమ్మిరెడ్డి,శ్రీలత, బాలమణి,దిలీప్, జగన్ ,కిట్టు,బజరంగ్, జహంగీర్ గోపి,కాలనీ వసూలు,తదితరులు,పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ఉపాధి, నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం

పర్వతగిరి అక్టోబర్ 28,
మీడియా టుడే



ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, అధిక ఉష్ణోగ్రతలు, నీటి ఎద్దడి వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున గ్రామాల్లో ఉపాధి, నీటి సంరక్షణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని మంత్రి సీతక్క సూచించారు. ఈ మేరకు మండల స్థాయి అధికారులు, సర్పంచులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటి నిల్వ, చెరువులు, ఇతర నీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి, గ్రామాభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు.ఫార్మ్ పాండ్లు, నీటి నిల్వ నిర్మాణాలు, భూసార పరిరక్షణ, మొక్కల పెంపకం, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి పనుల ద్వారా సహజ వనరులను సంరక్షించాలని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల్లో దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రతి గ్రామంలో 100 మంది కూలీలకు పనులు కల్పించాలని, అన్ని గ్రామాల్లో పశువుల నీటి తొట్టెలను నిర్మించాలని కోరారు.సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామసభల ద్వారా ప్రజల అవసరాలను గుర్తించాలని, పనుల అమలులో నాణ్యత, పారదర్శకత, నిబంధనలను పాటించాలని మంత్రి సూచించారు. "నీటి సంరక్షణే భవిష్యత్తుకు భరోసా -- గ్రామాభివృద్ధే లక్ష్యం" అనే దృక్పథంతో సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, కమిషనర్ దివ్య పాల్గొన్నారు. పర్వతగిరి ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీవో శేషు, మండల అధికారులు, వివిరంజి సిబ్బంది, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య మెరుగైన వసతులు కల్పించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
మీడియా టుడే అక్టోబర్ 28



విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం గణపురం మండల కేంద్రంలోనిపీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల,కళాశాలలోవిద్యాబోధన తీరు, విద్యార్థుల హాజరు, మౌలికవసతులు ,ప్రయోగశాలల నిర్వహణను పరిశీలించారు.వివిధ తరగతులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి ఉపాధ్యాయుల బోధనా తీరునుఅడిగితెలుసుకున్నారు. సైన్స్, గణితం, సాంఘిక శాస్త్రాలతో పాటు హెల్త్‌కేర్, రిటైల్ ఒకేషనల్ కోర్సుల తరగతులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతంపై ఆరా తీస్తూ, అన్ని తరగతుల్లో వంద శాతం హాజరు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలనిఉపాధ్యాయులను ఆదేశించారు. ముఖ గుర్తింపు హాజరు తప్పని సరి అయన స్పష్టం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, హాస్టల్ వసతులు, ల్యాబ్ సౌకర్యాలను పరిశీలించారు. ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు తదితర విద్యుత్ పరికరాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని, మరమ్మతులు అవసరమైన వాటిని వెంటనే బాగు చేయించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్ వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు, నర్సులు తదితర ఉన్నత స్థాయిలకు చేరుకోవాలనే లక్ష్యంతో క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని విద్యార్థులను ప్రోత్సహించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు సూచించారు.ఈ తనిఖీలో తహసీల్దార్ రాజేశ్వర రావు, ప్రిన్సిపాల్ తిరుపతి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ పిన్నింటి అనిల్ రావును పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



పర్వతగిరి అక్టోబర్ 28 తెలుగు ప్రభ.

కల్లెడ పీఏసీఎస్ చైర్మన్ పిన్నింటి అనిల్ రావు ఇటీవల అనారోగ్య సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. చికిత్స అనంతరం ఇంటికి తిరిగి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు గురువారం పర్వతగిరిలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా అనిల్ రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో మునుపటిలా ఉత్సాహంగా ఉండాలని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి, వరంగల్ డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, ఎల్‌డీఎం కోఆర్డినేటర్ కొందూరు వెంకటరెడ్డి, చౌటపల్లి సొసైటీ చైర్మన్ ఆతి కుమారస్వామి, వర్ధన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోశాల వెంకన్న, వర్ధన్నపేట సొసైటీ చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డి, మాజీ ఇల్లంద మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, పర్వతగిరి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సువార్త, మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు, వడ్లకొండ గ్రామ శాఖ అధ్యక్షుడు డెక్క అనిల్, జిల్లా, మండల నాయకులు, సర్పంచులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆస్పత్రి ఉస్మానియా మెడికల్ కాలేజీ జూనియర్ డాక్టర్ల సమ్మె

బాపట్ల కృష్ణమోహన్,మీడియా టుడే, అక్టోబర్ 28:



హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆస్పత్రి మరియు ఉస్మానియా మెడికల్ కాలేజీ జూని యర్ డాక్టర్లు మౌలిక వసతుల కొరత మరియు పెండింగ్ స్టైపెండ్ల సమస్యలపై అక్టోబర్ 27, 2026 నుండి తమ సమ్మెను తిరిగి ప్రారంభించారు .అక్టోబర్ 12-13 తేదీల్లో జరిగిన మొదటి విడత సమ్మె సమయంలో సమస్యలను 10 రోజుల్లో పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా, వాటిని నెరవేర్చకపోవడంతో డాక్టర్లు మళ్లీ ఆందోళనకు దిగారు.ఆస్పత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, మందులు మరియు సరైన సౌకర్యాలు లేకపోవడం.నెలవారీ స్టైపెండ్లు సకాలంలో విడుదల కాకపోవడం, ఫైనాన్స్ విభాగంలో బిల్లులు పెండింగ్‌లో పడటం.డిమాండ్లు :(1): పెండింగ్ ఉన్న స్టైపెండ్లను బకాయిలతో సహా వెంటనే విడుదల చేయాలి.(2): బ్యూరోక్రటిక్ జాప్యాన్ని నివారించడానికి డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (ఐవీఖు)కి నేరుగా స్టైపెండ్లు పంపిణీ చేసే అధికారం ఇవ్వాలి.(3): ప్రతి నెలా సక్రమంగా స్టైపెండ్లు అందేలా ఒక పక్కా షెడ్యూల్ అమలు చేయాలి

ఓట్లనమోదుసరే నిరుద్యోగసమస్యకుపరిష్కారమేది?

రాజీవ్ యువవికాసం,స్వయం ఉపాధిరుణాలఅమలుపైప్రభుత్వందృష్టిసారించా

ఏఐవైఎఫ్రాష్ట్రసమితిసభ్యుడు- మల్లెబోయిన ఉపేందర్

నేలకొండపల్లి అక్టోబర్ 28
మీడియా టుడే ప్రతినిధి



పట్టభద్రుల ఓట్ల నమోదు కార్యక్రమం కొనసాగుతున్న వేళ.నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మల్లెబోయిన ఉపేందర్ డిమాండ్ చేశారు. బుధవారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవనం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.డిగ్రీలు పూర్తి చేసిన యువత ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారని, వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎంతమంది నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించారు? అర్హులైన దరఖాస్తుదారుల్లో ఎంతమందికి రుణాలు మంజూరు చేశారు? అనే వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని ప్రశ్నించారు.స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన యువతకు రుణాలు, సబ్సిడీలు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. పథకాలను ప్రకటించడానికే పరిమితం కాకుండా, వాటి ప్రయోజనాలు క్షేత్రస్థాయిలో నిరుద్యోగులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు, నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని కోరారు.ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో యువత, పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ జరగాలని అన్నారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్, కోశాధికారి బాలిన కృష్ణంరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మూడు శ్రీను, సభ్యులు నవీన్, అఖిల్ పాల్గొన్నారు.

ప్రతి భూ యజమానికి 'భూదార్' ప్రత్యేక గుర్తింపు సంఖ్య

ఉపగ్రహ చిత్రాలతో కూడిన భూ పటాలు పట్టాదారు పాస్ పుస్తకాల్లో పొందుపరుస్తాం

ప్రతి జిల్లాలో తొలి విడతగా 70 రెవెన్యూ గ్రామాల్లో భూ సర్వే

రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపును 15 రోజుల్లో పూర్తి చేయాలి

ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం.. రైతులు సహకరించాలి

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, అక్టోబర్ 28:



రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం, భూ హక్కుల పరిరక్షణ, పారదర్శక భూ రికార్డుల నిర్వహణ లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రతి భూ యజమానికి ఆధార్ తరహాలో 'భూదార్' పేరుతో ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయించే విధానాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఉపగ్రహ చిత్రాలతో కూడిన భూ పటాలను పట్టాదారు పాస్ పుస్తకాల్లో పొందుపరచనున్నట్లు చెప్పారు.మంగళవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, గృహ నిర్మాణ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ ప్రాధాన్యతలు, భూ సర్వే, రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపు, ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే నీటి సమస్యలు తదితర అంశాలపై మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా భూ సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మంత్రి తెలిపారు. గతంలో అమల్లో ఉన్న ధరణి విధానంలో ఎదురైన సమస్యలకు పరిష్కారం చూపుతూ, భూ పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నాయకత్వంలో భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామన్నారు.తొలి విడతలో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాల్లో భూ సర్వే నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు సర్వేను పూర్తి చేసి, భూముల హద్దులు, విస్తీర్ణం, రికార్డులకు సంబంధించి స్పష్టత తీసుకురావాలని అధికారులకు సూచించామని తెలిపారు.ఇప్పటికే ఏడు ఉమ్మడి జిల్లాల్లో ఇదే తరహా సమీక్షా సమావేశాలు నిర్వహించామని, ఎనిమిదో సమావేశాన్ని ఉమ్మడి మెదక్ జిల్లాలో నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించడంతో పాటు భూ యజమానుల హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.ప్రతి పేదవాడి భూ హక్కులకు రక్షణప్రజా ప్రభుత్వం పేదలు, నిరుపేదలు, భూములు కలిగిన రైతులు సహా అన్ని వర్గాల ప్రజల హక్కులకు రక్షణ కల్పించేలా అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. భూ సమస్యల పరిష్కారంలో పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ, అర్హులైన వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల పక్షాన నిలిచి, వారి హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.గతంలో అసంపూర్తిగా వదిలేసిన రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలను ప్రస్తుత ప్రభుత్వం చిత్తశుద్ధితో పూర్తి చేస్తోందని మంత్రి తెలిపారు. ఇప్పటికే సుమారు 90 శాతం ఇళ్లను అర్హులైన పేదలకు కులం, మతం, ప్రాంతం, రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా కేటాయించే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మిగిలిన ఇళ్లను కూడా 15 రోజుల్లోగా అర్హులకు కేటాయించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.అదేవిధంగా, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా అవసరమైన ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని నిర్ణయించినట్లు మంత్రి పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంపై ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో నీటి లభ్యతపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే సింగూరు వంటి ప్రాజెక్టుల్లో నీటి సమస్యలు తలెత్తుతున్నాయని, రాబోయే రోజుల్లో ఇతర ప్రాజెక్టుల్లోనూ తాగునీటి లభ్యతకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఎల్‌నినో ప్రభావం కారణంగా కరువు పరిస్థితులు తీవ్రతరం అయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, తాగునీటి అవసరాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రెండో పంట సాగుకు అవసరమైన నీరు, విద్యుత్‌ను సమకూర్చేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసినా, నీటి లభ్యతే ప్రధాన సమస్యగా మారే పరిస్థితులు ఉన్నాయని వివరించారు. ఈ సమస్య ఒక్క తెలంగాణకే పరిమితం కాదని, దేశవ్యాప్తంగా నీటి ఎద్దడి పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో రైతులు పరిస్థితులను అర్థం చేసుకొని, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రెండో పంట సాగుకు వెళ్లవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. నీటి వనరుల పరిరక్షణలో రైతులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.
నీటి కొరతపై ప్రజలు, రైతులకు వాస్తవ పరిస్థితులను వివరించడంలో ప్రతిపక్షాలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి కోరారు. రాష్ట్రానికి రావాల్సిన హక్కులు, నిధులను అందించి సహకరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ అంశాలపై చర్చించేందుకు రేపు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని పూర్తిగా నమ్ముతున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, రైతుల ప్రయోజనాలు, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

ఎల్ నినో ప్రభావాన్ని ప్రజలకు అవగాహన చేస్తున్న జడ్పీహెచ్ఎస్ కొరటికల్ విద్యార్థులు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు28/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలో బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు బృందాలుగా ఏర్పడి ఎల్ నినో గురించి గ్రామ ప్రజలకు అవగాహన చేశారు. ఎల్ నినో ప్రభావం వల్ల సముద్రం నీరు వేడెక్కి వర్షాలు పడడం లేదని రాబోయే కాలంలో నీటి ఎద్దడి ఏర్పడుతుంది అని, నీటిని పొదుపుగా వాడుకోవాలని , ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కోరారు. విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోవాలని,వృక్షాలను నరకొద్దని కోరారు.గ్రామంలో ఇంకుడు గుంతలు ఎన్ని ఉన్నాయో ,ఉంటే అవి నీరు ఇంకే గుణాన్ని కలిగి ఉన్నాయా లేవా అని ప్రత్యక్షంగా గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు తీసుకోవాలని, మొక్కల పెంపకం చేయాలని కోరారు . ఆహారాన్ని కూడా అవసరానికి మించి వండి పడేయవద్దని కోరారు .నేటి నీటి చుక్క పొదుపు తోనే రేపటి తరానికి నీరు లభిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల వెంట ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు డి వెంకన్న,ఉపాధ్యాయులు స్వామి,రవి,వెంకటేశంలు ఉన్నారు.

గిరిజన రైతులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త సిహెచ్ నరేష్

గిరిజన రైతులకు ఉచితంగా అందించిన కూరగాయల, మిరప నారు

గిరిజన రైతుల అభివృద్ధే లక్ష్యం -- కె.వి.కె శాస్త్రవేత్త సిహెచ్ నరేష్

- రైతులకు అండగా కృషి విజ్ఞానం కేంద్రం -- కూరగాయలు, మిరప సాగు పై ప్రత్యేక శిక్షణ

- రైతులకు ఉచితంగా మొక్కల పంపిణీ



గరిడేపల్లి: అక్టోబర్ 28: మీడియా టుడే: రైతుల అభివృద్ధే లక్ష్యంగా గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం పనిచేస్తుందని ఆ సమస్త ఉద్యాన శాస్త్రవేత్త సిహెచ్ నరేష్ తెలిపారు. మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గిరిజన రైతులకు బుధవారం యాసంగి కూరగాయల పెంపకం, మిరప సాగుపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాదులోని ఐ సి ఏ ఆర్, ఏటి ఏ ఆర్ ఐ, జోన్ 10 సహకారంతో గిరిజన ఉప ప్రణాళిక కింద నిర్వహించిన ఈ కార్యక్రమంలో బోటియా తండకు చెందిన 20 మంది గిరిజన రైతులకు ఉచితంగా కూరగాయలు, మిరప నారు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తీవ్రంగా తగ్గిందన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా, జిల్లావ్యాప్తంగా నీటి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు తక్కువ నీటితో సాగు చేపట్టే పద్ధతులను అనుసరించాలని ఆయన సూచించారు. ప్రధానంగా బిందు సేద్యం, మల్చింగ్ పద్ధతులను అవలంబించడం ద్వారా నీటిని ఆదా చేయడంతో పాటు కలుపు మొక్కల సమస్యను తగ్గించుకోవచ్చని వివరించారు. కూరగాయల పెంపకం, మిరప పంటల్లో సమతుల్య ఎరువుల వినియోగం, సమగ్ర సస్యరక్షణ పద్ధతులు, చీడ పీడల నివారణకు అవలంబించాల్సిన శాస్త్రీయ యాజమాన్య పద్ధతుల పై రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. రైతులు భూమి స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని, సాగు ఖర్చులను తగ్గించుకుంటూ నాణ్యమైన దిగుబడులు సాధించాలని సూచించారు. గిరిజన రైతులకు నాణ్యమైన నారు మొక్కలను అందించడంతోపాటు శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించడం ద్వారా కూరగాయలు, మిరప సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. నీటి పొదుపు పద్ధతుల అమలను పెంపొందించడం, రైతుల జీవనోపాధిని మెరుగుపరచడం కోసం ఇటువంటి కార్యక్రమాలను కెవికె ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గిరిజన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కూరగాయలు మిరప సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆయన కోరారు. ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా లోని ఆత్మకూరు ఎస్ మండలం బొట్య తండా కు చెందిన 20 మంది గిరిజన రైతులకు టమాట, వంకాయ, పచ్చిమిరప, ఎర్ర మిరప పంటల సాగు కోసం అవసరమైన నారు మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. ఒక్కో రైతుకు అర ఎకరం చొప్పున సాగు చేసుకునే విధంగా మొక్కలను అందించి సుమారు పది ఎకరాల్లో సాగు చేసుకునే విధంగా కేవీకే ఆధ్వర్యంలో శిక్షణ పొందిన రైతులకు అవకాశం కల్పించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త ఈ ఆదర్శ్, గృహ విజ్ఞాన విభాగం సహాయకురాలు ఎన్ సుగంధి, కెవికె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాణి నికేతన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఘనంగా గురువుల సత్కారం- పాత జ్ఞాపకాలతో ఆనందోత్సాహం



మణుగూరు ,అక్టోబర్ 28(మీడియా టుడే): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులోని శ్రీవాణి నికేతన్ పాఠశాలకు చెందిన 1998--99 విద్యా సంవత్సర బ్యాచ్ పూర్వ విద్యార్థులు 27 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకచోట చేరిన పూర్వ విద్యార్థులు పాఠశాల రోజులను, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, వారు అందించిన విలువలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన కమలాకర్, పద్మ, వాసు, వాణి, రమాదేవి, గౌరీ తదితర ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రతి ఒక్కరూ గురువుల ఆశీర్వాదాలు తీసుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు అందించిన విద్య, క్రమశిక్షణ, జీవిత విలువలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఇటీవల మరణించిన సువర్ణ మేడం సేవలను, ఆమె అందించిన విద్యాబోధనను గుర్తు చేసుకున్నారు. అలాగే తమతో కలిసి చదువుకున్న సహచర విద్యార్థులు మృతి చెందడాన్ని స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు.ఇదే పాఠశాలలో విద్యనభ్యసించి, అనంతరం ప్రముఖ వైద్యుడిగా ఎదిగి, అదే పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన చేసిన డాక్టర్ శశిధర్ ఈ సమ్మేళనంలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగాలు, వృత్తి అనుభవాలు, సాధించిన విజయాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు.సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆత్మీయంగా గడిపారు. సమ్మేళనానికి హాజరైన ప్రతి ఒక్కరికీ జ్ఞాపికలను (మెమెంటోలు) తీపి గుర్తుగా అందజేశారు. గురువుల సమక్షంలో పూర్వ విద్యార్థులంతా కలిసి ఆనందంగా గడపడంతో ఈ ఆత్మీయ సమ్మేళనం చిరస్మరణీయంగా నిలిచింది.

నషా ముక్త్ భారత్ కోసం కృషి చేద్దాం

కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 28 : నషా ముక్త్ భారత్ కోసం అందరం కృషి చేద్దామని జీవితాలను చిన్నాభిన్నం చేసే పొగాకు, గుట్కా తదితర మత్తు పదార్థాల అలవాట్లకు ప్రతి ఒక్కరూ దూరం ఉండాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ, ఓయూ ఎన్ఎస్ఎస్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన నషాముక్త్ భారత్, నషాముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్-2047 అవగాహన కార్యక్రమానికి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో వర్చువల్ గా వీక్షించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన వర్చువల్ కార్యక్రమానికి ఎస్ఆర్ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. వర్చువల్ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడారు.మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితంతోపాటు కుటుంబానికి, సమాజానికి నష్టం కలిగిస్తుందన్నారు.మాదకద్రవ్య రహిత సమాజ స్థాపన కోసం ప్రతి పౌరుడు బాధ్యతతో డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాల డ్రగ్స్ నియంత్రణకు పోలీస్, చైల్డ్ వెల్ఫేర్, విద్యా శాఖ, తదితర శాఖల సమన్వయంతో పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. విద్యార్థులు యువత చాక్లెట్లు, ఇతర తినుబండారాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా వాటి కవర్లు, ప్యాకెట్లపై ఉన్న అంశాలు చదవాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం తో కలిగే దుష్పరిణామాలను తప్పనిసరిగా విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డ్రగ్స్ సరదా కోసం మొదలై.. తరువాత అలవాటుగా మారి జీవితాలను అంధకారంలోకి తీసుకెళ్తుందన్నారు. విద్యార్థులు, యువత ప్రవర్తనను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరంతరం గమనించాలని సూచించారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వైద్య అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో టోల్ ఫ్రీ నెంబర్ 14445పై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కలెక్టర్ వివిధ శాఖల అధికారులు, ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యులు, విద్యార్థులతో నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేశారు.

ప్రతిఅర్హతకలిగినపౌరుడిఓటు హక్కునుపరిరక్షించడమేప్రధాన లక్ష్యం

జిల్లాఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీ దేవసేన



నేలకొండపల్లిఅక్టోబర్-28 మీడియా టుడే ప్రతినిధి

ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీ దేవసేన తెలిపారు.బుధవారం కూసుమంచి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీ దేవసేన, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఈఆర్ఓ లతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ.శ్రీదేవసేనమాట్లాడుతూ.ఎలక్టోరల్ తయారు ఎన్నికల ముఖ్య ఘట్టమని అన్నారు. ఎలక్టోరల్ ప్రక్రియలో స్వీకరించిన ఫారం 6, 6 ఏ, 7, 8 ల పరిష్కార ప్రక్రియలో జిల్లా ఎన్నికల అధికారి, ఈఆర్ఓ ల తనిఖీలు చేయాలన్నారు. ఎన్ఆర్ఐ ల నుండి వచ్చిన దరఖాస్తులు నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. బూత్ స్థాయి అధికారులతో డోర్ టు డోర్ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలన్నారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్ర పరిశీలనలో గుర్తించిన సవరణలు ఎలక్టోరల్ రోల్ చేయాలన్నారు.రోల్ డాటా బేస్ లో మార్క్ ఓటర్ల గుర్తింపు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అత్యధిక చేర్పులు, అత్యధిక తొలగింపులు చేసిన 20 పోలింగ్ కేంద్రాలను ప్రతి నియోజకవర్గంలో పునః పరిశీలన చేయాలన్నారు. నోటీసుల జారీ ప్రక్రియ సక్రమంగా చేయాలన్నారు. హియరింగ్ ప్రక్రియకు తగిన సమయం ఇవ్వాలన్నారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించి రికార్డు భద్రపరచాలన్నారు. సరిహద్దు జిల్లాల వద్ద ద్వంద నమోదులు తనిఖీ చేయాలన్నారు.ఎపిక్ కార్డుల పంపిణీపై దృష్టి పెట్టాలన్నారు. ప్రింట్ అయి వచ్చిన కార్డులను సంబంధిత ఓటర్లకు చేరేలా చూడాలన్నారు. యువ ఓటర్ల నమోదు పట్ల దృష్టి సారించాలన్నారు. ఓటర్ల ఫిర్యాదుల పరిష్కారంపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఖచ్చితమైన ఎలక్టోరల్ రోల్ రూపకల్పనకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎలక్టోరల్ అబ్జర్వర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూజిల్లాలో మొత్తం 5 శాసనసభ నియోజకవర్గాలు ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి, ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో ఉన్నాయని, దీనికి సంబంధించి 29 మంది ఏఈఆర్ఓలు, 88 మంది అదనపు ఏఈఆర్ఓలు, 148 మంది సూపర్‌వైజర్లు, 1,479 మంది బీఎల్ఓలు బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం ఓటర్ల సంఖ్య 10,85,927 ఉండగా, జెండర్ రేషియో 1069గా, ఈపీ రేషియో 688గా నమోదైందని, అలాగే ఎపిక్ కవరేజ్ 99.99% పూర్తయిందని వివరించారు. జిల్లాలో 18-19 సంవత్సరాల వయస్సు గల యువ ఓటర్లు 11,596 మంది, 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు 9,111 మంది, 23,588 మంది దివ్యాంగ ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ద్వారా అదనంగా 19 కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 1,479కు చేరిందని తెలిపారు.ఎలక్టోరల్ రివిజన్ లో 53 దరఖాస్తులు ఎన్ఆర్ఐ ల నుండి అందాయన్నారు. ఫారం 6 లు 2042, ఫారం 6 ఏ లు 41, ఫారం 7 లు 153, ఫారం 8 లు 1936 మొత్తంగా 4172 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, పరిష్కారానికి చర్యలు వేగవంతం చేశామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఎస్డీసీ సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, కూసుమంచి తహసీల్దార్ సైదులు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచంద్ర, ఎన్నికల డిటి అన్సారీ, నాయకులు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

నషా ముక్త్ భారత్ అవగాహన ర్యాలీ

మాదకద్రవ్యాల రహిత సమాజమే ధ్యేయం: - వైభవంగా సాగిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ర్యాలీ

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ- రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జెస్సు అనిల్ కుమార్ , ప్రజాప్రతినిధులు..

ఆర్మూర్ (మీడియా టుడే న్యూస్) అక్టోబర్ 28: మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా యువత అవగాహన పెంచుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ జిల్లా చైర్మన్ పోతంకర్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన "నషా ముక్త్ భారత్ సంకల్ప్ అభియాన్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా నుండి రాజీవ్ గాంధీ ఆడిటోరియం వరకు విద్యార్థులతో కలిసి భారీ ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ క్రమంలో తాము ఎప్పటికీ మాదకద్రవ్యాలు ఉపయోగిం చమని, ఇతరులు కూడా వాడకుండా చైతన్యపరుస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్య అతిథులు , ప్రముఖుల భాగస్వామ్యం: ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. వీరితో పాటు నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీమతి డాక్టర్ రాజశ్రీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి శ్రీమతి సౌందర్య, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్షులు డాక్టర్ విశాల్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జెస్సు అనిల్ కుమార్, రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీను నాయక్, కోశాధికారి కెంపుల నాగరాజు మరియు ఇండియన్



రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పనితీరులో మార్పు రాకపోతే కఠినచర్యలు తప్పవు

భూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని సహించేది లేదు -భూ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

క్షేత్రస్థాయిలో సర్వేను పరిశీలించి రైతులకు భూమి విస్తీర్ణంపై స్పష్టత ఇవ్వాలి

రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించబోం -పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం - రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,అక్టోబర్ 28. రెవెన్యూ ఉద్యోగులు సక్రమంగా, బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే ప్రజల ముఖ్యంగా రైతుల సమస్యలు తీరుతాయని ఈ విషయంలో ఇప్పటికే పలుమార్లు రెవెన్యూ ఉద్యోగులను ఆదేశించినప్పటికీ పూర్తిస్థాయి ఫలితాలు కనిపించలేదని భవిష్యత్తులో మార్పురాకపోతే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు. మంగళవారం నాడు ఉమ్మడి మెదక్ జిల్లాలోని రెవెన్యూ, రిజిస్ట్రేషన్, హౌసింగ్ శాఖల పనితీరుపై సంగారెడ్డి జిల్లా పరిషత్ మీటింగ్ హాలు లో ఉమ్మడిజిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి లతో కలిసిమంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో భూ వివాదాలకు శాశత పరిష్కారం చూపడంతో పాటు భూ రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం రీ సర్వే చేపట్టిందన్నారు. భూ సర్వే నిర్వహణకు సంబంధించి పలువురు తహసీల్దార్లు, సర్వేయర్లతో ముఖాముఖి నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే కోసం ఎన్ని గ్రామాలను కేటాయించారు, ఇప్పటివరకు ఎన్ని గ్రామాల్లో సర్వే పూర్తయింది, ఏ విధంగా సర్వే నిర్వహిస్తున్నారు, రోజుకు ఎన్ని ఎకరాల భూమిని సర్వే చేస్తున్నారు, సర్వే పూర్తి చేయడానికి ఎంత సమయం పడుతోంది తదితర అంశాలపై ఆరా తీశారు. సర్వే సమయంలో సంబంధిత రైతుకు తన భూమి ఎంత విస్తీర్ణంలో ఉందో స్పష్టంగా తెలియజేయాలని తహసీల్దార్లు, సర్వేయర్లకు సూచించారు. భూమి విస్తీర్ణం, సరిహద్దులకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రైతులకు ఎలాంటి సందేహాలు లేకుండా వివరించాలని పేర్కొన్నారు. తహసీల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు రెవెన్యూ అధికారులు సర్వే ప్రక్రియను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే పనుల పురోగతిని స్వయంగా పరిశీలిస్తూ, రైతుల సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకోవాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా, రైతులకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఏడాదిన్నరలోపు వ్యవసాయ భూములతో పాటు ఆబాదీ ఆస్తుల రీ సర్వేను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే కొనసాగుతోందని, రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని సూచించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారమయ్యే వరకు విడతలవారీగా ఇళ్ల మంజూరు కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులపై నిర్మాణ వ్యయ భారాన్ని తగ్గించేందుకు సిమెంట్ బ్యాగ్‌ను కేవలం రూ.230కే అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం

అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులు వేగవంతంగా, పూర్తి పారదర్శకంగా, అర్హత ప్రాతిపదికన జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీక్షకు ముందు పలువురు ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల్లో నెలకొన్న భూ సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులకు సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత జిల్లా కలెక్టర్లకు మంత్రి పలు సూచనలు చేశారు. ప్రజాప్రతినిధులు అందించిన సలహాలు, సూచనలను స్వీకరించారు.ఈ సమావేశంలోసి సి ఎల్ ఎ కమీషనర్ లోకేష్ కుమార్, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ స్పెషల్ సెక్రటరీ రాజీవ్ గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్,ఎంపీ రఘునందన్ రావు, సురేశ్ షెట్కర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, సునీతా లక్ష్మారెడ్డి, మాణిక్‌రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, సంజీవరెడ్డి ,సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల కలెక్టర్లు ప్రతీక్ జైన్, హైమావతి, ప్రతిమా సింగ్‌లతో పాటు అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే చింత ప్రభాకర్

రైతులకు మద్దతు ధర, సకాలంలో చెల్లింపులు అందించాలి



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, అక్టోబర్ 28. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసి, వారికి న్యాయంగా దక్కాల్సిన మద్దతు ధర అందించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అధికారులను కోరారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరగకుండా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం మారేపల్లి--తొగర్‌పల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. తరువాత సంగారెడ్డి మండలం హనుమాన్ నగర్ లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ధాన్యం సేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందుకు రోజుల తరబడి వేచి ఉండే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, తేమ శాతం నిర్ధారణ, గన్నీ సంచుల సరఫరా, ధాన్యం రవాణా, టార్పాలిన్ల వంటి అవసరమైన సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించిన మేరకు రైతులకు ఆ ప్రయోజనం అందించాలని చింత ప్రభాకర్ డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించడం వారి హక్కు అని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన నగదును రైతుల ఖాతాల్లో సకాలంలో జమ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతులు దళారుల బారిన పడకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ, రైతులకు అన్యాయం జరగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవించే రైతు కుటుంబాలకు పంట విక్రయాల ద్వారా వచ్చే ఆదాయం ఎంతో కీలకమని, ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరిగితే వారు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని అన్నారు. ధాన్యం సేకరణ నుంచి చెల్లింపుల వరకు ప్రతి దశను సమర్థంగా నిర్వహించి, రైతులకు సకాలంలో న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ డీసీఎంఎస్ వైస్ పట్నం మాణిక్యం , పీఏసీఎస్ చైర్మన్లు ఆకుల పవన్, మున్నూరు రాజు, యాదగిరి, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షుడు మ్యాకం విట్టల్, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, సర్పంచులు రామాగౌడ్, మహేష్, అనిల్, డి.కృష్ణ, పాండురంగం, దేవేందర్, అమరేందర్ రెడ్డి, సాయన్న, మాజీ జెడ్పీటీసీ ప్రేమానందం, రామచంద్రయ్య, ఉక్కుద్దీన్, రవి, బుచ్చయ్య, నరేందర్ రెడ్డి, జగదీశ్వర్, మోహన్ గౌడ్, శేఖర్, కృష్ణారెడ్డి, ఆంజనేయులు గౌడ్, సంషోద్దీన్, ప్రభాకర్ గౌడ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



కొమరం భీమ్ పోరాట స్ఫూర్తి త్యాగం నేటి తరానికి ఆదర్శం

జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగసాగర్



భూపాలపల్లి డెస్క్ మీడియా టుడే అక్టోబర్ 28

కొమురం భీమ్ పోరాట స్ఫూర్తి, త్యాగం నేటి తరానికి ఆదర్శమని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగసాగర్ అన్నారు.కొమురం భీమ్ 86వ వర్ధంతి సందర్భంగా బుధవారం మహాదేవపూర్‌లోని దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రభుత్వ కార్యాలయాలసముదాయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని కొమురం భీమ్ విగ్రహానికి పూలమాల వేసిఘనంగానివాళు లర్పించారు.ఈ సందర్భంగా నాగసాగర్ మాట్లాడుతూకొమురం భీమ్ కేవలం ఒక వ్యక్తి కాదని, ఆదివాసీసమాజఆత్మగౌరవానికి, హక్కుల సాధనకు, పోరాట స్ఫూర్తికి ప్రతీకఅనిపేర్కొన్నారు. నిజాం పాలన కాలంలో గిరిజనులు ఎదుర్కొన్న అన్యాయాలు, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఆయన ధైర్యంగా పోరాడారని గుర్తుచేశారు.జల్ -- జంగల్ -- జమీన్ అనే నినాదం కేవలం నినాదం మాత్రమే కాదని, గిరిజనుల నీరు, అడవి, భూమిపై హక్కులను చాటిచెప్పే గొప్ప సందేశమని అన్నారు. గిరిజనుల జీవన హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన కొమురం భీమ్ ఆశయాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.కొమురం భీమ్‌కు నిజమైన నివాళిఅర్పించాలంటే ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని తెలిపారు. గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, గిరిజనుల భూమి, అటవీ హక్కులను పరిరక్షించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడం మనందరి బాధ్యత అని అన్నారు.గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, భాషలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత కొమురం భీమ్ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకుని విద్యనుఆయుధంగా చేసుకోవాలని, ఐక్యతతో సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.కొమురం భీమ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, గిరిజన సమాజ అభివృద్ధి, సమానత్వం, సామాజిక న్యాయం కోసం సమష్టిగా ముందుకు సాగాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగసాగర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజాబాబు, మహాదేవపూర్ సర్పంచ్ హసీనా భాను, సురారం సర్పంచ్ శంకరమ్మ,చల్ల తిరుతయ్య,కురిమెట్ల సమ్మయ్య, పోలం రాజేందర్, మట్టి కృష్ణ, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొని కొమురంభీమ్‌కు ఘనంగా నివాళులర్పించారు.

స్వర్ణగిరిలో వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారి నిత్య సేవలు

అష్టదళ పాద పద్మారాధన నిత్య కళ్యాణోత్సవం తిరువీధి ఉత్సవం

ఆలేరు ఆర్సీ,అక్టోబరు28/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్యక్షేత్రంలో బుధవారం నిత్య సేవలు భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. సుప్రభాత సేవతో ప్రారంభమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు అష్టదళ పాద పద్మారాధన, సహస్రనామార్చన, నిత్య కళ్యాణోత్సవం, తిరువీధి ఉత్సవం, దీపాలంకరణ సేవలతో భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తాయి. ఉదయం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణల మధ్య శ్రీ స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారితో పాటు దేవతలు కొలువై ఉన్న గోపృష్ఠ దర్శనాన్ని భక్తులకు కల్పించారు. స్వామివారి నిత్యారాధన కోసం బంగారుబావి నుంచి సువర్ణ బిందెతో పవిత్ర తీర్థాన్ని తీసుకువచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మణిమయ స్వర్ణాభరణాలు, పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించిన శ్రీ వేంకటేశ్వర స్వామివారికి సహస్రనామార్చన సేవను అర్చక స్వాములు భక్తిపూర్వకంగా నిర్వహించారు. ప్రత్యేకంగా నిర్వహించిన అష్టదళ పాద పద్మారాధన సేవలో స్వామివారి దివ్య పాదపద్మాలకు వేదమంత్రోచ్చారణల మధ్య విశేష పూజలు సమర్పించారు. ఈ సేవలో పాల్గొన్న భక్తులు స్వామివారి అనుగ్రహాన్ని కోరుకున్నారు. లోకకల్యాణాన్ని ఆకాంక్షిస్తూ శ్రీ సుదర్శన నారసింహ హవనాన్ని నిర్వహించారు. అనంతరం పట్టుపీతాంబరాలు, సుగంధభరిత పుష్పమాలలతో స్వామివారిని సర్వాంగసుందరంగా అలంకరించి, వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలు, మంగళధ్వనుల నడుమ నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. కళ్యాణోత్సవాన్ని తిలకించిన భక్తులు ఆనందభక్తులతో స్వామివారిని దర్శించుకున్నారు.దేవస్థానం ఆధ్వర్యంలో నిత్యాన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.సాయంత్రం స్వామివారిని సర్వాలంకారభూషితునిగా మాడవీధుల్లో ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తుల గోవింద నామస్మరణలు, మేళతాళాలు, మృదంగ మంగళధ్వనులతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.తిరువీధి ఉత్సవం అనంతరం సహస్రదీప కాంతుల మధ్య దీపాలంకరణ సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దీపాల వెలుగులతో ఆలయ ప్రాంగణం దేదీప్యమానంగా ప్రకాశించింది. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

ఎల్ నినో అంటే ఏమిటి?

ఆలేరు ఆర్సీ, అక్టోబరు28/మీడియా టుడే:



ఎల్–నినో – ఒక పెద్ద వివరణ:(1) ఎల్–నినో అంటే ఏమిటి?ఎల్–నినో అనేది స్పానిష్ పదం, దీని అర్థం “చిన్న బాలుడు” లేదా “క్రీస్తు బాలుడు”. దక్షిణ అమెరికా దేశమైన పెరూ మత్స్యకారులు క్రిస్మస్ సమయంలో సముద్రం వేడెక్కడాన్ని గమనించి ఈ పేరు పెట్టారు.సాధారణంగా పసిఫిక్ మహాసముద్రం తూర్పు భాగం (పెరూ దగ్గర) చల్లగా ఉంటుంది, పడమర భాగం (ఇండోనేషియా, ఆస్ట్రేలియా దగ్గర) వేడిగా ఉంటుంది. కానీ ఎల్–నినో వచ్చినప్పుడు, తూర్పు పసిఫిక్ లోని సముద్ర ఉష్ణోగ్రత సాధారణం కంటే 1.5సెల్సి నుండి 3సెల్సి వరకు పెరిగిపోతుంది. ఇది ప్రతి 2 నుండి 7 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది.(2) ఎల్–నినో ఎలా ఏర్పడుతుంది?భూమి తిరగడం వల్ల పసిఫిక్ మీద తూర్పు నుండి పడమరకు బలమైన గాలులు వీస్తాయి (ఙతీుఒవ ఔఱఅఅం). ఈ గాలులు వేడి నీటిని పడమరకు తోస్తాయి. ఎల్–నినో సమయంలో ఈ గాలులు బలహీనపడతాయి, దానివల్ల వేడి నీరు తిరిగి తూర్పుకు వెళ్లి సముద్రం మొత్తాన్ని వేడెక్కిస్తుంది.(3) భారతదేశంపై ప్రభావం – మనకు ఎందుకు భయం?భారతదేశానికి ఎల్–నినో అస్సలు మంచిది కాదు.రుతుపవనాలపై దెబ్బ: మనకు వచ్చే నైరుతి రుతుపవనాలు బలహీనపడతాయి. 2023 లో వచ్చిన ఎల్–నినో వల్ల భారతదేశంలో 6% వర్షపాతం తక్కువగా నమోదైంది.

పిఏసిఎస్ రేణికుంట రాజాపేట వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఆలేరు ఆర్సీ, అక్టోబరు28/మీడియా టుడే:



పిఏసిఎస్ రేణికుంట వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాజాపేట, బొందుగుల, సోమారం గ్రామాల్లో ప్రారంభించడం జరిగింది.ఈ ప్రారం భోత్సవానికి పిఏసిఎస్ చైర్మన్ మరియు పాలకవర్గం, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆత్మ డైరెక్టర్లు, సీఈవో స్టాఫ్ వివిధ పార్టీల నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులు వడ్లను ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరకు గ్రేడ్-ఎ రకం – రూ. 2461/–లు; గ్రేడ్ బీ రకం – రూ. 2441/– లు మరియు సన్నరకం వడ్లకు బోనస్ – రూ. 500/–లు ప్రభుత్వం అందచేయడం జరుగుతుంది. రైతులు దళారీలకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని కోరారు.

ఆత్మకూరు(ఎం)మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు



ఆలేరు ఆర్సీ, అక్టోబరు28/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు.బుధవారం రోజున సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో ఎండిపోయిన పంటలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడు మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలో ఏలిన ప్రభావంతో వందల ఎకరాల భూమి ఎండిపోయినదని భూమి ఆధారంగా వ్యవసాయం చేసుకొని జీవనం కడుతున్న గడుపుతున్న రైతులు కూలీలు అనేక ఇబ్బందులు పొలం సాగు చేసి పంట వేసేటప్పుడు దున్నడానికి మందులకు అనేక రూపాల ఖర్చులు అయినాయని ఈ ఖర్చులన్నింటిని కూడా పంట పండిన తర్వాత అమ్మిన తర్వాత ఇస్తామని చెప్పి అప్పులు తీసుకొచ్చు ఉన్నారని పంటలు ఎండిపోవడంతో రైతులు దిక్కులేని స్థితిలో ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇండిపైన పంటలకు నష్టపరిహారం 10,000 చొప్పున కాకుండా సుమారుగా 50,000 చొప్పున ఇవ్వాలని స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు మండలంలో ఎండిపోయిన రైతు పంటలను పరిశీలించి వెంటనే పేర్లు నమోదు చేసుకోవాలని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారువారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం మండల కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి మల్లెల శ్రీశైలం నాయకులు కృష్ణారెడ్డి జగ్గంఅచ్చయ్య ఎల్లయ్య మధుసూదన్ రెడ్డి శ్రీశైలం నరసింహ ఏపూరి బుగ్గ రాములు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి విద్యావేత్త డా. బొజ్జ సూర్యనారాయణ రెడ్డి

ఆలేరు ఆర్సీ, అక్టోబరు28/మీడియా టుడే:



నల్లగొండ – వరంగల్ – ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే అర్హులైన పట్టభద్రులు నవంబర్ 6లోగా ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, విద్యావేత్త డా. బొజ్జ సూర్యనారాయణ రెడ్డి కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఓటరు జాబితా రూపొందిస్తున్నందున గతంలో నమోదైన వారు సైతం ఫారం--18 ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 2026 నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు పూర్తైన వారు అర్హులని పేర్కొన్నారు. చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మృతుని కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ బియ్యం అందజేత

ఆలేరు ఆర్సీ, అక్టోబరు28/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన బండ సురేష్ తండ్రి బండ సోమయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ ఉ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్, మత్స్యపారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు ఎద్దు వెంకన్న, బీసీ సెల్ మండల అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ పోతగాని మల్లేష్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే మల్లేష్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఉగ్గె నరేష్,పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్,వార్డు సభ్యులు కొంగరి పుష్పలత పరుశరాములు, బూడిద శేఖర్, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్ తవిటి వెంకన్న, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల మహేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్,ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షులు యాస సుభాష్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు యాస మురళి రెడ్డి, ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షులు పైళ్ల మహేష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాచమల్ల ప్రసాద్, బూత్ ఏజెంట్లు రాగటి సత్యనారాయణ, ఎండీ మజీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగ శ్రీను, తవిటి వెంకటేశ్వర్లు, దిగోజు శ్రీనివాస చారి, బుషిగంపల శివనారాయణ, దిగోజు రమేష్ చారి, తవిటి రాజు, బండ శివాజీ, గుండెగాని కిరణ్, కోరే మహేష్, లోడి మహేష్, జెట్ట కిరణ్, చేపూరి సోమేశ్వర సాయి, ఎలిమినేటి అభినయ్, ఎనుగు అరుణ్ కుమార్ రెడ్డి, ఎలగందుల సాయి, దిగోజు భరత్, బండ చంద్రయ్య, పబ్బతి వెంకట నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని వెంటనే కొనుగోలును చేపట్టాలి

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

ఆలేరు ఆర్సీ, అక్టోబరు28/మీడియా టుడే:



రైతుల సమస్యలపై చర్చించడానికి నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండలో నిర్వహిస్తున్న అఖిల భారత రైతు సంఘం జాతీయ మహాసభలను, 15 వ తేదీన నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయండిజిల్లా వ్యాప్తంగా సొసైటీ, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు వెంటనే చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. దేశవ్యాప్తంగా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి నవంబర్ 15 నుండి 18 వరకు విప్లవాల పురిటిగడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న అఖిల భారత రైతు సంఘం జాతీయ 36వ మహాసభలను, 15 వ తేదీన నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.బుదవారం సీపీఎం పోచంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో జూలూరు గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కేంద్రాన్ని పరిశీలన చేసి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నా అనంతరం నర్సింహ మాట్లాడుతూ పోచంపల్లి మండల పరిధిలోని వివిధ మార్కెట్లోకి గత 20, 25 రోజుల నుండి రైతులు తాము పండించిన ధాన్యాన్ని తీసుకు వచ్చి ప్రభుత్వం కొనుగోలు కోసం ఎదురు చూస్తున్న పరిస్థితి ఉన్నదని ప్రభుత్వం ఇప్పటికైనా ధాన్యాన్ని కొనుగోలు చేపట్టాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కాల్వలు, చెరువులు, బావులు, బోర్ల కింద నాటు పెట్టిన వరి కోత దశకు వచ్చి కోతలు కోసి కోసిన వరి ధాన్యం గత 20 నుంచి 25 రోజులకు పైగా ఆయా ఐకేపీ, సొసైటీ కేంద్రాలలో రాశులు పోసి కోనుగోలు కోసం రైతాంగం ఎదురు చూస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినారు. గత సంవత్సరం కూడా రైతుల ధాన్యం వెంట వెంటనే కొనుగోలు చేయకపోవడంతో ధాన్యాన్ని ఆయా కేంద్రాలలో నిల్వ చేసుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదురుకున్నారని తెలిపారు. రైతులు పోయిన పంటకాలంలో మార్కెట్లలో వానకు తడుస్తూ ఎండకు ఎండుతూ నానాఇంబ్బందులు పద్దారని అన్నారు. దాన్యం మార్కెట్లో నిల్వ చేసుకునేందుకు ఒకొక్క రైతు సుమారుగా 10 వేల రూపాయలకు పైగా పట్టాలకు ఖర్చుచేసిన పరిస్థితి ఉందని ప్రభుత్వము రైతులందరికీ వరి ధాన్యం నిలువ కోసం పట్టాలు అందించాలని, రైతులకు మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సంఘం దేశవ్యాప్తంగా రైతాంగం ఎదురుకుంటున్న అనేక సమస్యలపై ఉద్యమాలు చేపడుతుందని, కేంద్ర ప్రభుత్వము అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై, గిట్టుబాటు ధరకై, సబ్సిడీ విత్తనాల కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రస్తుతం దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల పైన చర్చించడానికి, దేశవ్యాప్త ఉద్యమాలు రూపొందించడం కోసం నల్లగొండ పట్టణంలో నవంబర్ 15 నుండి 18 వరకు జాతీయ మహాసభలు జరుగుచున్నాయని ఈ సందర్భంగా నవంబర్ 15వ తేదీన లక్షల మందితో గొప్ప బహిరంగ సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభలో జాతీయ నాయకులతో పాటు వ్యవసాయ రంగ నిపుణులు కూడా పాల్గొంటున్నారని ఈ బహిరంగ సభలో రైతాంగం వారికి మద్దతుగా వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి , మండల కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు రైతులు యాదమ్మ, ప్రతాప్ రెడ్డి, మధు, లక్ష్మి, వెంకన్న, లక్ష్మమ్మ, మల్లమ్మ, పూజ, తిరుమల్, రమేష్ పాల్గొన్నారు.

జనగణన--2027కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

ఎన్యూమరేషన్ బ్లాకుల రూపకల్పనలో

ఖచ్చితత్వం ఉండాలి.. డైరెక్టర్ భారతి హోలికేరి



ఆలేరు ఆర్సీ, అక్టోబరు28/మీడియా టుడే:

జనగణన--2027 నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్, తెలంగాణ భారతి హోలికేరి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలో నిర్వహించిన జనగణన--2027 సమీక్ష, శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి ఆమె పాల్గొన్నారు. భారతి హోలికేరి మాట్లాడుతూ ఎన్యూమరేషన్ బ్లాకుల రూపకల్పన, స్వీయ గణన ప్రక్రియ, ముందస్తు చర్యలు, ప్రతి వ్యక్తిని జనగణన పరిధిలోకి తీసుకురావడంపై అధికారులకు సూచనలు చేశారు. ఒక్కో ఎన్యూమరేషన్ బ్లాక్‌లో సుమారు 800 మంది జనాభా ఉండేలా చూడాలని, బ్లాకుల సరిహద్దులను స్పష్టంగా గుర్తించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు ఆన్‌లైన్‌లో స్వయంగా కుటుంబ వివరాలను నమోదు చేసుకునే స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) ప్రక్రియపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి జనగణనలో నమోదయ్యేలా చూడటంతో పాటు, ఒకే వ్యక్తి వివరాలు రెండుసార్లు నమోదు కాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని పేర్కొన్నారు. జనగణన వివరాల ఖచ్చితత్వం కోసం ఛార్జ్ అధికారులు, అదనపు ఛార్జ్ అధికారులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జనగణన--2027 విజయవంతానికి ముందస్తు ప్రణాళిక, పటిష్టమైన ఏర్పాట్లు, ప్రజల్లో అవగాహన కీలకమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు, ఛార్జ్ అధికారులు, అదనపు ఛార్జ్ అధికారులు, జిల్లా కోఆర్డినేటర్ రవీందర్ నాయక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు

చిలుకూరు అక్టోబర్ 28 (మీడియా టుడే-:)



చిలుకూరు మండల కేంద్రంలో రాబోయే 2027 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ లో ఓటు నమోదు ప్రక్రియను పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ పందిరి నాగిరెడ్డి చేతుల మీదుగా చిలుకూరు మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ శ్రీ సాయి వికాస్ డిగ్రీ,తేజ ఫార్మసీ కాలేజ్ లతో పాటు డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. రాబోయే 2027 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేధావి వర్గం ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు ఓటు నమోదుకు ఎమ్మెస్ కళాశాల ఆఫీసును సంప్రదించాలన్నారు ఈ కార్యక్రమంలో పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సేకు శ్రీనివాసరావు,అధ్యాపకులు గంగాధర్ రావు,అంజయ్య,పిల్లుట్ల కృష్ణ,కొండ నరసింహారావు, రామకృష్ణ,వీరబాబు,విష్ణు, గోవర్ధన్,సిద్దు తదితరులు పాల్గొన్నారు

బతుకమ్మ, దసరా పండుగలతో టీజీఎస్ఆర్టీసీ నల్లగొండ రీజియన్‌కు రూ.35.98 కోట్ల ఆదాయం

పండుగల సందర్భంగా 49.34 లక్షల మంది ప్రయాణికులకు సురక్షిత ప్రయాణం

కోదాడ, అక్టోబర్ 28 (మీడియా టుడే):



బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ నల్లగొండ రీజియన్‌కు రూ.35.98 కోట్ల ఆదాయం వచ్చింది నల్గొండ రీజనల్ మేనేజర్ జోష్న బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.పండుగల నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ నెల 9వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడిపినామని నల్లగొండ రీజియన్ పరిధిలోని ఏడు డిపోల ద్వారా మొత్తం 50.99 లక్షల కిలోమీటర్ల మేర బస్సులను నడిపి, 49,34,656 మంది ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చారు. ఈ సందర్భంగా ఆర్టీసీ రూ.35.98 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా 31,18,320 మంది ప్రయాణించినట్లు గణాంకాలు వెల్లడించారు. పండుగల సమయంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక సర్వీసులు నడపడం ద్వారా ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు ఆర్టీసీ ఆదాయం కూడా పెరిగిందని వారు తెలిపారు.

ఉప్పల్‌లో తెలంగాణ రక్షణ సేన బలోపేతానికి కృషి చేస్తాం

- కల్వకుంట్ల కవితను కలిసి ఆశీర్వాదం తీసుకున్న డివిజన్ అధ్యక్షులు

- ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతాం: డివిజన్ అధ్యక్షులు

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 28:



తెలంగాణ రక్షణ సేన ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రమణ దేవ్ ఆధ్వర్యంలో వెంకట్‌రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు రంగు శేఖర్ గౌడ్, రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఓర్సు బాలకృష్ణ తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ, తమపై నమ్మకంతో డివిజన్ అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించిన కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేనను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతూ, పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. రానున్న కార్పొరేటర్ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నవీన్ గోవికరణ, ఉప్పల్ నియోజకవర్గ బంజారా అధ్యక్షుడు భూక్య కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జమాల్‌పురం అంగన్వాడీ కేంద్రంలోకి త్రాచుపాము.

ఏ డబ్ల్యు టి, ఏ డబ్ల్యూ హెచ్ నిర్లక్ష్యం ఉన్నట్లు విచారణలో వెల్లడి.

ఇరువురిపై చర్యలకు సిఫారసు.

పర్వతగిరి అక్టోబర్ 28, మీడియా టుడే



మండలంలోని జమాల్‌పురం అంగన్వాడీ కేంద్రంలోకి విషపూరిత త్రాచుపాము ప్రవేశించిన ఘటనపై అధికారులు విచారణ చేపట్టారు. ఈ ఘటనపై వార్తలు వెలువడిన నేపథ్యంలో సూపర్‌వైజర్ డి. స్వరూపారాణి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి విచారణ నిర్వహించారు. జమాల్‌పురం సర్పంచ్, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, గ్రామస్తుల సమక్షంలో జరిగిన విచారణలో అంగన్వాడీ టీచర్ జె. స్వరూప, హెల్పర్ డి. కల్పన నిర్లక్ష్యం ఉన్నట్లు తేలింది. అంగన్వాడీ కేంద్రం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, విషపురుగులు లోపలికి ప్రవేశించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత టీచర్, హెల్పర్‌పై ఉందని అధికారులు తెలిపారు. అయితే వారు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల చిన్నారుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడిందని విచారణలో వెల్లడైంది. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.ఈ నేపథ్యంలో సూపర్‌వైజర్ డి. స్వరూపారాణి, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయుడు, సర్పంచ్ సమక్షంలో అంగన్వాడీ టీచర్ జె. స్వరూప, హెల్పర్ డి. కల్పనలకు తక్షణమే మెమోలు జారీ చేశారు. వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సిఫారసు చేసినట్లు తెలిపారు.

శేరి సతీష్ రెడ్డి చేతుల మీదుగా ఆర్లియా క్లినిక్ అండ్ ఫార్మసీ ఘన ప్రారంభోత్సవం

కూకట్‌పల్లి, అక్టోబర్ 28,(మీడియా టుడే ప్రతినిధి)



కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు శేరి సతీష్ రెడ్డి చేతుల మీదుగా కేపీహెచ్‌బీ కాలనీలోని టెంపుల్ బస్‌స్టాప్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్లియా క్లినిక్ అండ్ ఫార్మసీ ఘనంగా ప్రారంభమైంది. డాక్టర్ రాంబాబు ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన శేరి సతీష్ రెడ్డి క్లినిక్‌ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రస్తుత సమాజంలో ఎంతో అవసరమని, వైద్య రంగంలో సేవా దృక్పథంతో ముందుకు వచ్చి ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా కేపీహెచ్‌బీ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడంలో ఆర్లియా క్లినిక్ అండ్ ఫార్మసీ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. వైద్య సేవలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండటంతో పాటు రోగుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. నూతనంగా ప్రారంభమైన ఈ క్లినిక్ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించాలని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ డాక్టర్ రాంబాబుకు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కోఆర్డినేటర్ మేకల మైకేల్, ఉమ్మడి కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, కొమ్ము బాబు, శ్రీధర్ చారి, గిరి నాయుడు, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు కళ్యాణ్, వసంతనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా, నాగబాబు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు పాల్గొని క్లినిక్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆర్లియా క్లినిక్ అండ్ ఫార్మసీ మరింత ముందుకు సాగాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

35 కేసుల్లో పట్టుబడిన 982 కిలోల మాదకద్రవ్యాలు నిర్వీర్యం

- విలువ సుమారు రూ.4.91 కోట్లు: ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం ,అక్టోబర్ 28 (మీడియా టుడే):



న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 35 కేసులకు సంబంధించిన 982.562 కిలోల గంజాయి, హషీష్ ఆయిల్‌ను మంగళవారం (అక్టోబర్ 27) నిర్వీర్యం చేశారు. తల్లాడ మండలం గోపాలపేటలోని ఎం/ఎస్ ఏడబ్ల్యూఎం కన్సల్టింగ్ లిమిటెడ్ ప్రాంగణంలో ఈ ప్రక్రియ చేపట్టినట్లు కమిటీ చైర్మన్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తెలిపారు.నిర్వీర్యం చేసిన వాటిలో 977.816 కిలోల గంజాయి, 4.746 కిలోల హషీష్ ఆయిల్ ఉన్నాయని, వీటి విలువ సుమారు రూ.4.91 కోట్లు ఉంటుందని వెల్లడించారు. నిర్వీర్య ప్రక్రియలో పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ఎలాంటి హాని కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారని ఎస్పీ హెచ్చరించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల సమాచారాన్ని ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ సభ్యులు, సీఐ కరుణాకర్, ఆర్ఐ నరసింహారావు, ఎస్ఐ హారిక, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం భూపాలపల్లి జిల్లా నూతన కార్యదర్శిగా అజర్ షరీఫ్ కోశాధికారిగా నంగునూరు శ్రీనివాసరావు ఏకగ్రీవ ఎన్నిక

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి

భూపాలపల్లి మీడియా టుడే అక్టోబర్ 28





తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం భూపాలపల్లి జిల్లా నూతన కార్యదర్శిగా అజర్ షరీఫ్, కోశాధికారిగా నగునూరి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో టీజీవో జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘంలో ఖాళీగా ఉన్న కార్యదర్శి పోస్టు భర్తీతో పాటు నూతన కార్యవర్గ మార్పులను చేపట్టినట్లు ఆమె తెలిపారు.ఇప్పటివరకు టీజీవో జిల్లా కోశాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న అజర్ షరీఫ్ ను నూతన కార్యదర్శిగా ఎంపిక చేయగా, వైస్ ప్రెసిడెంట్ గా ఉన్న నగునూరి శ్రీనివాసరావు ను కోశాధికారిగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అధికారులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టీజీవో సంఘం జిల్లా నాయకులు, ప్రతినిధులు మరియు గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రమాద బాధిత జర్నలిస్టు శేఖర్‌కు పరామర్శ

డ్యాన్స్ మాస్టర్ శేఖర్‌కు గోలి శ్రీనివాస్ రెడ్డి, ఎడ్మ సత్యం ఆర్థిక సాయం

త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష.. రూ.5 వేల ఆర్థిక సాయం అందజేత

మీడియా టుడేకల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 28



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న డ్యాన్స్ మాస్టర్, జర్నలిస్టు శేఖర్‌ను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరామర్శించారు. శేఖర్ నివాసానికి వెళ్లిన వారు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో తలకు తీవ్ర గాయం కావడంతో పాటు కాలు విరగడంతో ఆయన ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితం కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా శేఖర్‌కు రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ప్రమాదం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయనకు అండగా నిలిచేందుకు ఈ సాయాన్ని అందించినట్లు తెలిపారు. జర్నలిస్టుగా, డ్యాన్స్ మాస్టర్‌గా సేవలందిస్తున్న శేఖర్ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

పలువురు నాయకుల పరామర్శ

ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు సింగం విజయ్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సాహెద్, మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, కౌన్సిలర్ రాములు, జిల్లా నాయకుడు నాగులు నాయక్, మాజీ సర్పంచ్ అంజి నాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జోగయ్య, వార్డు సభ్యులు నరేష్, కిషోర్, ప్రవీణ్, బుచ్చిబాబు, జంగిర్, నగేష్, రామకృష్ణ, బర్కం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు షాక్ కు గురై MGM హాస్పటల్లో చికిత్స పొందుతున్న మహ్మదాపూర్ గ్రామస్తులను పరామర్శించిన హుస్నాబాద్ మండల నాయకులు

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం



వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో కరెంటు షాక్ కు గురై చికిత్సలి తీసుకుంటున్న మహ్మదాపూర్ గ్రామానికి చెందిన కల్లూరి రాధ. కుంచం సంతోష్. సిర్ర రాజు. కత్తుల రజిత గార్లను రాష్ట్రమంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారి ఆదేశానుసారం హాస్పిటల్ కు వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకొని డాక్టర్ల తో మాట్లాడి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిందిగా మాట్లాడిన హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్న రాజు సిద్దిపేట జిల్లా ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బొమ్మగాని రాజ్ కుమార్ గౌడ్. మహ్మదాపూర్ ఉపసర్పంచ్ కత్తుల సమ్మరాజు. మండల నాయకులు పంపర సంపత్ లు పాల్గొన్నారు

అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించాలి

- ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి: ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీదేవసేన.



భద్రాద్రి కొత్తగూడెం ,అక్టోబర్ 28(మీడియా టుడే):

అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే లక్ష్యంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీదేవసేన అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయి తనిఖీలు, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.బుధవారం ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమంపై ఈఆర్‌ఓలతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఫారం 6, 6ఏ, 7, 8 దరఖాస్తులను ఎన్నికల నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని, బీఎల్‌ఓల ద్వారా ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులను క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా నమోదు చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో అత్యధిక చేర్పులు, తొలగింపులు నమోదైన 20 పోలింగ్ కేంద్రాలను పునఃపరిశీలించాలని ఆదేశించారు.నోటీసుల జారీ, విచారణ ప్రక్రియలో నిబంధనలు పాటిస్తూ సంబంధిత వ్యక్తులకు తగిన సమయం ఇవ్వాలని, ప్రతి దరఖాస్తుకు సంబంధించిన రికార్డులను భద్రపరచాలని తెలిపారు. సరిహద్దు జిల్లాల్లో ద్వంద్వ ఓటరు నమోదులను తనిఖీ చేయాలని, యువ ఓటర్ల నమోదు, ఎపిక్ కార్డుల పంపిణీ, ఓటర్ల ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు శాసనసభ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు 30 మంది ఏఈఆర్‌ఓలు, 28 మంది అదనపు ఏఈఆర్‌ఓలు, 123 మంది సూపర్‌వైజర్లు, 1,127 మంది బీఎల్‌ఓలు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 8,63,414 కాగా, ఎపిక్ కవరేజ్ 99.99 శాతం పూర్తయిందని వివరించారు. 18--19 ఏళ్ల వయసున్న యువ ఓటర్లు 5,608 మంది, 85 ఏళ్లు పైబడిన వృద్ధ ఓటర్లు 13,130 మంది, ఎన్నారై ఓటర్లు 28 మంది ఉన్నట్లు పేర్కొన్నారు.జిల్లాలో ఫారం-6 దరఖాస్తులు 13,119, ఫారం-6ఏ దరఖాస్తులు 34, ఫారం-7 దరఖాస్తులు 800, ఫారం-8 దరఖాస్తులు 27,033 పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారాన్ని వేగవంతం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఐటీడీఏ పీఓ బి. రాహుల్, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో మధు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మానకొండూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించిన బిజెపి నేతలు

డిప్యూటీ తాహాశిల్దార్ కు వినతి పత్రం అందజేత

మానకొండూర్ (మీడియా టుడే) అక్టోబర్ 28



మానకొండూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో మానకొండూరు మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వరంగల్-కరీంనగర్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కొండ్ర సుమలత కు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర ఫిలిం బోర్డు సభ్యులు రాపాక ప్రవీణ్ హాజరై మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో మానకొండూరు మండలాన్ని చేర్చకపోవడం తీవ్ర అన్యాయంగా పరిగణించారు. మానకొండూరు మండలంలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదయింది. గతం కంటే ఖరీఫ్ సీజన్ వ్యవసాయం పూర్తిగా తగ్గిందని రైతులు ఇబ్బందులకు గురవుతున్న పట్టించుకోవడంలేదని అన్నారు. ఇకనైనా మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ చొరవ తీసుకొని మానకొండూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రావుల శంకర చారి, మియాపురం లక్ష్మణ చారి, ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, శీలం కుమార్ యాదవ్, మండల సీనియర్ నాయకులు సొన్నకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్ గౌడ్, మార్కొండ రమేష్ పటేల్, మాచర్ల కోటేశ్వర్, గాడిచర్ల భూమయ్య, నందగిరి బలరాం, ఉపాధ్యక్షులు మీసా రమణయ్య ఎదులాపురం అశ్విన్ తేజ, యువ మోర్చా మండల అధ్యక్షులు కొండ్ర వరప్రసాద్, తాడూరి కిరణ్ రెడ్డి, ఆరేపల్లి సునంద్, కాల్వ సాయి, నల్లగొండ వినయ్, ఆదిమూలం శ్రీకాంత్,నెల్లి రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్

భూపాలపల్లి మీడియా టుడే అక్టోబర్ 28:



గవర్న మెంట్ ఆఫ్ ఇండియా ఆదేశాను సారం బుధవారం 28/10/26నుంచి 60 రోజులపాటు పొగాకు ఉత్పత్తుల వలన కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడానికి అన్ని ప్రభుత్వ కళాశాలలో యూనివర్సిటీలు హైస్కూలలో వైద్య ఆరోగ్యశాఖ విద్యాశాఖ పోలీస్ శాఖ సమన్వయంతో ఎశీఖిఎశీ ఫ్రీ యూత్ క్యాంపెనింగ్ కార్యక్రమాన్ని ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ప్రారంభించారు.కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లిలో మైనారిటీ గురుకుల కళాశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఐవీఓ,చీజణ ప్రోగ్రాం ప్రోగ్రాం అధికారి డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ 60 రోజులపాటు మన భూపాలపల్లి జిల్లాలో అన్ని ప్రభుత్వ కళాశాలలో గురుకులాల్లో విద్యార్థులకు సమూహాలకు వైద్యారోగ్య శాఖ తరపున అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో వైద్యాధికారులు వైద్య సిబ్బంది జిల్లా అధికారులు విద్యాశాఖ,పోలీస్ శాఖ వారి సమన్వయంతో 60 రోజులపాటు కార్యక్రమ జరుగుతుందని మరియుఅవగాహన. చేయడం జరుగుతుందని తెలియజేశారు 8 వారాల పాటు జరిగే ఈ కార్యక్రమంలో మొదటి రెండు వారాలు పొగాకు ఉత్పత్తుల వలన కలిగేదుష్పరిణామాలను వివరించడానికి ఐ ఈ సి ఆక్టివిటీస్ ఏర్పాటు చేయడం జరుగుతుంది మూడు నాలుగు వారాలలో విద్యా సంస్థలలో సైన్ ఏజ్ బోర్డ్స్ డిస్ప్లే చేయడం జరుగుతుంది, 5 6 వారాలలో గ్రామ పంచాయతీల సహకారంతో టొబాకో ఫ్రీ విలేజ్ ఏర్పాటు చేసి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది మరియు 7 8 వారాలలో ఇంటెన్సిఫైడ్ ఎన్ ఎన్ ఫోర్స్ మెంట్ డ్రైవ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది పోలీస్ శాఖ సహకారంతో ఇంకా ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగరాణి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మురళీధర్ రెడ్డి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

నరకుడు రవీందర్ దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నివాళి

పర్వతగిరి అక్టోబర్ 28 మీడియా టుడే



మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరకుడు రవీందర్ ఇటీవల మృతి చెందగా, వడ్లకొండలోని ఆయన నివాసంలో నిర్వహించిన దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగానివాళు ర్పించారు.అనంతరం రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. రవీందర్ మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సావిత్రి, వరంగల్ డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, ఎల్‌డీఎం కోఆర్డినేటర్ కొందూరు వెంకటరెడ్డి, చౌటపల్లి సొసైటీ చైర్మన్ కుమార్ స్వామి, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న, వర్ధన్నపేట సొసైటీ చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డి, మాజీ ఇల్లంద మార్కెట్ చైర్మన్ వెంకటయ్య, పర్వతగిరి మండల మహిళా అధ్యక్షురాలు సువార్త, మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నే బాబురావు, వడ్లకొండ గ్రామశాఖ అధ్యక్షుడు డెక్క అనిల్‌తో పాటు జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్ ఎస్‌హెచ్‌ఓను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు



ఆలేరు ఆర్సీ, అక్టోబరు28/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా నియమితులైన కె.సతీష్ కుమార్ ని బీజేపీ నాయకులు బుధవారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మోత్కూర్ మండలంలో శాంతిభద్రతలను పటిష్టంగా అమలు చేస్తూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా జనగామ జిల్లా ఇన్‌చార్జి పోచం సోమయ్య, బీజేపీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల సాధనలో ఐఎఫ్‌డబ్ల్యూజే కీలక పాత్ర

- జర్నలిస్టులకు రక్షణ చట్టం సీనియర్ పాత్రికేయులకు జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలి.

టిడబ్ల్యూజేఎఫ్‌లో చేరండి.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పోరాడుదాం.

జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య, కార్యదర్శి ముశం హరి ప్రసాద్.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్లు, పండ్ల పంపిణీ...ఘనంగా ఐఎఫ్‌డబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

జర్నలిస్టులకు అండగా ఉంటా కొప్పుల వేణారెడ్డి.



సూర్యాపేట, అక్టోబర్ 28. మీడియా టుడే:

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత, వృత్తిపరమైన స్వేచ్ఛ కోసం ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) నిరంతరం పోరాడుతోందని, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య, కార్యదర్శి ముశం హరి ప్రసాద్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత బ్లూసి కేఫ్ సెంటర్‌లో ఐఎఫ్‌డబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు మరియు బ్రెడ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, కేబుల్ టీవీ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో టిడబ్ల్యూజేఎఫ్‌లో చేరాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం

గతంలో అనేక సంవత్సరాలుగా వివిధ సంఘాలకు నాయకత్వం వహించిన వారిని చూశారని, అయినప్పటికీ జర్నలిస్టుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారమయ్యాయా లేదా అన్నది ప్రతి ఒక్కరూ ఆలోచించాలని అన్నారు. యువ నాయకత్వంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న టిడబ్ల్యూజేఎఫ్‌ను జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేయాలని సూచించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, వారి పిల్లలకు ఉచిత విద్య, వైద్య సదుపాయాలు కల్పించేందుకు సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ స్థాయిలో ఐఎఫ్‌డబ్ల్యూజే సహకారంతో జర్నలిస్టుల హక్కుల సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. మీడియా రంగం కులమతాలకు అతీతంగా ఉండాలని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ జర్నలిస్టులు ప్రజాస్వామ్య పరిరక్షణలో తమ బాధ్యతను నిర్వర్తించాలని పేర్కొన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి, ఏ పత్రికకు అనుబంధంగా లేదని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నాయకత్వంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు జర్నలిస్టుల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జర్నలిస్టుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడే సంఘంలో చేరాలని విజ్ఞులైన పాత్రికేయులకు పిలుపునిచ్చారు.జర్నలిస్టుల హక్కుల సాధనలో ఐఎఫ్‌డబ్ల్యూజే కృషిదేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల సాధనలో ఐఎఫ్‌డబ్ల్యూజే కీలక పాత్ర పోషిస్తోందని వారు పేర్కొన్నారు. 1950 అక్టోబర్ 28న న్యూఢిల్లీలో ఏర్పాటైన ఈ సంస్థ దేశవ్యాప్తంగా జర్నలిస్టులను ఐక్యం చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. వేతనాల పెంపు, మెరుగైన సేవా నిబంధనలు, పని గంటల క్రమబద్ధీకరణ, ఉద్యోగ భద్రత వంటి అంశాల్లో జర్నలిస్టుల హక్కుల సాధనకు సంస్థ అనేక పోరాటాలు చేసిందని గుర్తుచేశారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన సవరణలు, పత్రికా రంగానికి సంబంధించిన వివిధ కమిటీల్లో జర్నలిస్టులకు ప్రాతినిధ్యం కల్పించే విషయంలో పాత్రికేయ సంఘాల పోరాటాలు కీలకంగా నిలిచాయని వివరించారు.జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం అవసరందేశవ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు, హత్యలు, బెదిరింపులు, అక్రమ కేసుల ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య అన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే క్రమంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు రక్షణ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌డబ్ల్యూజే చాలాకాలంగా చేస్తున్న ఈ డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని జర్నలిస్టులకు చట్టపరమైన భద్రత కల్పించాలని కోరారు. దేశవ్యాప్తంగా వివిధ పత్రికలు, వార్తా సంస్థలు, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల వివరాలను ధ్రువీకరించి జాతీయ స్థాయిలో రిజిస్టర్ రూపొందించాలని సూచించారు. దీనివల్ల అర్హులైన జర్నలిస్టులను గుర్తించడంతోపాటు సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ సహాయ కార్యక్రమాల రూపకల్పన సులభతరమవుతుందని పేర్కొన్నారు.సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలిఅరవై ఏళ్లు దాటిన.. సీనియర్ జర్నలిస్టులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు దేశవ్యాప్తంగా అమలయ్యే జాతీయ పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు గతంలో అందుబాటులో ఉన్న రైల్వే ప్రయాణ రాయితీ పాస్‌లను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల కుటుంబాల సంక్షేమం, వైద్య సదుపాయాలు, సామాజిక భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.జర్నలిస్టులకు అండగా ఉంటా: కొప్పుల వేణారెడ్డివ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఫోన్‌లో మాట్లాడుతూ.. అనారోగ్య కారణాల వల్ల కార్యక్రమానికి హాజరై జర్నలిస్టులను కలవలేకపోయానని తెలిపారు. త్వరలో వారందరినీ కలుస్తానని, జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. వారి సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఐఎఫ్‌డబ్ల్యూజే 76వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.పలువురు జర్నలిస్టులకు సన్మానం ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఒగ్గు సోమన్న, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నందిపాటి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు గూడపూరి ప్రభాకర్, వంగాల వెంకన్న, షేక్ ఆసిఫ్, చివ్వేంల మండల అధ్యక్షుడు కొంగల సతీష్, మోతే మండల అధ్యక్షుడు కలగాని గణేష్, పెన్‌పహాడ్ మండల అధ్యక్షుడు జయరామకృష్ణ, జర్నలిస్టులు సందీప్, ఎల్. నాగేశ్వరరావు, ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిగుండ్ల గోవర్ధన్ తదితరులను ఘనంగా సన్మానించారు.

రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్యం అందించాలి

పీఎం రాహత్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి: కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ కలెక్టరేట్: మీడియా టుడే సబ్ ఎడిటర్ అక్టోబర్ 28, 2026



రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్యం అందించడంతో పాటు, ప్రాణనష్టాన్ని నివారించే లక్ష్యంతో పీఎం రాహత్ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పీఎం రాహత్ (ప్రైమ్ మినిస్టర్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ హాస్పిటలైజేషన్ అండ్ అస్యూర్డ్ ట్రీట్‌మెంట్) పథకం అమలుపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్యసేవలు అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పథకం అమలులో నిర్లక్ష్యం వహించకుండా, బాధితులకు సత్వర చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పథకానికి సంబంధించిన పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగిస్తూ, అమలును నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో రవాణా శాఖ అధికారులు తిరుపతి, అసీఫ్, రజినీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారతీయజనతాపార్టీఖమ్మం జిల్లాగిరిజనమోర్చా ఉపాధ్యక్షుడిగా తేజావత్.నాగరాజునియామకం

నేలకొండపల్లి అక్టోబర్ 28 మీడియా టుడే ప్రతినిధి



భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చాఖమ్మంజిల్లా ఉపాధ్యక్షుడిగానేలకొండపల్లి మండల పరిధిలోని శంకరగిరి తండా గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ సీనియర్ నాయకుడు తేజావత్ నాగరాజుని నియమిస్తూ బుధవారం ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చ అధ్యక్షుడు.తేజావత్ భద్రం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో నాగరాజు తో పాటు మొత్తం 23 మంది కమిటీని నియమించారు. నాగరాజు నియామకంపట్ల భారతీయ జనతా పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నున్న రవికుమార్. ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యుడు కోటి హనుమంతరావు తదితరులు హర్షం ప్రకటించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేస్తాం

అర్హులైన ఒక్క ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు

రాజకీయ పార్టీల సహకారం అభినందనీయం: కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ కలెక్టరేట్ మీడియా టుడే సబ్ ఎడిటర్ అక్టోబర్ 28, 2026

జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు ఓటు హక్కును కోల్పోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా ఫామ్-6, ఫామ్-8 దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, తిరస్కరణకు గల ప్రధాన కారణాలను వివరించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో రాజకీయ పార్టీలు అందిస్తున్న సహకారం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిబంధనల ప్రకారం పారదర్శకంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్లువెంకట మాధవ రావు, రాథోడ్ రమేష్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఉట్నూర్ సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

"స్వచ్ఛతతో ఆరోగ్యం.. పొదుపుతో ఆర్థిక భద్రత"



యాచారం, అక్టోబర్ 28(మీడియా టుడే):

మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్, నాబార్డ్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంతో పాటు ఆర్థిక సమ్మిళితత్వంపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అలాగే బ్యాంకింగ్ సేవల వినియోగం, పొదుపు అలవాట్లు, డిపాజిట్లు, రుణ సదుపాయాలు, బీమా పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ, బ్యాంకింగ్ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక భద్రత సాధించాలని వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ హైదరాబాద్-1 రీజనల్ మేనేజర్ రామారావు, నాబార్డ్ డీడీఎం శ్రీహర్ష రఘురాం, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ యాచారం శాఖ మేనేజర్ గురుస్వామి, గ్రామ సర్పంచ్ నక్క అలివేలు, ఉపసర్పంచ్ సభావత్తు కిషన్, ఐకేపీ డీఆర్డీఏ ఏపీఎం రవీంద్ర, సీసీ జయలక్ష్మి, ఐకేపీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మీనా కు నాట్య కళాశ్రీ అవార్డు..

అక్టోబర్ 28 ఖమ్మం మీడియా టుడే:



ఖమ్మం కల్చరల్: ఖమ్మం కు చెందిన నాట్య కళాకారిని మీనా కు నాట్య కళాశ్రీ అవార్డును అందజేశారు. బుధవారం హైదరాబాద్ నిజాంపేట్ నిత్య కళావైభవం ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కళా రత్న సంగీత కళానిధి పాలగుమ్మి రాజగోపాల్ భక్త రామదాసు ముని మనవడు ప్రముఖ ఆధ్యాత్మిక తత్వవేత్త కంచర్ల నాగేశ్వరరావు, ఆలమూరు రాజకుమారి, ఆలమూరు విజయ భాస్కర్ చేతులమీదుగా మీనా కు నాట్య కళాశ్రీ పురస్కారాన్ని, మేమంటో శాలువాతో ఘనంగా సత్కరించారు.

మైనారిటీల హక్కుల పరిరక్షణకు మానవ హక్కుల కమిషన్ జోక్యం చేసుకోవాలి, ఏఐఎంఐఎం



నల్లగొండ రూరల్ , నల్లగొండ జిల్లా బ్యూరో

మైనారిటీల హక్కులపై హెచ్చరిస్తున్న విద్వేష ప్రసంగాలపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఏఐఎంఐఎం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రజియుద్దీన్, తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్ కు వినతిపత్రం సమర్పించినారు. మరియు నల్గొండ జిల్లాలో మైనారిటీల ప్రార్థనా స్థలాలకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేసినారు.వక్ఫ్ ఆస్తులపై అక్రమ ఆక్రమణలను గుర్తించి తొలగించాలని డిమాండ్ చేస్తూ, మత విద్వేష ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలు సమర్పించాలని కలెక్టర్, ఎస్పీకి ఆదేశాలు ఇవ్వాలని కోరిన ఏఐఎంఐఎం నాయకులు, మైనారిటీల ప్రాణ,ఆస్తుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,మైనారిటీలకు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని వెల్లడించినారు.

గంజాయి పట్టివేత.. ముగ్గురు అరెస్ట్

4.1 కిలోల ఎండు గంజాయి

ద్విచక్ర వాహనం, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం



మణుగూరు ,అక్టోబర్ 28(మీడియా టుడే):

గంజాయి అక్రమ రవాణాపై ఎక్సైజ్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారు. ఈ ఘటన అశ్వాపురం మండలం సీతారాంపురం గ్రామ సమీపంలోని సీతారామ కాలువ వద్ద మంగళవారం ఉదయం చోటుచేసుకుంది.మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ద్విచక్ర వాహనంపై ఎండు గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ కె. నాగేశ్వరరావు తెలిపారు. వారి వద్ద నుంచి 4.1 కిలోల ఎండు గంజాయి, హీరో స్ప్లెండర్ ప్లస్ ద్విచక్ర వాహనం, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.ఈ తనిఖీల్లో ఎస్ఐ విజయ్ భాస్కర్, ట్రైనీ ఎస్ఐ వేణుతో పాటు హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, ఎక్సైజ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్, వెంకట్, రామకృష్ణ, నరేష్, వీరబాబు, రమేష్ పాల్గొన్నారు.

భారతీయ హిందూ పరిషత్ అంతర్జాతీయ సంస్థ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలిగా శ్రీమతి సాంబారి కళావతి నియామకం..

జగిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 28



భారతీయ హిందూ పరిషత్ అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో ధర్మ సేవ, గో సేవ, ధర్మ పరిరక్షణ, ఆలయాల పర్యవేక్షణ మరియు సమాజ సేవా కార్యక్రమాల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న శ్రీమతి సాంబారి కళావతి గారిని జగిత్యాల జిల్లా అధ్యక్షురాలిగా నియమించడం జరిగింది.ఆమె చూపిస్తున్న సేవాభావం, ధర్మం పట్ల నిబద్ధత, గో సేవ పట్ల ఆసక్తి, ఆలయాల పరిరక్షణకు అందిస్తున్న సహకారాన్ని గుర్తించి, భారతీయ హిందూ పరిషత్ అంతర్జాతీయ సంస్థ ఆమెకు ఈ బాధ్యతను అప్పగించింది.ఈ నియామకాన్ని భారతీయ హిందూ పరిషత్ అంతర్జాతీయ సంస్థ నేషనల్ సెక్రెటరీ మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోల శివరామకృష్ణ గారు ఆమోదించారు. ఆమె సేవా స్ఫూర్తిని అభినందిస్తూ, జగిత్యాల జిల్లాలో ధర్మ పరిరక్షణ, గో సేవ, ఆలయాల అభివృద్ధి, హిందూ ధార్మిక కార్యక్రమాలు మరియు సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా శ్రీమతి సాంబారి కళావతి గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆమె తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి సంస్థ అభివృద్ధికి, ధర్మ సేవకు మరింత కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నాము.ధర్మో రక్షతి రక్షితః

మహిళా భద్రతా విభాగం పనితీరు, భరోసా కేంద్రం నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు28/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ మహిళా భద్రతా విభాగం ఏర్పాటు, పనితీరు, నిర్వహణకు సంబంధించిన అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సమావేశంలో మహిళా భద్రతా విభాగం పనితీరు, భరోసా కేంద్రం నిర్వహణకు అవసరమైన ఆర్థిక వనరులు, కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలు, ఐటీఎస్ఎస్ఓ (ఖూరా)లో పెండింగ్‌లో ఉన్న కేసుల సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన ఫిర్యాదులపై సత్వర స్పందన, బాధితులకు అవసరమైన సహాయం అందించడం, భరోసా కేంద్రం సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, ఐటీఎస్ఎస్ఓలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై చర్చించారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, బాధితులకు మెరుగైన సేవలు అందించేలా సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ హనుమంత్ నాయక్, భరోసా ఎస్ఐ ఓ. సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ-వేస్ట్ నిర్వహణపై విద్యార్థులకు అవగాహన

మంథని, అక్టోబర్ 28 (మీడియా టుడే)



పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో మంథని మండలం లోని ఆరెంద జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో బుధవారం ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు తమ ఇళ్లలోని పాడైన, పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను పాఠశాలకు తీసుకొచ్చి ఉపాధ్యాయుల సమక్షంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ. నరసింహారావు మాట్లాడుతూ పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ-వేస్ట్ బాక్సులో వాటిని వేయాలని, తమ తల్లిదండ్రులకు, చుట్టుపక్కల ప్రజలకు కూడా ఈ విషయంపై అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల్లో ఉండే సీసం, పాదరసం వంటి హానికర పదార్థాల వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, ఇవి మానవ నాడీ వ్యవస్థ, మెదడు, మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వివరించారు. పర్యావరణానికి హాని కలగకుండా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించి, తగిన పద్ధతిలో రీసైక్లింగ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ మల్లన్న, ఉపాధ్యాయులు సువార్త, మమత, పద్మజ, గియాజుద్దీన్, శ్రీలత, శ్రీవాణి, సహిందర్ రాజు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.2.51 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

ఆల్విన్ కాలనీ, హైదర్‌నగర్ డివిజన్లలో సీసీ రోడ్లు, డివైడర్, రిటైనింగ్ వాల్ నిర్మాణాలకు శంకుస్థాపన

పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలి: పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ



కూకట్ పల్లి, అక్టోబర్ 27 (మీడియా టుడే ప్రతినిధి)

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఆల్విన్ కాలనీ, హైదర్‌నగర్ డివిజన్ల పరిధిలో మొత్తం రూ.2 కోట్ల 51 లక్షల 80 వేల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు బుధవారం పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావులతో కలిసి ఆయన ఆయా ప్రాంతాల్లో పర్యటించి పనులను ప్రారంభించారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి నగర్, భూదేవి హిల్స్, గోవింద్ హోటల్ చౌరస్తా, ఛత్రపతి శివాజీ నగర్, మహంకాళి నగర్, ఇందిరా నగర్ కాలనీల్లో రూ.1 కోటి 18 లక్షల 80 వేల అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మించనున్నారు. ఇందులో తులసి నగర్‌లో రూ.12 లక్షలు, భూదేవి హిల్స్‌లో రూ.20 లక్షలు, గోవింద్ హోటల్ చౌరస్తాలో రూ.38.80 లక్షలు, ఛత్రపతి శివాజీ నగర్‌లో రూ.15 లక్షలు, మహంకాళి నగర్‌లో రూ.10 లక్షలు, ఇందిరా నగర్‌లో రూ.23 లక్షలతో పనులు చేపట్టనున్నారు. అదేవిధంగా హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని జలవాయు విహార్ కాలనీలో రూ.1 కోటి 33 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్లు, రోడ్డు డివైడర్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు గాంధీ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు కాలనీల్లో అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు సూచించారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, జలవాయు విహార్ కాలనీ ప్రెసిడెంట్ వీర ఆంజనేయ రాజు,వైట్ ప్రెసిడెంట్ తేజశ్రీ,సెక్రటరీ పీవీ రావు,ట్రెజరర్ రామరాజు. సెక్యూరిటీ ఇన్చార్జ్ సంగీత్ రాజు. కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలి

కల్వకుర్తిలో ముఖ్య నాయకుల సమావేశం..

లిపట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమంపై దిశానిర్దేశం

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి..

మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 28



ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియను విజయవంతంగా నిర్వహిం చేందుకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పట్టభద్రులు సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఎస్ కన్వెన్షన్ హాల్‌లో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఓటర్ నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియలో అర్హులైన ప్రతి పట్టభద్రుడికి అవగాహన కల్పించి, వారు ఓటరుగా నమోదు చేసుకునేలా నాయకులు కృషి చేయాలని గోలి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. కల్వకుర్తి పట్టణం, కల్వకుర్తి మండలం, వెల్దండ మండలాల్లోని గ్రామాలు, వార్డుల వారీగా నాయకులు బాధ్యతలు తీసుకొని నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

ఓటర్ నమోదు కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని, పట్టభద్రులను కలిసి నమోదు ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అర్హులైన వారు ఎవరూ నమోదు ప్రక్రియకు దూరం కాకుండా నాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రతి గ్రామం, ప్రతి వార్డులో అవగాహన కల్పించాలి

పట్టణం నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పరస్పర సహకారంతో పనిచేస్తూ నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కీలకంగా నిలవాలి..

పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియకు ప్రాధాన్యతనిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేయడం అందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో పట్టభద్రుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు నాయకులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ సమావేశానికి కల్వకుర్తి ఎమ్మెల్సీ ఇన్‌చార్జి రజిని సాయి చందు ముఖ్య అతిథి గా హాజరయ్యారు.వారితో పాటు కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం కార్యక్రమంలో కల్వకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్,మాజీ జడ్పీటీసీలు దశరథ్ నాయక్,విజిత రెడ్డి,వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సాహెద్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య,కాటన్ మిల్ అధ్యక్షుడు సూర్య ప్రకాష్,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,కౌన్సిలర్ రాములు,మాజీ సర్పంచ్ సుశీల ఈశ్వర్,మాజీ సర్పంచులు జంగయ్య,అంజి నాయక్, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,జిల్లా నాయకులు నాగులు నాయక్,మాజీ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జోగయ్య,కొమ్ము శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ హన్మంత్ నాయక్,ఏలికల్ సర్పంచ్ కృష్ణయ్య,తోటపల్లి సర్పంచ్ సత్యనారాయణ,వెంకటాపూర్ సర్పంచ్ రాజు,వేపూర్ సర్పంచ్ నాగరాజు,అజిలాపూర్ సర్పంచ్ రమేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీలు శోభ శేఖర్ రెడ్డి,జ్యోతినిరంజన్,మాజీ కౌన్సిలర్ తాహిర్ అలీ,మాజీ సర్పంచ్ శంకర్ నాయక్,మాజీ కో-ఆప్షన్ సభ్యుడు రుక్నుదిన్,వార్డు సభ్యులు ముత్యాల నరేష్, కిషోర్,సునీత ఆనంద్‌తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టభద్రులు,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియను విజయవంతం చేసేందుకు నాయకులందరూ సమన్వయంతో కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

రవీందర్ మృతి దళిత సమాజానికి తీరని లోటు

పర్వతగిరి అక్టోబర్ 28: మీడియా టుడే.



పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామానికి చెందిన ఎంఆర్పీఎస్ తొలి తరం నాయకుడు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నరుకుడు రవీందర్ మృతి దళిత సమాజానికి తీరని లోటని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జన్ను నరసయ్య అన్నారు.బుధవారం వడ్లకొండ గ్రామంలో నిర్వహించిన రవీందర్ దశదిన కార్యక్రమంలో ఆయన పాల్గొని రవీందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళితుల అభ్యున్నతి కోసం రవీందర్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యంతో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇల్లంద మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్యతో పాటు వివిధ పార్టీల నాయకులు చిన్నపాక శ్రీనివాస్, జంగిలి బాబు, దబ్బెట నరసయ్య, వళ్ళందాస్ కుమార్, జర్నలిస్ట్ రఫీ, భాష్పాక రాజు, జన్ను రాజు, మాసాని రవీందర్, గౌరారపు నరసింహస్వామి, నరుకుడు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేటలో పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రం ప్రారంభం

పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి




పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాన్ని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్సీ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డులోని ఇండియన్ ఆయిల్ బంక్ వద్ద ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రులు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడే నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇప్పటివరకు ఓటరుగా నమోదు చేసుకోని అర్హులైన పట్టభద్రులు ఈ కేంద్రాన్ని వినియోగించుకుని తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటరు నమోదు విషయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే బీజేపీ కార్యకర్తలు సహకరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కన్వీనర్ రేసు శ్రీనివాస్, కో-కన్వీనర్లు వద్దేపల్లి నరసింహ రాములు,కట్ల రామచందర్ రెడ్డి, జూలూరి మనీష్ గౌడ్,నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, గ్రామీణ అధ్యక్షుడు తనుగుల అంబేద్కర్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు గంగిడి మహేందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బీజేపీ పట్టణ, గ్రామీణ నాయకులు,పట్టభద్రులు పాల్గొన్నారు.

గద్వాల లో ఘనంగా ifwj 76 వ వ్యవస్థాపక దినోత్సవం

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 28)



ఐఎఫ్డబ్ల్యూజే 76వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆదేశానుసారం జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం వేడుకలు గద్వాలలో టీఎన్జీవో భవన్లో ఘనంగా నిర్వహించారూ ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి గిరిబాబు ప్రధాన కార్యదర్శి నాగరాజు లు మాట్లాడుతూ భారతదేశంలోని, ఆసియా ఖండంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ఏకైక సంఘం ఐఎఫ్డబ్ల్యూజే అని రాష్ట్రంలో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కేబుల్ చానల్స్,ఐపి చానల్స్, జర్నలిస్ట్ పెన్షన్లు, జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు అనునిత్యం పోరాటం సాగిస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని అనునిత్యం పోరాడుతున్న ఏకైక సంఘం ఎఐజేఎఫ్ అని అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు అందరూ ఐక్యతతో పోరాడి తమ హక్కులు సాధించు కోవాలని సూచించారుసంఘం నాయకుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ అనంతరం జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమం ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి నాగరాజు ఉపాధ్యక్షులు శ్రీనివాసులు. జాతీయ కౌన్సిలింగ్ మెంబర్ సురేష్.సీనియర్ జర్నలిస్టు పెంచికల పాడు నరసింహులు సిరిగిరి కృష్ణ. నర్సింలు పరమేశ్వర్ నాయుడు రాఘవేంద్ర ఖలీల్.జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఐ ఫ్ డబ్ల్యూ జె 76వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

బిఅధ్యక్ష, కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ఐఎఫ్‌డబ్ల్యూజే నిరంతర పోరాటం

-ఖమ్మం అన్నం సేవా ఫౌండేషన్ లో అనాధలకు పండ్ల పంపిణీ.



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య పిలుపు మేరకు జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) నిరంతరం పోరాటం చేస్తోందని, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్ పేర్కొన్నారు. ఐఎఫ్‌డబ్ల్యూజే 76వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని, బుధవారం టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని అన్నం సేవా ఫౌండేషన్‌లో ఫౌండేషన్ చైర్మన్ రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు అన్నం శ్రీనివాసరావు ను శాలువా తో సత్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నానబాల రామకృష్ణ మాట్లాడుతూ, 1950 అక్టోబర్ 28న ఢిల్లీలో స్థాపించబడిన ఐఎఫ్‌డబ్ల్యూజే తొలి అధ్యక్షుడి గా ఏ.చలపతి రావు 5 సంవత్సరాలు కొనసాగారు. ఉపేందర్ వాజ్ పేయి స్వాతంత్ర్య సమరయోధుడు, సీనియర్ జర్నలిస్ట్ ఆ కాలం లో వివిధ ప్రాంతీయ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ లను కలుపుకొని ఈ కార్మిక సంఘాన్ని స్థాపించారు. ఇది భారత దేశంలో మీడియా రంగం లో పని చేస్తున్న ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం ఏర్పడిన మొట్ట మొదటి అతి పెద్ద జాతీయ స్థాయి ట్రేడ్ యూనియన్ అంటూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం విశేషంగా కృషి చేస్తోందన్నారు. జర్నలిస్టులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల పరిరక్షణకు సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్ మాట్లాడుతూ, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలు సమాజానికి ఎంతో అవసరమన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, వృత్తి స్వేచ్ఛ పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వ్యవస్థాపక దినోత్సవాన్ని సామాజిక సేవా కార్యక్రమాలతో నిర్వహించడం సంతోషకరమని, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు పేదలకు సేవ చేయడం, పర్యావరణాన్ని కాపాడడం వంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి తమ వంతు సహకారం అందించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోటీడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843 జిల్లా ఉపాధ్యక్షులు లింగాల రామ్మూర్తి గౌడ్, కందసబోయిన నాగ కృష్ణ,కోశాధికారి వేములకొండ రమేష్, మామిడాల వీరబాబు, ఇసి మెంబర్ ఎలిశెట్టి రామకృష్ణ బాబు, నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎలుగోటి వెంకట్, కప్పల మధు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్లా రాకేష్, గుజ్జు గోపాల కృష్ణ, బంక మధు, టీబిజెఏ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ కాసోజు, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మరియు చిన్నంశెట్టి రాంబాబు, షేక్ మీరా, ఆముదాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు పోల నవీన్ కుమార్ ను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



కౌడిపల్లి: అక్టోబర్ 28 (మీడియా టుడే)

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మెదక్ జిల్లా యూత్ అధ్యక్షునిగా నూతనంగా ఎంపికైన కౌడిపల్లి గ్రామానికి చెందిన పోల నవీన్ కుమార్ ను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి బుధవారం కౌడిపల్లి మండలం తునికి లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అభివృద్ధికి కృషి చేయాలని, యువత ఉపాధి కల్పన, ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. దీంతో పాటు తునికి మాజీ సర్పంచ్ సాయ గౌడ్, సర్పంచ్ ధనలక్ష్మి, ఉప సర్పంచ్ మధు గౌడ్ లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్, నాయకులు రాజిరెడ్డి, మహిపాల్ రెడ్డి, కాంతారావు, శేఖర్, కోల శ్రీనివాస్, రవి యాదవ్, ప్రవీణ్ కుమార్, శ్యాంసుందర్ రావ్, మాణిక్య రెడ్డి, అమర్ సింగ్, సందీప్, హరీష్, రామాంజనేయులు, చత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జల సంరక్షణ విద్యుత్ పొదుపు భవిష్యత్తుకు భరోసా పోస్టర్ ఆవిష్కరణ



భూపాలపల్లి / గణపురం మీడియా టుడే అక్టోబర్ 28

గణపురం మండలం చెల్పూర్ కె టి పి పి ఎల్‌నినో ప్రభావాలు, అధిక ఉష్ణోగ్రతలు, కరువు పరిస్థితుల నేపథ్యంలో నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి: చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగడ ప్రకాష్ చెల్పూర్ ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు, అధిక ఉష్ణోగ్రతలు, వర్షపాతంలో హెచ్చుతగ్గులు, కరువు పరిస్థితుల వల్ల నీటి వనరులపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీరు, విద్యుత్‌ను బాధ్యతాయుతంగా వినియోగించాలని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు. నీటి లభ్యత తగ్గడం, విద్యుత్ డిమాండ్ పెరగడం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నినాదంతో రూపొందించిన పోస్టర్‌ను జెన్‌కో రాష్ట్ర అధ్యక్షులు గౌరవ ఎలకంటి రఘోత్తం ఆధ్వర్యంలో, చీఫ్ ఇంజనీర్ గౌరవ చిట్టాప్రగడ ప్రకాష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగడ శ్రీప్రకాష్ గారు ప్రజలకు నీరు, విద్యుత్ పొదుపుపై పలు సూచనలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.నీటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు:కుళాయిలను అవసరం లేనప్పుడు మూసివేయాలి. నీటి లీకేజీలను వెంటనే అరికట్టాలి.వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు, వర్షపు నీటి నిల్వ వ్యవస్థలను వినియోగించాలి.గృహావసరాల్లో నీటిని వృథా చేయకుండా, సాధ్యమైన చోట ఉపయోగించిన నీటిని తగిన విధంగా తిరిగి వినియోగించాలి.మొక్కలకు అవసరమైన మేరకే నీరు అందించాలి. వ్యవసాయంలో నీటి పొదుపు పద్ధతులను ప్రోత్సహించాలి.విద్యుత్ పొదుపునకు పాటించాల్సిన సూచనలు:అవసరం లేని లైట్లు, ఫ్యాన్లు, ఇతర విద్యుత్ పరికరాలను ఆపివేయాలి.ఎల్‌ఈడీ బల్బులు, ఇంధన సామర్థ్యం కలిగిన విద్యుత్ పరికరాలను వినియోగించాలి.ఎయిర్ కండిషనర్లను సాధ్యమైనంతవరకు 24--26 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉంచి, గదుల్లో తగినంత గాలి ప్రసరణ ఉండేలా చూసుకోవాలి.పగటిపూట సహజ కాంతిని వినియోగించుకోవాలి. విద్యుత్ పరికరాలను అవసరమైనప్పుడే ఉపయోగించాలి.విద్యుత్‌ను అనధికారికంగా వినియోగించకుండా, విద్యుత్ భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలివేడి తీవ్రత నుంచి రక్షణకు జాగ్రత్తలు:అధిక ఉష్ణోగ్రతలు ఉన్న సమయంలో సాధ్యమైనంతవరకు బయట తిరగడం తగ్గించాలి.తగినంత నీరు తాగుతూ, వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి.విద్యుత్ డిమాండ్ అధికంగా ఉండే సమయాల్లో అవసరం లేని విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలి.నీరు, విద్యుత్ రెండూ పరస్పరం అనుసంధానమైన వనరులని గుర్తించి, వాటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.నీటి సంరక్షణతో భూగర్భ జలాలను కాపాడుకోవచ్చని, విద్యుత్ పొదుపుతో ఇంధన వనరులపై ఒత్తిడిని తగ్గించి భవిష్యత్తు అవసరాలకు వనరులను సమర్థంగా వినియోగించుకోవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రకృతి వనరులను కాపాడటం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర కమిటీ కేటీపీపీ రీజినల్ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

ఓటు చోరీ జరిగింది కాంగ్రెస్ హయాంలోనే

దొంగ ఓట్లు తీసేస్తే సమర్థించేది కాంగ్రెస్ పార్టీనా

మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి



నారాయణఖేడ్: సర్ ప్రక్రియపై కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తుందని ఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి విమర్శించారు. ఖేడ్‌లో బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం మేధావులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇతర దేశాలవారు, అనర్హులు ఓటర్లుగా ఉండరాదనే సర్ ప్రక్రియను 1952 నుంచి నిర్వహిస్తూ రావడం జరుగుతోందన్నారు. ఒక ఓటరు ఒకచోటే నమోదై ఉండాలన్నారు. దొంగ ఓట్లతో అధికారంలోకి వస్తూ దొంగఓట్లు పోతున్నాయనే సర్ ప్రక్రియపై కాంగ్రెస్ విష ప్రచారం చేస్తోందని ఆరోపించారు. అలజడులతో దేశాన్ని అస్థిర పర్చేందుకు యత్నిస్తోందన్నారు. విష ప్రచారాన్ని మానుకోవాలని హితవు పలికారు. మేధావులు ప్రజలకు విషయాన్ని వివరించాలని కోరారు. బీజేపీ రాష్ట్ర, జిల్లా, స్థానిక నాయకులు రాజశేఖర్, కోణం విఠల్, మారుతిరెడ్డి, రజనీ కాంత్, రాజుగౌడ్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

భూపతిరెడ్డి, ఒళ్లు దగ్గర పెట్టుకో?

బహిరంగ చర్చకు నేను సిద్ధం.. "ప్రెస్ క్లబ్‌కా? రైల్వే బ్రిడ్జి కాడికా?

లేక 2వ తారీఖున గుప్తా లిఫ్ట్ ఇరిగేషన్ ఎక్కడికొస్తావో తేల్చుకో"

ఎమ్మెల్యే భూపతిరెడ్డికి దినేష్ పటేల్ కులాచారి బహిరంగ సవాల్!



నిజామాబాదు అక్టోబర్ 28 (మీడియా టుడే ప్రతినిధి):

ఈరోజు బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశాన్ని ఉద్దేశించి బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ...రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి! ఎంపీ ధర్మపురి అర్వింద్ గురించి నోటికొచ్చినట్లు పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ఖబర్దార్!నీ చేతగానితనం, మీ ముఖ్యమంత్రి చేతగానితనం వల్లనే నిజామాబాద్‌లో ఆర్ ఓబీ (రైల్వే ఓవర్ బ్రిడ్జి) పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి, పెండింగ్ నిధులు విడుదల చేయాలని అర్వింద్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన తర్వాత రూ. 9 కోట్లు రిలీజ్ చేయాలని ఫైనాన్స్ డిపార్ట్మెంట్కు పపిస్తే ఫైల్ ఇంకా పెండింగ్ లో ఉంచి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతోనే అర్వింద్ భిక్షాటన చేశారు. ఆ భిక్షాటన చేసింది కూడా మీ చేతగాని ముఖ్యమంత్రికే ఇవ్వడానికే,నీలాగా ఇటుక బట్టీల దగ్గర, మొరం క్వారీల దగ్గర, ఇసుక క్వారీల దగ్గర వసూళ్లు చేయడానికి అడుక్కుంటలేడు భూపతిరెడ్డి, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడు,నువ్వు చేసిన నిరాధార ఆరోపణలపై నీ సవాల్‌ను స్వీకరిస్తున్నా. బహిరంగ చర్చకు ఎక్కడికి వస్తావో చెప్పు? ప్రెస్ క్లబ్‌కు వస్తావా లేక రైల్వే బ్రిడ్జి వద్దకే వస్తావా? కేంద్ర ప్రభుత్వం రైల్వే బ్రిడ్జి పనులను ఆపిందని రుజువు చేసే డాక్యుమెంట్లు తీసుకొనిరా,అసలు నీకు ఆర్ ఓబీ నిర్మాణ గురించి కనీస అవగాహనైనా ఉందా? బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాతే కింద నుండి వాహనాల వెళ్లడానికి అప్పుడు క్రింద బ్రిడ్జి నిర్మిస్తారని విషయం కూడా తేలియదు డాక్టర్ చదివిన నీ తెలివి ఎక్కడికి పోయింది?సిగ్గుండాలి భూపతిరెడ్డి ఎమ్మెల్యేగా నువ్వు చేయాల్సిన పనిని ఎంపీ అర్వింద్ గారు చేశారు. రెండుసార్లు ముఖ్యమంత్రినీ, ఆర్ అండ్ బి మంత్రిని కలిసి బ్రిడ్జి నిర్మాణం కోసం కృషి చేశారు. నీకు నిధులు తెచ్చే చేతకాదు, జక్రాన్‌పల్లిలో ఎయిర్‌పోర్టు తెచ్చే సత్తా లేదు. రూ. 2 కోట్ల నిధులు తెచ్చి జక్రాన్‌పల్లి వద్ద పంపులు ఏర్పాటు చేస్తే ఐదు నుంచి ఆరు వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది, కనీసం ఆ పని కూడా నీ వల్ల కావడం లేదు.ఇక పసుపు బోర్డు గురించి మాట్లాడే అర్హత నీకు ఎక్కడిది? చేతనైతే కలెక్టర్ దగ్గరకు వెళ్లి, పసుపు బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాల్సిన భూమిని వెంటనే ఇప్పించు.అర్సపల్లి రైల్వే బ్రిడ్జి 100 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులలే, కేవలం వెయ్యి గజాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అప్పగిస్తే బ్రిడ్జి అందుబాటులోకి వస్తుంది, ఆ కాస్త భూమి ఇవ్వడానికి కూడా చేతకావడం లేదు.నీ అవినీతి చరిత్ర మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మండల అధ్యక్షులను అడిగితే పూసగుచ్చినట్లు చెబుతారు. సొసైటీ చైర్మన్ పదవులను రూ. 15 లక్షలకు అమ్ముకున్నావని, డబ్బులిచ్చిన వారికే పార్టీ పదవులు కట్టబెడుతున్నావని మీ సొంత పార్టీ కార్యకర్తలే బహిరంగంగా చెబుతున్నారు.నీ పేరు చెప్పుకుని మీ కార్యకర్తలు ఇటుక బట్టీల దగ్గర ఒక్కో ఇటుకకు రెండు రూపాయలు, ఒక్కో మొరం లారీకి వెయ్యి రూపాయలు, ఇసుక లారీకి ఐదు వేల రూపాయలు లెక్కన వసూళ్లకు పాల్పడుతున్నారు.తెలంగాణలోని 119 మంది ఎమ్మెల్యేలలో అత్యంత చెత్త, అవినీతిమయ, వరస్ట్ శాసనసభ్యుడివి నువ్వే భూపతిరెడ్డి అన్నారు.భూపతిరెడ్డి, నువ్వు చేసిన అవినీతిని బయటపెడతా ఇంకోసారి అరవింద్ గురించి మాట్లాడితే ఖబర్దార్ అన్నారు.పైన నువ్వు చేసినవన్నీ అబద్ధపు ఆరోపణలేనని క్షమాపణ చెప్పాలి, లేదా అందులో నిజం ఉంటే బహిరంగ చర్చకురా ఈ కార్యక్రమంలో దంపల్లి జ్యోతి, ఎర్రం సుదీర్, పద్మరెడ్డి, బొబ్బిలి వేణు, అమంద్ విజయ్ కృష్ణ, ఇప్పాకాయల కిషోర్, చింతకాయల రాజేందర్,బద్దం కిషన్, మల్లేష్ యాదవ్, పురుషోత్తం, జగదీష్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట--బీదర్ రహదారి పనులు వెంటనే పూర్తి చేయాలి

దుమ్ము, ధూళితో ప్రజలు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

నారాయణఖేడ్, అక్టోబర్ 28



నిజాంపేట నుంచి బీదర్‌కు వెళ్లే రహదారి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.రహదారి పనుల కోసం తవ్వకాలు చేపట్టి, నిర్మాణ పనులను అసంపూర్తిగా వదిలేయడంతో రోడ్డుపై విపరీతంగా దుమ్ము, ధూళి లేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఈ మార్గంలో నిత్యం ప్రయాణించే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దుమ్ము కారణంగా ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించాలని, రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేసి ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని చిరంజీవి కోరారు. పనులు పూర్తయ్యే వరకు దుమ్ము, ధూళి సమస్యను నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు లక్ష్మణ్, సోయల్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డు తరలింపు కోసం ఈటల

రాజేందర్ పాదయాత్రలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావులి





కూకట్‌పల్లి, అక్టోబర్ 28,(మీడియా టుడే ప్రతినిధి) జవహర్‌నగర్ డంపింగ్ యార్డును తరలించాలని డిమాండ్ చేస్తూ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్ర రెండవ రోజు కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్రలో పాల్గొని ఈటల రాజేందర్‌కు సంఘీభావం తెలిపారు. డంపింగ్ యార్డు కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుంటూ, వారి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పాదయాత్ర రెండవ రోజు అన్నోజీగూడ, ఘట్కేసర్, యమ్నంపేట్, ఇస్మాయిల్ ఖాన్ గూడ, రాంపల్లి, కరీంగూడ, రాంపల్లి దాయారా, కీసర తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డంపింగ్ యార్డు వల్ల ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, పరిసరాల పరిశుభ్రతతో పాటు స్థానికుల జీవన ప్రమాణాలపై పడుతున్న ప్రభావంపై ప్రజలు వ్యక్తం చేస్తున్న ఆందోళనలను నాయకులు తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ పాదయాత్రకు వడ్డేపల్లి రాజేశ్వరరావు మద్దతు ప్రకటించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ డంపింగ్ యార్డు తరలింపు డిమాండ్‌కు మద్దతుగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తుపాను నేపథ్యంలో విపత్తుల నివారణకు అప్రమత్తం

- 24 గంటల పాటు అధికారులు అందుబాటులో ఉండాలి: సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ.





భద్రాచలం,అక్టోబర్ 28(మీడియా టుడే):

'అర్నాబ్' తుపాను హెచ్చరికల నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ అధికారులను ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి ఎన్డీఆర్ఎఫ్, డీడీఆర్ఎఫ్ బృందాలతో పాటు సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, 24 గంటలూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.బుధవారం తన ఛాంబర్‌లో భద్రాచలం డీఎస్పీ, ఎన్డీఆర్ఎఫ్ బృందంతో సమన్వయ సమావేశం నిర్వహించారు. భారీ వర్షాలు, వరదలు, ఇతర విపత్తు పరిస్థితులను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై చర్చించారు. అనంతరం డీఎస్పీ, ఎన్డీఆర్ఎఫ్, డీడీఆర్ఎఫ్ బృందాలు, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి భద్రాచలంలోని ప్రమాదకర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ క్రమంలో భద్రాచలం నుంచి చర్లకు వెళ్లే మార్గంలో గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల సమీపంలో రహదారిపై ప్రమాదకరంగా ఉన్న గుంతను సబ్ కలెక్టర్ గుర్తించారు. వెంటనే ఆర్అండ్‌బీ అధికారులకు సమాచారం ఇచ్చి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. దీంతో అధికారులు తక్షణమే స్పందించి గుంతను పూడ్చివేశారు. భద్రాచలం సబ్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లోనూ తనిఖీలు చేపట్టి, గుర్తించిన ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసు, ఎన్డీఆర్ఎఫ్, డీడీఆర్ఎఫ్, రెవెన్యూ, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు.

పొంగులేటి కి పుట్టినరోజు శుభాకాంక్షలు

ఎల్ వి ఆర్, దళిత రత్న అవార్డు గ్రహీత

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగు లేటి శ్రీనివాస రెడ్డి అన్న పుట్టినరోజు సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు దళిత రత్న అవార్డు గ్రహీత ఆధ్వర్యంలో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆ దేవుడు ఆ కుటుంబాన్ని చల్లగా దీవించాలని కోరుకుంటూ కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పుట్ట పింజర వెంకటరత్నం గంధం జగజీవన్ రావ్ మాడుగుల నాగేశ్వరావు మహిళా మండల అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి తదితరులు పాల్గొని ఎమ్మార్పీఎస్ టీఎస్ సంఘం తరఫున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు.

నేడు చిల్కానగర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 28:

విద్యుత్ లైన్లను టవర్లపైకి మార్చే పనుల కారణంగా గురువారం (అక్టోబర్ 29) చిల్కానగర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. మల్లికార్జున్ నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. హేమానగర్, నాయిగూడ, శివాలయం, ప్రభుత్వ పాఠశాల పరిసరాలు, న్యూ రామ్‌నగర్, కుమ్మరికుంట ప్రాంతాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు సూచించారు.విద్యుత్ సరఫరా అంతరాయం సమయంలో వినియోగదారులు సహకరించాలని, అసౌకర్యానికి చింతిస్తున్నామని చిల్కానగర్ విద్యుత్ శాఖ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

ఎదిర ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక ఆటో స్టాండ్ ప్రారంభించిన

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్. అక్టోబర్ 28(మీడియా టుడే):-

మహబూబ్‌నగర్ నగరంలోని గడియారం చౌరస్తా వద్ద ఎదిర గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ల సౌకర్యార్థం ప్రత్యేక ఆటో స్టాండ్‌కు అనుమతి ఇప్పించి, ప్రారంభించినట్లు ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నగరంలోని గడియారం చౌరస్తా వద్ద సీఐటీయూ అనుబంధ ఆటో యూనియన్ (ఎదిర) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటో స్టాండ్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆటో డ్రైవర్ల విజ్ఞప్తి మేరకు వారి ఆటోలను నిలుపుకొనేందుకు ప్రత్యేక స్థలం కేటాయించేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు తమ జీవనోపాధిని గౌరవంగా కొనసాగిస్తూ, స్వేచ్ఛగా జీవించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో పాటు, వారి జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా చూడటం ముఖ్యమన్నారు. గడియారం చౌరస్తా నగరంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతమని, ఆటోలను క్రమబద్ధంగా నిలుపుకోవాలని సూచించారు. ఆటో స్టాండ్ వల్ల ప్రజలకు, ఇతర వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ప్రజా రవాణాకు ఆటో డ్రైవర్లు అందిస్తున్న సేవలు కీలకమని, అదే సమయంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సహకరించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి, వారి జీవనోపాధికి అండగా ఉంటామని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు చిన్ని, భాను చందర్, పెద్ద గొల్ల నర్సింహులు, ఎస్.శేఖర్, నాయకులు మైత్రి యాదయ్య, ఖాజా పాషా, అబ్దుల్ హక్, సిఐటియు కురుమూర్తి, ఆటో డ్రైవర్లు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్28:

రాయికల్ పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశము జరిగింది. ఎల్‌నినో ప్రభావము దృష్ట్యా పట్టణంలో ఎక్కువ నీటి కొరత గల 9, 10, 11 వార్డులలో నీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అమృత్, మిషన్ భగీరథ అధికారులతో ప్రత్యేక సమావేశ నిర్వహించాలని.... శ్మశానవాటిక దారిలో, రామాజీపేట రోడ్డులో వీధి దీపాల సమస్య గురించి కౌన్సిలర్లు చర్చించినారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ మనోహర్, వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్య, కౌన్సిలర్లు తోపారపు ప్రశాంతి, భుక్యా రాకేష్ నాయక్, కూనారపు మానస, వేముల మౌనిక, పల్లికొండ గంగాధర్, బత్తిని మహేశ్వరి, మచ్చ గంగలక్ష్మి, పుర్రె శ్రీధర్, కో ఆప్షన్ సభ్యులు వల్లకొండ మహేష్, సుదవేని లత, శ్రీమతి ఇంత్యాజ్ పర్వీన్, ఏఈ నవీన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

సానిటరీ వెస్ట్ పై అవగాహన



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 28:

రాయికల్ మండలం ఆలూర్ ఉన్నత పాఠశాలలో తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ వెస్ట్ పై బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి కలిగే నష్టాల గురించి.... తడి చెత్త భూమికి, చెట్లకు ఎలా ఉపయోగపడుతుంది, సానిటరీ వ్యర్థాల ద్వారా కలిగే ఆరోగ్య సమస్యలు గూర్చి మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, ఉపాధ్యాయులు నరహరి, శంకర్, వినోద్ లక్ష్మీకాంతం, మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అసోసియేషన్ భవన నిర్మాణానికి నిధుల మంజూరు



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 28:

రాయికల్ మండల ఆర్ఎంపి పియంపి వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి 10లక్షల నిధుల ప్రొసీడింగ్స్ ను ఎమ్మెల్యే సంజయ్ కుమార్... సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు చెలిమెల మల్లేశం మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రథమ చికిత్స సేవలు అందించే ఆర్ఎంపి పియంపి సభ్యుల అవసరాన్ని గుర్తించి...అసోసియేషన్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కు అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రొట్టె శ్రీధర్, కోశాధికారి మహ్మద్ సమీర్, ఉపాధ్యక్షులు విశ్వనాథం వేముల రాము, జిల్లా ఉపాధ్యక్షులు సల్లూరి తిరుపతి, కార్యవర్గ సభ్యులు ధనకంటి ప్రవీణ్, గౌరవ సలహాదారులు పిప్పోజీ మహేందర్ బాబు, మోర వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు పూదరి వేణు, రొండ్ల రాజేశం, కడుకుంట్ల ప్రవీణ్, బొమ్మకంటి అనిల్ కుమార్, జంగిలి నరేష్, కాయితీ సంజీవ్, బైరి సుకేష్, శ్రీనివాస్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కమిషన్ చర్యలు తీసుకునే అవకాశం ఉంది

గిరిజనుల సమస్యల పరిష్కారానికి జాతీయ ఎస్టీ కమిషన్ కృషి - జాటోతు హుస్సేన్ నాయక్





నిజామాబాదు అక్టోబర్ 28 (మీడియా టుడే ప్రతినిధి):

గిరిజనుల సమస్యల పరిష్కారానికి జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఎన్‌సీఎస్‌టీ) అంకిత భావంతో కృషి చేస్తోందని కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు కూడా నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పని చేయాలని ఆయన సూచించారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి జాతీయ కమిషన్ ద్వారా చర్యలు చేపట్టవచ్చనే దాని గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్, సిరికొండ మండలంలోని సర్పంచ్ తండా, గడ్డమీది తండా, కొండాపూర్, గోప్యాతండాను, నవీపేట మండలంలోని మాన్ సింగ్ తండాలను సందర్శించారు. పై ప్రాంతాల్లో గిరిజనులతో మమేకమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తండాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. ఇంకనూ అందుబాటులోకి రావాల్సి ఉన్న మౌలిక వసతుల గురించి ఆరా తీశారు.అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి (ఐడీఓసీ) చేరుకుని ప్రధాన సమావేశ మందిరంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్యలతో కలిసి, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిజన సంక్షేమం, హౌసింగ్, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్, రహదారులు--భవనాలు, అటవీ, రెవెన్యూ, విద్య, వ్యవసాయం, మున్సిపల్ పరిపాలన, ఎక్సైజ్, పోలీసు శాఖలకు సంబంధించిన సమస్యలపై గిరిజనులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వారి సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అర్హులైన గిరిజనులకు జాప్యానికి తావు లేకుండా పక్కా ఇళ్లను కేటాయించాలని, విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని అన్నారు. గిరిజన మారుమూల గ్రామాల్లో, తండాల్లో ఎక్కడైనా రక్షిత మంచి నీటి వసతి లేకపోతే, జల్ జీవన్ మిషన్ కింద ప్రతిపాదనలు పంపాలని, కేంద్రం వెంటనే నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. రోడ్లు, విద్యా, వైద్యం తదితర సేవల కల్పనలో నిర్లక్ష్యం వహించవద్దని సంబంధిత అధికారులకు సూచించారు. తండాల్లో ఏవైనా ఇబ్బందులు ఉంటే స్థానిక అధికారులను సంప్రదించాలని, ప్రజావాణి వంటి ఫిర్యాదుల పరిష్కార వేదికలకు ముందుగా తమ సమస్యలను తెలియజేయాలని, పరిష్కారం లభించని పక్షంలో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్‌ను ఆశ్రయించవచ్చని హుస్సేన్ నాయక్ గిరిజన సంఘాల ప్రతినిధులకు సూచించారు. కమిషన్‌కు సంబంధించిన ఎన్‌సీఎస్‌టీ గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా ఫిర్యాదులు అందజేయవచ్చని తెలిపారు.గిరిజనుల సమస్యల పరిష్కారానికి కమిషన్ ఉచితంగా, వేగవంతమైన విధానంలో చర్యలు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ, చాలామందికి ఈ విషయం తెలియదని పేర్కొంటూ, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, డీఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, జాతీయ ఎస్టీ కమిషన్ డైరెక్టర్ కల్యాణ్ రెడ్డి, డీఆర్ఓ గీత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధమైన బోధన.. మెరుగైన ఫలితాలు

పదో తరగతిలో వంద శాతం ఫలితాలే లక్ష్యం

ప్రత్యేక తరగతులు.. నిరంతర పర్యవేక్షణ.. గ్రాండ్ టెస్టులతో విద్యార్థులకు దిశానిర్దేశం

గతేడాది 98.86 శాతం ఫలితాలతో రాష్ట్రంలో నాలుగో స్థానం.. ఈసారి అగ్రస్థానమే ధ్యేయం

జగిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 28

పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా జగిత్యాల జిల్లా విద్యాశాఖ పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగుతోంది. రాబోయే మార్చి నెలలో నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 13,556 మంది విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. గత విద్యా సంవత్సరంలో 98.86 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానాన్ని సాధించిన జిల్లా, ఈసారి వంద శాతం ఫలితాలను సాధించాలనే పట్టుదలతో కార్యాచరణ చేపట్టింది.

ప్రత్యేక శ్రద్ధ.. మెరుగైన ఫలితాలే లక్ష్యం..

జిల్లా విద్యాధికారి కె. రాము మాట్లాడుతూ.. పదో తరగతి ఫలితాలను మరింత మెరుగుపరిచేందుకు విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంతో పాటు, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. వారిలో ఆత్మవిశ్వాసం, మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తూ పరీక్షల పట్ల భయాన్ని తొలగించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి సబ్జెక్టులోని పాఠ్యాంశాలను సమగ్రంగా వివరించడంతో పాటు, అభ్యాస దీపికల ద్వారా విద్యార్థులకు సాధన కల్పిస్తున్నామని చెప్పారు. పరీక్షల్లో ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయాలి? సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి? అనే అంశాలపై కూడా అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. రిసోర్స్ పర్సన్ల సహకారంతో ప్రశ్నల రూపకల్పన, బోధనా పద్ధతులపై సబ్జెక్టు ఉపాధ్యాయులకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు తెలిపారు.

సెప్టెంబర్ నుంచే సాయంత్రం ప్రత్యేక తరగతులు..

విద్యార్థులకు పాఠ్యాంశాలపై ఉన్న సందేహాలను నివృత్తి చేయడం, ఇప్పటికే చదివిన అంశాలను పునశ్చరణ చేయించడం కోసం గత సెప్టెంబర్ నెల నుంచే సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులను ప్రారంభించినట్లు జిల్లా విద్యాధికారి తెలిపారు. ఈ తరగతుల ద్వారా విద్యార్థులకు ప్రతి సబ్జెక్టుపై మరింత పట్టు సాధించేలా బోధన అందిస్తున్నామని పేర్కొన్నారు. పరీక్షలంటే భయపడకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసేలా వారిని సన్నద్ధం చేస్తున్నామని చెప్పారు.జనవరి నుంచి ఉదయం తరగతులు కూడా..పరీక్షలకు మరింత చేరువయ్యే కొద్దీ విద్యార్థుల సాధనకు అదనపు సమయం కేటాయించనున్నారు. ఇందులో భాగంగా జనవరి నెల నుంచి ఉదయం వేళల్లోనూ ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రతిరోజూ బోధించిన పాఠ్యాంశాలపై అదే రోజు స్లిప్ టెస్టులు నిర్వహించి, విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేయనున్నారు. పరీక్షల్లో వెనుకబడే అవకాశమున్న అంశాలను గుర్తించి, వాటిపై మళ్లీ ప్రత్యేకంగా బోధించడం ద్వారా విద్యార్థుల లోపాలను సరిదిద్దనున్నారు.

గ్రాండ్ టెస్టులతో పరీక్షలకు సన్నద్ధత..

విద్యార్థుల్లో పరీక్షల పట్ల పూర్తి అవగాహన, సమయపాలన, సమాధానాలు రాసే నైపుణ్యాలను పెంపొందించేందుకు జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మూడు గ్రాండ్ టెస్టులు నిర్వహించనున్నారు. వీటితో పాటు రాష్ట్రస్థాయిలో నిర్వహించే ప్రీ-ఫైనల్ పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయనున్నారు. ఈ పరీక్షల ద్వారా విద్యార్థులు తమ బలాలు, బలహీనతలను గుర్తించి, తుది పరీక్షలకు మరింత ఆత్మవిశ్వాసంతో హాజరయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

ఉపాధ్యాయుల కొరతను అధిగమిస్తూ బోధన..

ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వర్క్ అడ్జస్ట్‌మెంట్ ద్వారా సర్దుబాట్లు చేపట్టినట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. దీంతో పదో తరగతి విద్యార్థులకు అవసరమైన బోధన నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా ఉపాధ్యాయులు సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నారు.



జాతీయస్థాయి సర్వేలోనూ జిల్లా ప్రతిభ..

విద్యారంగంలో జగిత్యాల జిల్లా ఇప్పటికే తన ప్రతిభను చాటుకుంది. 2024 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన పారఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ (రూరల్ అర్బన్ స్కూల్ టెస్టింగ్ అండ్ అచీవ్‌మెంట్ ఎన్హాన్స్‌మెంట్ ఫర్ హోలిస్టిక్ డెవలప్‌మెంట్)లో మూడో, ఆరో తరగతుల విద్యార్థుల ప్రదర్శనలో జాతీయస్థాయిలో రెండో స్థానాన్ని, తొమ్మిదో తరగతిలో మూడో స్థానాన్ని సాధించినట్లు పేర్కొన్నారు. ఈ విజయాలు జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

అధికారుల పర్యవేక్షణ.. ఉపాధ్యాయుల సమన్వయం..


పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధన కోసం మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన సూచనలు అందిస్తున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేస్తున్నారు.

వంద శాతం ఫలితాలే ధ్యేయం..

గతేడాది సాధించిన 98.86 శాతం ఉత్తీర్ణతను అధిగమించి, ఈసారి వంద శాతం ఫలితాలను సాధించడమే జగిత్యాల జిల్లా విద్యాశాఖ ముందున్న ప్రధాన లక్ష్యం. ప్రత్యేక తరగతులు, నిరంతర పరీక్షలు, గ్రాండ్ టెస్టులు, అధికారుల పర్యవేక్షణతో విద్యార్థులను పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధం చేస్తున్నారు. సమష్టి కృషి, ప్రణాళికాబద్ధమైన బోధనతో ఈ ఏడాది కూడా జగిత్యాల జిల్లా పదో తరగతి విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలవాలని విద్యావర్గాలు ఆకాంక్షిస్తున్నాయి.

మహిళ సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

-ఎమ్మెల్యే సంజయ్ కుమార్



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 28:

మహిళ సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలో 10లక్షల నిధులతో నిర్మించిన వెలుగుబాట మహిళా సంఘ భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘ భవనం ద్వారా గ్రామంలోని మహిళలకు వివిధ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల మల్లేశం, డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ రవీందర్ రావు, మాజీ ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, ఎంపీడీవో చిరంజీవి, ఎమ్మార్వో నాగార్జున, పీఏసీఎస్ చైర్మన్లు తంగెల్ల రమేష్, నిమ్మల శేఖర్ రెడ్డి, ఎనుగు మల్లారెడ్డి, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కోల శ్రీనివాస్, ముకీద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘ అభివృద్ధికి కృషి

మండలంలోని భూపతిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ శేఖర్ రెడ్డి, కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సహకార సంఘం అభివృద్ధికి ఎమ్మెల్యే నిధుల నుంచి అవసరమైన నిధులు మంజూరు చేసి సంఘం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సహకార సంఘాలు రైతులకు మరింత ఉపయోగకరంగా మారేలా నూతన కార్యవర్గాలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన మహేందర్, డిసిసి అధ్యక్షులు గజంగి నందయ్య, ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, ఏఎంసీ చైర్మెన్లు రవీందర్ రావు, గడ్డం నారాయణ రెడ్డి, నాయకులు సురేందర్ నాయక్, కోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శివారు వెంకటాపూర్ భూ రీ-సర్వేలో 136 ఎకరాల వివాదం

-సర్వేయర్లకు,రైతులకు మధ్య వాగ్వాదం

సర్వే నెంబర్లు 38, 41, 45, 47, 85, 88, 100 లను సర్వే చేయాలని డిమాండ్

సర్వే చేయకుంటే అడ్డుకుంటామని గ్రామస్థుల హెచ్చరిక - వివాదాస్పద భూములను తర్వాత చేస్తామన్న అధికారులు

పాత నక్షా ప్రకారం హద్దులు నిర్ధారించిన అధికారులు

భూ-భారతి సర్వేలో తేలని హద్దులు - రైతుల్లో ఆందోళన -మర్కుక్ మండలంలో కొనసాగుతున్న ఉద్రిక్తత

మర్కుక్ అక్టోబర్ 28 మీడియా టూ డే



మర్కుక్ మండలం ఎర్రవల్లి,శివారు వెంకటాపూర్ గ్రామాలలో భూ-భారతి కార్యక్రమంలో భాగంగా భూ రీ-సర్వే ప్రక్రియ కొనసాగుతోంది.ఎర్రవల్లి శివారు సర్వే నంబర్ 325 పరిధిలో 136 ఎకరాల భూమి సర్వే అంశం వివాదంగా మారింది.ఈ భూమిని సర్వే చేయాలని శివారు వెంకటాపూర్ గ్రామస్థులు డిమాండ్ చేశారు.ముఖ్యంగా సర్వే నంబర్లు 38,41,45,47,85,88,100 పరిధిలోని భూములను సర్వే చేయాలని కోరారు.వివాదంలో ఉన్న భూములను తర్వాత సర్వే చేస్తామని అధికారులు చెప్పడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.325 సరిహద్దు భూములను సర్వే చేయకుంటే సర్వేను అడ్డుకుంటామని హెచ్చరించారు.అనంతరం అధికారులు స్పందించి శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన పాత నక్ష ప్రకారం గ్రామ శివారు హద్దులను సర్వే చేసి హద్దులు నిర్ధారించారు.ఈ సర్వే పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఈ క్రమంలో సర్వేయర్లకు,రైతులకు మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది.

కోదాడ రూరల్ సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి: సీఐ డి. రామకృష్ణారెడ్డి



కోదాడ, అక్టోబర్ 28 (మీడియా టుడే):

యువత చెడు అలవాట్లకు, మద్యపానానికి, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోదాడ రూరల్ సీఐ డి. రామకృష్ణారెడ్డి సూచించారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ జాతీయ ఐక్యత, దేశభక్తి భావాలను పెంపొందించుకోవాలని పేర్కొన్నారు.బుధవారం కోదాడ పట్టణ బీజేపీ నాయకులు రూరల్ సీఐ డి. రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పరిరక్షణ, యువతలో సామాజిక బాధ్యత, జాతీయ ఐక్యత వంటి అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రవాస్ కన్వీనర్ జల్లా జనార్దన్ రావు, కోదాడ పట్టణ బీజేపీ నాయకులు ఏపూరి సత్యరాజు మాదిగ, గుమ్మడివల్లి సోమయ్య, కనకాచారి, సాంబయ్య, కుదుమూరి ఈశ్వరరావు, యలమర్తి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.